
ఆంధ్రసచిత్రవారపత్రిక

శ్రీరంగనాథాలయం



11-12-64

౩౦పైసలు



జర్మనీ పశ్చిమ కోస్తాలో 'ఒక అధునాతన మత్స్య కన్య'!



వెండితెర నవల వెల ఒక రూపాయి మాత్రమే. కాపీలకు: స్క్రీన్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 3, వాల్ స్ట్రీట్, మద్రాసు - 17.



తలనొప్పి
నడుమునొప్పి
పంటినొప్పి
బహిష్టు రోజులలో నొప్పి
జలుబు
Saridon
MADE IN INDIA BY
ROCHE PRODUCTS LIMITED
ఒకే ఒక సారిడన్ 'రోష్'
నొప్పులను పోగొట్టును!
నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహమును కలిగించును
నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ నొప్పులనుండి
త్వరితముగా, నిరపాయముగా మరియు నిశ్చయముగా ఉపశమనము కలిగించును
తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, జ్వర చిహ్నములు మరియు జలుబులకు
సారిడన్ వేసుకోండి. పెద్దవారికి ఒక బిళ్ల పూర్తియైన మోతాదు
పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల వరకు చాలును.
'రోష్' తయారు
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్
ఒక సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 నయాపైసలు

పోటీలేనిది—
నాణ్యతకైనా సరే, ధరకైనా సరే!




ఈ నేషనల్-ఎక్కో మాన్‌సూనైజ్డ్ రేడియోల యొక్క ధరలు, డిజైను, ప్రత్యేకాంశములు మరియు పనితనమును ఇతర రేడియోలతో పోల్చి చూడండి. నేషనల్-ఎక్కో రేడియోలే మీ డబ్బుకు తగిన విలువనిస్తాయని మీరే అంటారు. ఈ రేడియోలు ఉష్ణదేశములలో ఉపయోగమునకై ప్రత్యేకముగా తయారు చేయబడ్డాయి. వీటి భాగములకు ప్రత్యేకమైన రక్షణ యివ్వబడింది. కనుక యీ రేడియోలు పాడవకుండా ఏళ్ల తరబడి బాగుగా పనిచేస్తాయి, మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో డీలరువద్ద వీటిని నేడే వినండి!

మోడలు 806:
6 వాల్వులు. 3 వేవ్ బ్యాండులు.
పొగసైన కఱ్ఱ క్యాబినెట్. మోడలు యు-806 ఏసి/డిసి సెట్. మోడలు ఎ-806 ఏసి సెట్.
రు. 396.00

ధరలలో ఎక్సైజ్ డ్యూటీ చేర్చబడినది: పన్నులు అదనము

నేషనల్ ఎక్కో
మాన్‌సూనైజ్డ్ రేడియో



మోడలు యు-819:
ఏసి/డిసి. సెట్. 5 వాల్వులు. 3 వేవ్ బ్యాండులు. ప్లాస్టిక్ గ్రిల్‌గల సొగసైన బేక్‌లైట్ క్యాబినెట్.
రు. 298.00



మోడలు ఎ-829:
ఏసి సెట్. 6 వాల్వులు. 4 బ్యాండులు. అందమైన బేక్‌లైట్ క్యాబినెట్. పుష్‌బటన్ టోన్ కంట్రోలు. పియానో కీ స్విచ్చింగ్.
రు. 431.00



మోడలు ఎ-786:
ఏసి సెట్. 8 వాల్వులు. 5 వేవ్ బ్యాండులు. అందమైన కఱ్ఱ క్యాబినెట్. రొటేటింగ్ ఫెరైట్ ఏరియల్. పియానో కీ స్విచ్చింగ్.
రు. 575.00

జనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్ బొంబాయి. కలకత్తా. పాట్నా. మద్రాసు. బెంగుళూరు. ఢిల్లీ. సికింద్రాబాదు

IWT. GRA 2121

ఉత్తరాలు

అణుబాంబుల తయారీ: కొన్ని అభిప్రాయాలు

చిన్న సూచన: మన ప్రధానమంత్రి, విదేశాంగమంత్రి అందరూ అణ్వస్త్రాల్ని నిర్మించ గూడదని నిష్కర్షగా చెబుతున్నపుడు ఈ విషయాన్నిలా చర్చకు పెట్టటం ఏమంత సమంజసం?

ప్రమీల (ఏడ్లపల్లి)

*　　*　　*

ప్రస్తుత పరిస్థితిలో చైనా అణు బాంబులతో ఇండియాపై దాడి వస్తుందనే భయం అనవసరం. అది అలా దాడి చేస్తే ఆత్మహత్యా సదృశ్యమే అని దానికి తెలుసు. మనం సైనిక సంధులలో చేరినా చేరకపోయినా అమెరికా చైనాని వదలి పెట్టదు (చైనా మనపై దాడి చేస్తే) మన విషయంగా మన కోరికలపై అమెరికా చైనాపై కల్పించుకొంటే, రష్యా చైనా వైపు నిలబడుతుందని అనుకోనవసరం లేదు. ప్రస్తుత పరిస్థితిలో మనం అణ్వస్త్ర నిర్మాణం వంటి అధిక వ్యయ భారాన్ని వహాయలేము కూడా. మనకు అణ్వస్త్ర నిర్మాణ పరిజ్ఞానం ఉంది కనుక, ప్రపంచ రాజకీయ పరిస్థితి ఇప్పటికి భిన్నంగా మారినపుడు బాంబు నిర్మాణం గురించి ఆలోచించవచ్చు.

వశుపులేటి కృష్ణ (ఏలూరు)

*　　*　　*

శాంతిని వాంఛించటం మానవ జన్మహక్కు. చైనా నియంతల్లాంటి రక్తపిపాసులను ఏకాకులుగా చేయటం ఏమంత కష్టమైన పనిగాదు. భారతదేశం ఏకాకికాదు. అణ్వాయుధాన్ని చైనా తొందరపడి ఏ దేశంమీదనైనా ప్రయోగిస్తే తన గొయ్యి తానే త్రవ్వకున్నట్లవుతుంది. అణ్వస్త్ర యుద్ధమంటూ వస్తే ప్రపంచంలో ఏమూల ప్రజ్వరిల్లినా అది యావత్ మానవాళి మనుగడకే ఎదుర్కోలేని సవాల్‌గా పరిణమిస్తుంది. అంచేత భయంతో కేకలు వేసేకన్నా శాంతంగా యోచించి తెలివి తేటలతో వ్యవహరించటమే మన ప్రస్తుత కర్తవ్యం.

గుడిసేవ వెంకటేశ్వరరావు (హైదరాబాద్)

*　　*　　*

చైనా అణుప్రయోగం చేయటంతో ఆసియాలో రష్యా తరువాత దాని పలుకుబడి హెచ్చింది. దీనివల్ల ఆసియా దేశాలెన్నో భయపడుతున్నాయి. భారత దేశానికి ముఖ్యంగా ముప్పు వాటిల్లింది. మనదేశం చైనాకంటే ఎందులోనూ తీసిపోనట్లుగా కాకుండా మన దేశ భద్రతకు హాని కలుగకుండా ఉండాలంటే మనం కూడా అణ్వస్త్రాలను తయారు చేసుకోవాలి. అంతకు తప్ప ఇంకో మార్గం లేదు. కాని వచ్చిన చిక్కల్లా మన దేశం తటస్థ విధానం అవలంబిస్తుంది. అది మంచిదే ననుకోండి. కాని రష్యాలో ప్రస్తుత ప్రభుత్వం భారతదేశంపట్ల కొంత అయిష్టత వెల్లడించిన కారణంగా మనం ఏదో ఒక అగ్రరాజ్యం సహాయం పొందక తప్పదు. క్లిష్ట పరిస్థితులలో మనం అణుబాంబులను తయారు చేసుకొనుట చాలా ఉత్తమం.

చివటం వీరరాఘవరావు (హైదరాబాద్)

*　　*　　*

మన ఆర్థికస్థితి, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల లక్ష్య సాధనలు కుంటుపడిపోతాయనే వాదం చూస్తే ఆశ్చర్యంవేస్తుంది. ముఖ్యంగా ఈ లక్ష్యాలను మనం సాధించాలని చూస్తున్నది కోట్ల కొలది ధనం ఋణంగా తెచ్చుకుంటూ కదా. అది వినియోగించి సంపాదించబోయే ఫలాన్ని మనకు దక్కకుండా చేయటానికి శత్రువులు సంసిద్ధులవుతుంటే మనం ఇప్పుడు అహింసా సూత్రాల, వల్లెవేయటం సమంజసమా? అలాగంటే అప్పుజేసి మన శత్రువులకోసం, వారి ఆనంద విలాసాలకోసం సంపదనంతా వారు ఆస్వాదించటానికి సంసిద్ధపరచినట్లవటం లేదా? 15 సంవత్సరాల అభివృద్ధి అనంతరంకూడా ఈనాడు ఏ రోజుకారోజు కిలో బియ్యం కోసం క్యూలో నిల్చేనే పరిస్థితిని సహించి ధైర్యంగా ఎదుర్కొంటున్న సామాన్యుని ఆశయం మాత్రం నిర్వీర్యమై యున్న తన జాతిని పటిష్ఠం చేసికోవాలనేగాని దేశాన్ని బానిసగా అప్పగించేద్దామని కాదని వాక్కు చెప్పగలను. ఈ భావం "జాతీయాహంకారా"న్ని సూచిస్తుందంటే వారు యదార్థాన్ని విస్మరిస్తున్నారు. వారు "చైనాకి లొంగిపొండి" అని చెప్పే సాహసం లేక డొంక తిరుగుడుగా ఆ అర్థం వచ్చేటట్లు చెబుతున్నారని అనిపిస్తుంది.

నా ఉద్దేశ్యంలో మన సంపద, సంస్కృతి పదిలపర్చుకోవాలంటే, మన బిడ్డలు, పాపలు, బానిసలుగా కాకుండా స్వతంత్ర భారత పౌరులుగా జీవించాలంటే మన రక్షణకి అంటే దేశరక్షణకి స్వశక్తిపై ఆధారపడాలి. అణ్వస్త్రాలు తయారు చేయగలం కాబట్టి తయారుచేయాలి. లేదా అణ్వస్త్రాలని ప్రయోగించినప్పుడు శక్తిహీనంగా చేయటానికి నిరోధకమైనా కనుక్కోవాలి కనీసం.

రావాక అన్నపూర్ణాదేవి (విశాఖపట్నం)

సీరియల్ కథలు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక (13—11—64) లో 'అయిదురెళ్ళు' సీరియల్‌లో రచయిత్రిగారు వైజాగు స్టేషనులో నీలంచొక్కా వేసుకొన్న కూలీవాడు ఒక్కడైనా కనబడలేదని వ్రాసినారు. వైజాగు స్టేషన్‌లో రైల్వే కూలీవాండ్రు కాకీచొక్కాలు వేసుకుంటారని రచయిత్రికి తెలియదేమో!

గోనా హరినాథరావు (ప్రొద్దుటూరు)

*　　*　　*

అయిదుగురమ్మాయిల మధ్య హీరో సుధాకర్‌ని చూస్తుంటే యువక హృదయాల్లో అసూయ లాంటి దేదో జనించేటట్లు చిత్రిస్తున్నారాయా సన్నివేశాల్ని రచయిత్రి. ఇక సంభాషణల్లోని—చమత్కృతి సున్నితమైన హాస్యం, బెంగాలీ రసగుల్లాల్లోని మాధుర్యాన్ని మరపింప చేస్తున్నాయంటే నమ్ముతారా?

—తెన్నేటి రామారావు (రూర్కేలా)

కథలు

"పెల్లవ" అను కథ ఎన్నెంతో ఆకర్షించినది. తాత, మనమరాలి మధ్య వాత్సల్యమునకు సత్యవతిని శ్రమించి భుజించే జీవికి సాటిగా సన్యాసిచే కథ రూపముగా తెలియపరచిన "శ్రీహరి" గారికి నా అభివందనములు.

వారాడి (మద్రాసు)

*　　*　　*

"20—11—64 వ తేదీ సంచిక లోని "ఆశ్రయం" చాల బాగుంది. శ్రీ చాంద్‌గారికి నా అభివందనము తెలియజేయ గోర్తాను.

పి. జానకి లింగేశ్వరరావు (తుని)

ప్రత్యేక సంచిక

దీపావళి కథల పోటీలో బహుమతులొందిన వారికి నా అభినందనలు. 20—11—64 వార పత్రికలో ఒక సోదరుడు దీపావళి కథల పోటీలో రచయిత్రులు బహుమతులు పొందకపోవటం తనకు మహదానందమని ప్రకటించినారు. సాహిత్యాభిమాని కావలసిన ఈ సోదరుడు తనను తాను స్వజాత్యాభిమానిగా పేర్కొన్నారు. "అభిమాని" అనటానికి బదులు "దురభిమాని" అనటం సమంజసమేమో!

బి. వి. అంబ (విజయనగరం)

ముఖచిత్రం

ఈవారం (20—11—64) ఆంధ్ర సచిత్ర వార పత్రిక చూచిన తరువాత ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది. స్వర్గీయ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ముఖ చిత్రం కన్నుల పండుగగ యున్నది. అట్టి చిత్రమునువేసి బాపుగారికి, ప్రచురించిన మీకు నా హృదయపూర్వక ధన్యవాదములు.

డి. మురళీధరరావు (పూనా) ★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శుక్రవారం : 11—12—'64
క్రోధినామ సం॥ మార్గశిర్ష మాస బ॥ సప్తమి
సంపుటము 57 సంచిక : 15
స్థాపితము :
1908
*
ముఖ్య సంపాదకుడు :
శ్రీశివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
ఒక సంవత్సరం
చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడిప్రతి 30 పై.
సంవత్సర చందా 15.60 పై.
6 మాసాల చందా 7.80 పై.
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"చైనాలో కూడా ఆహారం లేక ప్రజలు చచ్చిపోతున్నారనే, మనం మనం కమ్యూనిస్టులం, పైకి చెప్పుకోవచ్చునా?"

మనలో మాట

అణ్వస్త్రాల ఉత్పత్తి విషయమయి ఎందరో పాఠకులు ఉత్తరాలు వ్రాస్తున్నారు. పాఠకుల ఆసక్తి అభినందించ తగినదే కాని వ్రాసిన వారి అందరి ఉత్తరాలూ ప్రచురించటం వీలుకాదు!

* * *

'యుకాలిప్ట్ కాంగ్రెస్' పట్ల నిరసన చూపే వారందరికీ ఆచార్య వినోబాభావే, కంచి శంకరాచార్యుల ప్రకటనలు కొంత ఇబ్బంది కలిగించి ఉండాలి. ఈ సంచిక అచ్చు అయ్యే సమయానికి ఒక్క పాఠకుడు కూడా పోస్ట్ రాకని ఖండిస్తూ వ్రాయక పోవటం ఈ 'కాంగ్రెస్'ని ఈ ప్రాంతం ప్రజలు అంతగా పట్టించుకొనటం లేదని తెలుపుతుంది...

* * *

'పసివాని కన్నీటి గాథ' సందర్భంలో మేము పాఠకులకు చేసిన మనవి తమకి నచ్చలేదంటూ ఒకరు వ్రాశారు. 'గాథ' కథానాయకుడిని వెతకటం చాలా కష్టమయిన పని! అందువల్లనే అటువంటి ప్రకటన చెయ్యవలసి వచ్చింది...

* * *

దక్షిణాదిన వున్న గొప్ప పుణ్యక్షేత్రాలలో 'శ్రీరంగం' కూడా ఒకటి. 28, 29 పేజీలలో 'శ్రీరంగనాథాలయం' పైన సచిత్ర వ్యాసాన్ని చూడవచ్చు.

* * *

ఈ వారంతో 'హృదయకుసుమాలు' సీరియల్ అయిపోతున్నది. కొత్త శీర్షికకు సంబంధించిన ప్రకటన నోటీసుదానిని నాలుగవ పేజీలో చూడవచ్చు.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి విజయ (ఫోటో : ప్రభాకర్)


దీనికంతకూ కారకుడవు నువ్వంటే నువ్వు!
ఛ! ఛ!! నువ్వూ దీనికి కారణం!
కేరళ ఆహార సమస్య
పాకిస్తాన్ తాజాపరిస్థితి
పాక్ వ్యతిరేకత
అయూబ్ గద్దింపులు
తిండిగింజలకు డబ్బు కావాలి
ఎక్కడుంది డబ్బు?
అయ్యో బాబోయ్ ఆకలి!
ప్రజలు
అణుబాంబు నిర్మాణానికి శాస్త్రి వ్యతిరేకత
బాంబులు కావాలి
బాంబులు తయారు చెయ్యాలి

ఢిల్లీ లేఖ

విజయలక్ష్మికి కేంద్రంలో మంత్రిపదవి...?

"ఆహారం, ఆహారం": ఏ నోట విన్నా ఆహరహమూ ఇదే మాట వినిపించింది. న్యూఢిల్లీ అంతటాను, ముఖ్యంగా పార్లమెంటులోను, ఇదే చర్చ. చర్చల మీద చర్చలు, పరిష్కారాలమీద పరిష్కారాలు, ఉపన్యాసంమీద ఉపన్యాసాలు పరిపాటి అయిపోయాయి.

ఇంత జరిగినా సాధించినదేమైనా ఉందా అంటే, అదీ శూన్యం. ప్రభుత్వం తరఫున ఎంతసేపటికీ "కాస్త ఆగండి" అనే మాటే వినిపిస్తుంది కాని, అంతకు మించిన మాట మరొకటి వినరాదు. ప్రధాని పరిస్థితి చూశామా అంటే పండిత పంత్‌గారి కథ గుర్తుకొస్తుంది. పండిట్ పంత్ రోగడ ఏ ప్రసక్తి వచ్చినా "వాటంతట అవే సర్దుకొంటాయిలే" అనేవాడట. ప్రధాని శాస్త్రి కూడా అలానే కనుపిస్తున్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వంలో ఉండే పలుకుబడీ, గౌరవమూ తగ్గిపోవటం ఈ నాటి తాజా సంఘటన.

ఆహార విధానం ప్రభుత్వ నిదానం

ఈ నాటి భారతదేశం పరిస్థితిని పచిత్రంగా చెప్పగలిగింది ఆహార విధానమే. పోయిన సెప్టెంబరులోనే ఈ సమస్యను పార్లమెంటులో కూలంకషంగా చర్చించారు. ఆ తరువాత రాష్ట్రాల ఆహార మంత్రులు, తదనంతరం గుంటూరు సమావేశమూ కలిసి సమస్యను మరీ రచ్చకీడ్చాయి. బంతి అక్కడ, ఇక్కడ తిరిగి రాష్ట్రాల మంత్రుల దగ్గర కొచ్చింది. ఫలితంగా, లోకమంతా దుమ్మెత్తిపోసిన "జోనల్ విధానం" ఉండిపోవటం, రాష్ట్రాలు తమ అదనపు పంటను కేంద్రానికి ఒప్పగించే ఒప్పందం జరిగాయి. దేశంలో నలుమూలలా కావలసిన ఆహారాన్ని కేంద్రం తనంతట తాను సరఫరా చేయగల సామర్థ్యాన్ని సంపాదించుకొన్నదా— అన్నదే ప్రశ్న!

పండిట్ నెహ్రూగారి నియోజక వర్గంలోనే పోటీ చేసి, విజయలక్ష్మిని శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ చేపట్టటం ఈ వారంలోని మరో తాజా సంఘటన. శ్రీమతి పండిట్ గెలుపొందటానికి ముఖ్యమైన కారణాలు మూడు:

మొదటిది శ్రీమతి పండిట్, నెహ్రూ సోదరి కావటం. రెండు: శ్రీమతి ఇందిరాగాంధి నిర్విరామ కృషి, మూడు: డాక్టర్ రామ్ మనోహర్ లోహియా వింత ప్రవర్తన.

నెహ్రూజీ చల్లని చూపులు


శ్రీమతి పండిట్ గారిదంతా విచిత్రమైన కథ. వారంతట వారే ఎన్నికలకు పోటీ చేస్తే, 'సెక్యూరిటీ' డబ్బయినా తిరిగి వచ్చేదో లేదో? వారి వ్యక్తిత్వం పెరుగుతూ రావటానికి ఎన్నో అంశాలు తోడ్పడ్డాయి. ఆమె, సోదరుడయిన నెహ్రూ చల్లని చూపుల ఫలితంగా, ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన రోజునుంచి శ్రీమతి పండిట్‌ను అదృష్టమే వెతుక్కుంటూ వచ్చింది. ఇండియా నుంచి రష్యా వెళ్ళిన తొలి రాయబారి వీరే. ఆ తరువాత అమెరికాకు రాయబారిగా వెళ్ళారు. వెంటనే, ఒక సంవత్సరం పాటు ఐక్యరాజ్యసమితి అధ్యక్షురాలుగా పని చేశారు. తరువాత 'యు. కె'లో ఇండియా

ఉపన్యాసాల చాటున నలిగిపోతున్న ఆహార సమస్యా స్థితి!

హైకమీషనరు అయారు. సమయానికి అన్నీ సానుకూలించి, బొంబాయి గవర్నరు డా. సుబ్బరాయన్ కన్నుమూయటం కూడా వారికి లాభదాయకమే అయింది. విచిత్ర మేమంటే, ఇన్నేళ్ళుగా, వారు ఇన్నిన్ని పదవులు నిర్వహించినా, ప్రజలతో వారికున్న సంబంధాలు చాలా తక్కువ.

లాబీల కథలు

కేంద్ర మాజీ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ తోను, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సి. బి. గుప్త తోను శ్రీమతి పండిట్ రహస్యంగా ఏదో ఒప్పందం కుదుర్చుకొన్నట్లు లాబీలలో కథలు



ఫూల్‌పూర్ ఎన్నికలలో విజయలక్ష్మిని చేబట్టిన **శ్రీమతి విజయలక్ష్మి పండిట్**

కథలుగా చెప్పుకొంటున్నారు.

భద్రంగా ఉన్న బొంబాయి గవర్నరు పదవిని వదలి, కేవలం పార్లమెంటు సభ్యత్వం కోసం ఆమె వెళ్ళిందన్న వార్తలో అనుచితమేమీ లేదు. ఈ సమస్యలో మూడు విభాగాలున్నాయి. తను మంత్రిణి కావాలనే శ్రీమతి పండిట్ భావానికి ప్రధాని చేయూత ఎంతవరకు లభిస్తుందనేది మొదటి అంశం. తన మేనకోడలైన శ్రీమతి ఇందిరా గాంధి తనకు ఎంతవరకు అండగా నిలవగలదనేది రెండో అంశం. మూడో అంశం, నెహ్రూ కుటుంబంలోని ఇద్దరు వ్యక్తులకు కేంద్రంలో సభ్యత్వం లభించ వచ్చునా?— అన్నది. ఇందుకు శ్రీమతి ఇందిరాగాంధి కూడా సుముఖురాలేనా?

విషాద భరితం

జరిగే పరిస్థితులను బట్టి ఫలితాలు ఆధారపడి ఉంటాయి. లాబీల కథనాలు కూడా ఎలా మారుతాయో చెప్పలేం! ప్రభుత్వ పక్షాన ఎంతటి చిన్న లోపం జరిగినా, దాన్ని గోరంతలు కొండంతలుగా చేసి ప్రతిపక్షాల వారు నానా బీభత్సం చేస్తున్నారు. ఈ అంశాన్ని విపులీకరించేందుకు సిలోన్ ఒప్పందమే మంచి దృష్టాంతం. విదేశాలలోని భారతీయులకు మన దేశంలోని పునరావాసం కల్పించేందుకు శ్రీ నెహ్రూ ప్రయత్నం చేసినట్లు ఒకానొక సీనియర్ కాంగ్రెసువాది చెప్పారు. ఆ దేశంలోని ఇండియన్లను భ్రష్టులనుగా చేయటానికి ఆ దేశానికి ఇండియా చట్ట సంబంధమైన అంగీకారాన్ని ఇవ్వటానికి శ్రీ నెహ్రూ తిరస్కరించారు. అంతక్కువ విషాద భరితాలు ఇండియాలో జరుగుతున్న ప్రచారపురీతులు. ఇండియా గవర్నమెంటు అభిప్రాయ మేమిటో ఈ దేశం ఇంతవరకు తన ప్రజలకే చెప్పుకొనలేక పోయింది.

సమస్యల సమస్య

నాగా సమస్య, అణుబాంబు సమస్య, ఆహార సమస్య, అధిక ధరల సమస్య, వీటన్నిటికితోడు ఈ సమస్యలను పరిష్కారం చేసికొనలేక పోవటం ఇంకా పెద్ద సమస్య. ఒరిస్సా సమస్య సరేసరి! ఒరిస్సా సమస్యను కూడా మరీ విచ్చల విడిగా చేస్తున్నారు. దీనితో కాంగ్రెసువారు తమ గొయ్యి తామే తవ్వుకుంటున్నారు.



నవంబరు మాసాంతంలో న్యూఢిల్లీలో జరిగిన కాంగ్రెసు రాజకీయ సభా దృశ్యం. శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించారు; మాజీ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రసంగించారు.

శాస్త్రి భీకరుడు, అంచనాలకు అందడు ... నిజమా ?

మంత్రి పదవి

అందరూ అనుకొనేట్లు శ్రీమతి పండిట్‌కు మంత్రి పదవి లభిస్తే, వారు చేయబోయేది ఏముంటుంది?—అన్నది కూడా ఈ నాటి పరిస్థితులలో చర్చనీయాంశమే. విదేశాంగ మంత్రి కావటానికి తానొక్కతనే సమర్థురాలనని ఆమె అనుకోవచ్చు. ఆమె నిజంగా, విదేశాంగ మంత్రిణి అయి, దేశం నాలుగు చెరగులా గంపెడు పలుకుబడిని సంపాదించుకొన్న తరువాత, శ్రీ శాస్త్రికి ప్రధాని పదవి ఉంటుందా ? అందుకు ఆమె సుముఖురాలేనా ?... ఇవన్నీ ప్రశ్నలే !

దక్షిణాది రాష్ట్రాల బాగోగుల మాటేమిటి? ప్రధాని స్థానాన్ని ఆక్రమించుకొనే వ్యక్తి సాధారణంగా ఉత్తరాది వాడే అవుతుంటాడు. దేశం సమైక్యంగా ఉంచదలచుకొనే ప్రతి ప్రధానీ, దక్షిణాది వారి ఆదరాభిమానాలను అవశ్యంగా చూరగొనాలి. శ్రీ శాస్త్రి ప్రధాని పదవికి ఎన్నిక కావటంతో, ఆయన ప్రత్యర్థులకు దక్షిణాది వారిలో పలుకుబడి గాని విశ్వాసంగాని లేదని రూఢిగా తేలిపోయింది. ఇదే పరిస్థితి నిర్విఘ్నంగా కొనసాగుతుంది. తిరుగుబాటు అంటూ ఏదైనా వస్తే, అదంతా హిందీ వాదుల తరపు నుంచే వస్తుంది. ప్రధానికి దక్షిణాదిన ఎంతో పలుకుబడి ఉన్నది. ఆహారమంత్రికీ, ఆర్థిక మంత్రికీ మధ్య అగాధాలు ఉండవచ్చు, అంతమాత్రాన వీళ్ళద్దరిలో ఒకరెళ్ళి, తిరుగుబాటు చేస్తున్న ఉత్తరాది వారితో చేతులు కలిపి, శాస్త్రికి ముప్పు తెస్తారనుకోవటం భ్రమే అవుతుంది.

కాని విజయలక్ష్మి పండిట్ స్థానంవేరు. దక్షిణాదిలో, ముఖ్యంగా, కొన్ని రాష్ట్రాలలో వారి పేరు చెపితే, విన్న వాళ్ళు "ఏ వూరు" అని అడుగుతారు.

అంచనాలకు అందని ప్రధాని

శాస్త్రి భీకరుడనీ, అంచనాలకు అందడనీ కాంగ్రెసువాదుల కథనం. ఈ నేరం ఆరోపించటం ఎంతవరకు నిజమో అబద్ధమో కాని, ఆరోపణ చేసిన వాళ్ళు మాత్రం, ప్రధాని మీద కాస్త చురుకు చురుకుగానే ఉన్నారని చెప్పాలి. తన ఇంటికి తానుగా నిప్పంటించుకోవాలని శాస్త్రి మాత్రం ఎందుకు అనుకొంటారు ? రోజుకు వందల మంది "విజటర్లను" చూశారన్నవిమర్శకు ఆయన ఒకప్పుడు తలొగ్గారు.

శాస్త్రి అంచనాలకు అందడని, దగ్గర కెళితే కరుస్తాడని కొందరు ప్రచారం చేసినా, సీనియర్ మంత్రులు మాత్రం సుముఖంగానే ఉన్నారు. శాస్త్రితో, ఆయన కష్టాలలో పాలు పంచుకొంటున్న సీనియర్ మంత్రులు చెప్పలేని అభిప్రాయాన్ని, ఛోటా నాయకులు చెప్పారంటే అందులో ఏదోకిటుకు ఉన్నదన్నమాటే ?

శాస్త్రికి ఆ మాత్రం ఆలోచన లేదా ? ఎందుకు లేదు ?.... నెహ్రూ తరువాత అదే స్థానాన్ని ఆక్రమించటమే ఆయన చెయ్యని అపరాధం అయి పోయింది. ఆయన మీద నేరాలు అంటగట్టటం తప్పకుండా సాగేదే అయితీరుతుంది. కొంతకాలం గడిస్తే, అన్నీ సర్దుకోవచ్చు. నలువైపులా ఆయనకు చక్కని సహకారమే లభిస్తున్నది !

ఆహార వ్యవస్థ

ప్రభుత్వ ఆధీనంలో ఉంటూ, ప్రభుత్వమే నిర్వహించే ఆహార "కార్పొరేషన్"కు సంబంధించిన బిల్లు ఒకటి లోక్‌సభలో ఉంది. ఈ కార్పొరేషన్ నిలువల, రవాణా, పంపిణీ, విక్రయం మొదలైన శాఖలు చూస్తుంది. ఇదే కార్పొరేషన్ రైసు మిల్లుల స్థాపన, స్థాపనకు సహకారానికి తోడ్పడవచ్చును. ఈ కార్పొరేషన్‌కు అవసరమయిన నూరు కోట్ల రూపాయల మూలధనాన్ని పూర్తిగా కేంద్రమే ఇస్తుంది. జనవరి 1, 1965 నుంచి ఈ కార్పొరేషన్ పనిని ప్రారంభిస్తుందని అంచనా. రాష్ట్రాల వారిగా కూడా వేరుగా ఇలాంటి కార్పొరేషన్, కేంద్రంతో సంప్రదించిన అనంతరం నెలకొల్పుకోవచ్చును. కాని, దాని మూలధనం పది కోట్లు మించకూడదు.

—శ్రీకృష్ణ ★

వనితాలోకం

రకరకాల పొడులు!

ఆర్. వసంత

కొబ్బరిపొడి

రెండు ఎండు కొబ్బరి గిన్నెలు.

తగినంత ఉప్పు.

ఎండు మిరపకాయలు.

ఎండు కొబ్బరి గిన్నెలు బాగా కోరి, దానికి తగినంత ఉప్పు, మిరపకాయలు వేసి దంచాలి. ఇది ఎనిమిది రోజులకు పైగా ఉంచిన వాసన వచ్చును. వెల్లుల్లిపాయలు వాడేవారు ఇందులో నాలుగైదు పాయలు వేసి దంచితే బాగా ఉంటుంది. ఇది అన్నం లోకి, చపాతీలలోకి బాగ ఉంటుంది. ఈ పొడిని అన్ని కూరలకు కూడ వాడుకోవచ్చు. ఉల్లిపాయలు ముక్కలు ముక్కలుగా కోసి ఉంచుకోవాలి. బూరెల మూకుడులోని. పాత్రలో కాని తగినంత నూనె వేసి పోపు పెట్టాలి. పోపు అయిన తరువాత, చిటికెడు పసుపు అందులో వేసి వెంటనే తరిగి ఉంచుకొన్న ముక్కలు వేసి, బాగా మగ్గనివ్వాలి. కరివేపాకు, కొత్తిమీర, మునగాకు చిన్న చిన్నదిగా తరిగి అందులో వేయాలి. బాగ మగ్గిన తరువాత ఈ కొబ్బరిపొడి తగినంత వేసి దించాలి. ఇది అన్నిటిలోకి బాగా ఉంటుంది.

కాకరకాయపొడి

మూడు సేర్లు కాకరకాయలు.

సావుసేరు ఎండుమిరపకాయలు.

కొద్దిగ ఎండు కరివేపాకు.

½ తులం బెల్లం.

రెండు కొబ్బరి గిన్నెలు.

ఉప్పు.

గోధుమగింజంత ఇంగువ

కొద్దిగా జీలకర్ర.

కాకరకాయలు పుచ్చులేనివి చిన్న చిన్న ముక్కలుగా తరిగి మూడు నాలుగు రోజులు ఎండనివ్వాలి. ఈ ఎండిన ముక్కలను బూరెల మూకుడులో కొద్దిగ చమురు వేసి వేయించాలి. తరువాత జీలకర్ర, ఇంగువ వేయించి తీయాలి. కొబ్బరి, మిరపకాయలు, ఉప్పు, జీలకర్ర—అన్నీ వేసి బాగ దంచాలి. అందులోనే వేయించిన కాకర ముక్కలు, కరివేపాకు వేసి దంచాలి.

బీరకాయ చెక్కుపొడి

సాధారణంగా బీరకాయ చెక్కు తీసి పారవేస్తు ఉంటారు. ఈ చెక్కుతో పొడి చెయ్యడం చెబుతాను. ఈలా తీసిన చెక్కును రెండు మూడు రోజులు బాగా ఎండనివ్వాలి.

అర వీసె ఎండిన బీరచెక్కు.

పావుసేరు మిరపకాయలు.

ఎండు కొబ్బరి గిన్నెలు రెండు.

ఉప్పు, ఎండు కరివేపాకు.

చాలా, చిన్న నిమ్మకాయంత బెల్లం, చింతపండు, బీరచెక్కు బూరెల మూకుడులో వేసి కొద్దిగ చమురువేసి వేయించాలి. తరువాత ఉప్పు, చింత పండు, బెల్లం దంచి వేరుగా ఉంచుకోవాలి. కొబ్బరి, మిరపకాయలు, ఎండు కరివేపాకు దంచి వేరుగా ఉంచుకోవాలి. బీరచెక్కు బాగా దంచి, అందులో వేరుగా ఉంచుకొన్నవన్నీ వేసి దంచాలి. ఇది పై చెప్పిన కాకరపొడి చేసే విధానం ఒకటే అయినప్పటికి రుచి మాత్రం పూర్తి వేరుగా ఉంటుంది.

పప్పులపొడి

అర వీశ పప్పులు.

పావుశేరు మిరపకాయలు.

ఎండు కొబ్బరి గిన్నె ఒకటి.

ఉప్పు, ఇంగువ.

పప్పులు విసిరి కాని, దంచి కాని జల్లెడతో వేరుగా బూరెల మూకుడులో చమురువేసి వేయాలి

పెట్టాలి. ఈ పొడి ఒక ప్రక్క ఉండగానే కొబ్బరి మిరపకాయలు, ఉప్పు, ఇంగువ అన్నీ వేసి దంచాలి. దంచిన పొడిలో ఈ పప్పులపొడి వేసి దంచాలి. ఇది అన్నంలో బాగా ఉంటుంది. దీనితో పెరుగు పచ్చడి కూడ చేసుకోవచ్చు. గట్టి పెరుగు తీసు కొని దానికి తగిన పప్పులపొడి వేసి గరిటతో బాగా కలిపి పోపు పెట్టాలి. ఇది చపాతీలకు, పూరీలకు బాగా ఉంటుంది.

చెట్నీపొడి

పావుసేరు మినపప్పు.

పావుసేరు శనగపప్పు.

అరపావు ధనియాలు.

పావుసేరు ఎండు మిరపకాయలు.

ఒక టేబుల్‌స్పూన్ జీలకర్ర.

గోధుమ గింజంత ఇంగువ.

రెండు ఎండు కొబ్బరి గిన్నెలు.

చిన్న నిమ్మకాయంత బెల్లం, చింతపండు.

మినపపప్పు, శనగపప్పు, ధనియాలు, అన్నీ వేసి



"మీ కేమైనా పిల్లలున్నారా?"

దంచాలి. వేయించిన ఈ పప్పు పొడి కాని దంచి కాని జల్లెడ పట్టాలి. జీలకర్ర, ఇంగువ కొద్ది చమురుతో వేయించాలి. మిరపకాయలు, కొబ్బరి, ఉప్పు, జీలకర్ర అన్నీ దంచాలి. దంచిన దానిలో వేరువేరుగా దంచుకొన్న ఈ పొడులు వేసి దంచాలి. ఇది వేరుగా ఉంచుకొని బెల్లం, చింత పండు బాగా దంచి అందులో కలపాలి. ఇది కూడ చపాతీలకు, పూరీ, దోసెలకు అతి రుచిగా ఉంటుంది. మరమరాలు కాని, అటుకులను కాని ఈ పొడి కొద్దిగ వేసి నెయ్యి రాసి తింటే చాల రుచిగా ఉంటుంది.

గూరునూలుపొడి

గూరునూలు రాయలసీమ ప్రాంతాలలో విశేషంగా వాడుతారు. ఇవి నల్లగా జీలకర్ర మాదిరి

రక రకాల పొడులు

ఉంటాయి. దీనితో పొడి చేయడం చెబుతాను.

1 సేరు గూరునూలు.
2 ఎండు కొబ్బరి గిన్నెలు.
అర తులం బెల్లం.
పావుసేరు మిరపకాయలు.
ఉప్పు, ఇంగువ.

బూరెల మూకుడులో కొద్ది కొద్దిగా గూరునూలు వేసి వేయించాలి. లోపల ఉన్న తెల్లటి పదార్థం పువ్వు మాదిరి, చిటపట అనే శబ్దంతో బయటికి వస్తుంది. అంటే గూరునూలు వేగినవని అర్థం. వీటిని దంచి జల్లెడ పట్టాలి. తరువాత కొబ్బరి, ఉప్పు, మిరపకాయలు, ఇంగువ, బెల్లం వేసి బాగా దంచాలి. ఇందులో గూరునూలు పొడివేసి దంచాలి. దీనితో కొన్ని ఎమర్జెన్సీ పచ్చళ్లు చేసుకోవచ్చు.

మొదటి రకం :— నాలుగైదు వంకాయలు పెద్దపెద్ద ముక్కలుగా కోసి బూరెలమూకుడులో కాని, కళాయి పాత్రలో కాని వేసి కొద్ది చమురుతో వేయించాలి. ఈ ముక్కలకు తగినంత పొడి వేసి నూరాలి. నిమ్మకాయ రసం కాని, చింత పండు పులుసు కాని పిండాలి. పులుసు వేసిన తరువాత కొంత నూరాలి. నిమ్మరసం వేసుకొనేవారు పచ్చడి నూరేటప్పుడు కొద్ది కొద్దిగా నీళ్ళు వేసుకోవాలి. పచ్చి ఉల్లిపాయలు తినేవారు ఉల్లిపాయను చిన్నచిన్న ముక్కలుగా కోసి అందులో వేసుకోవచ్చు. ఇది ముఖ్యంగా జొన్న రొట్టె, జొన్న పూరీలకు బాగా ఉంటుంది.

రెండో రకం :—గట్టి పుల్ల పెరుగుతో తగినంత ఈ పొడి వేసి కలపాలి. ఉల్లిపాయలు చిన్న చిన్న ముక్కలుగా తరిగి అందులో వేయాలి. కొద్దిగా పచ్చి కరివేపాకు, కొత్తిమీర చిన్నచిన్నదిగా తరిగి అందులో వేసి పోపు పెట్టాలి

ఉలవలపొడి

1 సేరు ఉలవలు.
అరపావు నువ్వులు.
రెండు గిన్నెల ఎండు కొబ్బరి.
అరపావు ఎండిన చింతచిగురు (తూకం)
ఉప్పు, ఇంగువ, జీలకర్ర.
ఎండు మిరపకాయలు.

పొడి దంచడానికి రెండు మూడు రోజుల ముందుగానే తూకం సేరు లేక $1\frac{1}{2}$ సేరు చింతచిగురు తీసుకొని ఎండనివ్వాలి. ఉలవలు, చిగురు నువ్వులు, ధనియాలు అవి వేరువేరు చమురేమీ వేయక వేయించి వేరువేరుగా ఉంచుకోవాలి. ఉలవలు విసిరి జల్లెడ పట్టి వేరుగా ఉంచుకోవాలి ధనియాలు, నువ్వులు వేరువేరుగా దంచుకోవాలి తరువాత కొబ్బరి, ఉప్పు, మిరకాయలు, ఇంగు అన్ని వేసి దంచి అందులో వేరువేరుగా ఉంచుకొన్న పొడులువేసి దంచాలి.

మరో రకం :— ఉలవలు, ధనియాలు వేయించి కొద్దిగ ఉప్పు, జీలకర్ర వేసి దంచాలి. కారం వేయకూడదు. పిల్లలకు రోజు అన్నంలో కొద్దిగ పొడి వేసి, నెయ్యి వేసి పెడితే చాలా ఇష్టపడుతారు. ఇష్టపడటమే కాదు. చాల పుష్టికరమైన పదార్థము కూడా.

చిగురుపొడి :—

3 సేర్లు చింతచిగురు.
$1\frac{1}{2}$ సేరు కరివేపాకు.
$1\frac{1}{2}$ సేరు కొత్తిమీర.
1 కొబ్బరి గిన్నె, పావుసేరు ఎండు మిరపకాయలు
జీలకర్ర, ఇంగువ, ఉప్పు.

ఆకులన్నీ రెండు రోజులు ముందుగా తీసుకొని ఎండనివ్వాలి. బాగా ఎండిన తరువాత, చమురేమీ వేయక వేయించి అన్నీ కలిపి పొడి కొట్టాలి. ఈ పొడి వేరుగా ఉంచుకొని కొబ్బరి, మిరపకాయలు, జీలకర్ర ఇంగువ, అన్నీ వేసి దంచి, అందులో ఈ పొడి వేసి దంచాలి. ★

ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర

ఒరేయ్! పడతాను జాగ్రత్త!

ఒప్పులకుప్ప తిరుగుతున్నప్పుడు కుర్రాళ్లు
ఒణుకుతాయెందుకో నాకాళ్లు
దబదబా వాళ్లెక్కుతున్నప్పుడు మేడ మెట్లు
దడదడ లాడుతుంది నా గుండె క్షణానికి మూడు పాట్లు
ఒద్దురా అంటున్నా స్కూలుకు పట్టుకెళతారు పాత బ్లేడ్లు
ప్రొద్దస్తమానం తలచుకొంటాను వాళ్ల చూపుడు వేళ్లు
వినిపించుకోరు వాళ్లు నా గావుకేక
వినోదంగా లాగుతారు పిల్లితోక
ఇప్పుడెందుకులే దేహశుద్ధి
తప్పకుండా వస్తుంది బుద్ధి
ఈనాటి కుర్రాళ్లకి
నాలాగే నలభయ్యేళ్ళకి.

ఏం లేదు! రెండు ప్రాణాలే పోయాయి!

ఏక్సిడెంటు జరిగినప్పుడు చర్చించదగ్గ టాపిక్కు
ఎక్కువైపోతోంది నానాటికీ కార్ల ట్రాఫిక్కు
ఎందుకింత స్పీడుగా పోతాడు సైకిలిస్టు
తొందరగా పోతే అవుతాడా గోల్డ్ మెడలిస్టు
ఎప్పుడూ డిమ్ము చేయవు లారీలు హెడ్ లైట్లు
ఎలా చూసినా వాళ్ళ రాంగైనడ్లే ఎప్పుడూ రైట్లు
అడ్డంగా నిలబడతాయి రోడ్డుమీద దున్నపోతులు
అవి నిజానికి బ్రేక్ ఇన్‌స్పెక్టర్ల జ్ఞాతులు
ఇవేవీ కావులెండి కారణాలు
ఎందుకు జరుగుతాయీ ప్రమాదాలు
మునుపు మనుష్యులు పోయేవారు కార్లమీద
ఇప్పుడు కార్లు పోతున్నాయి మనుష్యులమీద.

వలపు తలపు

ఎస్. సిహెచ్. వీరాచారి

విజయనగరంలో లక్ష్మీవారం సంత చేసుకొని తిరిగివస్తున్న జట్లయ్య డెంకాడ ఎత్తుకాలువ వద్ద రోడ్డుదిగి అడ్డదోవ పట్టాడు. అతను వెళ్లవలసింది భోగపురం. అక్కడికింకా మూడు క్రోసులుంటుంది. నడక వేగాన్ని హెచ్చించాడు. అయినా నెత్తిమీదనున్న చిన్న గోనె మూట వల్ల అడుగులు పడటంలేదు. అప్పటికే పగలంతా తాలూకా ఆఫీసు గుమాస్తాలా కష్టపడ్డ సూర్యభగవానుడు ఎర్రగా కందిపోయిన ముఖంతో గృహోన్ముఖుడవుతున్నాడు. దూరాన కనుచూపు మేరలోవున్న తాటిపెండి మొవ్వులోంచి ఎర్రబడ్డ అతని ముఖం పాదరసంలా మెరుస్తోంది. అలాంటి సూర్యాస్తమయ దృశ్యాన్ని తను ఎంతకాలం నుండో చూస్తున్నాడు. ఆ సంధ్యా సమయంలో మార్పులేదు. అతనిలో ఎంతో మార్పు, వార్ధక్యంలోకి అడుగు పెట్టాడు. మనిషి దృఢంగా ఉన్నప్పటికీ ముసలితనం ముడతలుపడ్డ అతని ముఖంలోంచి తొంగి చూస్తుంటుంది. ఎడమ కంటికి దిగువ ఎత్తుగా బొమిక మీదున్న నల్లటి కాయవల్ల అతన్ని సులువుగా గుర్తించుకోవచ్చు. అతను వయస్సులో ఉన్నప్పటినుంచి విజయనగరం వెళ్లివస్తున్నాడు. ఎన్నోసార్లు సంధ్యా సమయాన్ని వివిధ కోణాలనుంచి అనేక స్థలాల్లో చూశాడు ప్రయాణం చేస్తున్నప్పుడు. ఆ సంధ్యా సౌందర్యంలో మార్పులేదు. ఆ సంధ్యాకాంతకు బాల్యంలేదు. వార్ధక్యంలేదు. ఆమె సౌందర్యం నిత్య నూతనం కాలంతో మార్పులేని మారని ఆ సంధ్యా సౌందర్యం మనోజ్ఞం. మరపురానిది. అందుకే మనసారా చూస్తాడు అటువంటి దృశ్యాన్ని. పెండికిముందుగా ఉన్న మెరక పొలంలో అంతవరకు దున్నిన రైతొకడు నాగేటి చాలును సరిచేస్తున్నాడు. జట్లయ్య పొలాలగట్ల వెంబడి నడుస్తున్నాడు. తొందరగా నడవాలి. చీకటిపడేలోపున 'మంగలిపెండి' దాటిపోవాలి. మంగలిపెండి అతని వూరికి సుమారు ఒక క్రోసు దూరంలో ఉంటుంది. ఆ పెండి సరుచదరంలో ఉంటుంది. చుట్టూ తాటిచెట్లు, మధ్య రకరకాల చెట్లు, పొదలూ ఉన్నాయి. ఆ పెండికి మధ్యగా త్రోవుంది. అందుకనే విజయనగరం సంతకెళ్లే ఆ ప్రాంతపు ప్రజలు వీలైనంతవరకు ప్రొద్దుగూకే లోపునే ఇల్లు చేరుకొనేవారు. అంతకూ తప్పనిసరి అయితే డెంకాడ ఎత్తుకాలువద్ద తోటి ప్రయాణీకుల కొరకాగి అందరూ జట్టుగా పోయేవారు. ఇప్పుడు జట్లయ్య ఒక్కడే! ప్రొద్దుగూకేలోపున ఆ పెండి దాటి పోగలనని అతని గట్టి నమ్మకం. పాలబంద గట్టువెంబడి నడుస్తున్నాడు. నెత్తిమీద అడ్డంగా కూరగాయలూ, పప్పులూ మొదలైన వాటితోనున్న గోనెసంచి ఉంది. ఎడంచేతితో నలిగిపోకుండా ఎర్రంచుతోనున్న ఆకుపచ్చని కోక పట్టుకున్నాడు. మూట బరువువల్ల అడుగులు పడటంలేదు. నడుస్తున్న జట్లయ్య పాలబందలో ఎడ్లు కడుగుతున్న ఆసామీ పలుకరించడంతో ఆగవలసి వచ్చింది.

"ఏం నేస్తం, కాస్త నిప్పు దొరుకుతుందా?" అంటూ తన చేతిలోని ఎడ్లను కడుగుతున్న గడ్డిని వదలి గట్టుమీదకు వచ్చాడు తప్పకుండా దొరుకుతుందన్న ధీమాతో!

"లచ్చింవారం సంతా కెళ్లావేంటి?" గట్టుమీదకొస్తూ అడిగాడు.

"ఆ.....చెకుముకి రాయిస్తాను రంగదీసుకో" బొడ్డు దగ్గర్లో పంచెకట్టున దోపుకున్న చెకుముకిరాయినీ, నూలుబొద్దునీ తీసిచ్చాడు. చుట్ట ముట్టించుకున్న తర్వాత సామగ్రిని తిరిగిస్తూ.

"ఎంతకొన్నావేంటి నేస్తం ...... మాంచి నదరుగా ఉంది కోక!" ప్రశ్నించాడా ఆసామి.

"రూపాయిన్నర తీసుకున్నాడా సేనాపతి. నేత కాస్త చిక్కగా ఉందిలే!" అని సంతృప్తిపడ్డాడు తనలోనే! అప్పటికే అలసిపోయిన సూర్యభగవానుడు పూర్తిగా కృంగిపోయాడు. అతని అదృశ్యంతో పశ్చిమకాంత ముఖం జేవురించింది. అలా కుంకుమ రంగుతో ఆచ్ఛాదితమైన పడమటింటి ఆకాశం వింత అందాన్నిస్తోంది ఆ సాయం సమయానికి. ఆకాశంలోకి చూడాలనుకున్నాడు. వేళ ఎంతవుతుందో గుర్తుపట్టడానికి. కాని తలమీదున్న మూటవల్ల కోరిక అణగారిపోయింది. తన నెత్తిమీదుగా నున్న వర్షించని మబ్బు తునకలు అతనికి కన్పించలేదు. తూర్పు దిశ నిర్మల నీలాకాశంలో బారులుతీర్చి పోతున్న కొంగలు కన్పించాయి. వాటిని చూడగానే తన చేతి వేళ్లను వాటికి చూపుతూ "కొంగల్లారా కొంగల్లారా నా నల్ల గోళ్లను తీసుకొని మీ తెల్లగోళ్ల నివ్వండి" అని అందామనుకున్నాడు చిన్నపిల్లలు ఆడుకున్నట్టుగా! కాని తన చేతిలోని కోకవల్ల నెత్తిమీదున్న మూటవల్ల అది వీలుపడిందికాదు. తన కోరికకు నవ్వువచ్చి నవ్వుకున్నాడు. తన చేతిలోని కోక గుర్తుకు రాగానే తన భార్య బంగారమ్మ, ఆమెతో పెళ్లి, తన గత జీవితంలో సంఘటనలన్నీ అతనికి గుర్తుకు రాసాగాయి.

భోగాపురంలోని ఓ బీద కుటుంబానికి చెందిన జట్లయ్య కౌమారదశదాటి యౌవనంలోనికి అడుగుపెడుతున్నా ఆ వూరికి ఐదు క్రోసుల్లోవున్న చిన్న బస్తీ విజయనగరాన్ని చూడలేకపోయాడు ఆర్థిక దుస్థితివల్ల. ఆ వూరికి చెందిన బంగారం వ్యాపారం చేసే చితంబరంగారు జట్లయ్యను నౌకరీకి రమ్మన్నప్పుడు సంతోషంతో అంగీకరించాడు. విజయనగరం వెళ్లొచ్చుననే అతనిలోని ఆంతర్యం అలా ఒప్పుకోనిచ్చింది. తమకున్న నలభైసెంట్ల భూమిని సాగు చేయడానికి తన తమ్ముడు సర్వమ్మ చాలు. తన ముసలి తల్లికి, తను చేసే నౌకరీ ఎలాంటిదో తెలుసుకోవలసిన అవసరంలేదు. అందుకనే అతని స్నేహితులు "ఎవసాయం మానేసి ఆ పనిలో కెల్తున్నావేంట్రా?" అని అన్నప్పుడు నవ్వుతూ "చితంబరంగారి దగ్గర నౌకరీకి కుదిరితే ఇజానరం ఎల్తుండొచ్చురా! అప్పుడప్పుడు బైస్కోపు కూడా చూస్తుండొచ్చు. ఎదవలు మీ రెప్పుడైనా బస్తీకెళ్లినారేంటి?" సమాధానమిచ్చేవాడు.

పనిలో కుదిరిన తర్వాత కొన్నాళ్లవరకు చితంబరంగారు జట్లయ్యను తనతోపాటు విజయనగరం తీసుకెళ్లి అక్కడి బంగారపు వ్యాపారస్థులకు, ఇతర అవసరమయిన వ్యక్తులకు జట్లయ్యను తన నమ్మకస్థుడిగా పరిచయంచేసి, అప్పటినుండి జట్లయ్యనే పంపిస్తుండి తను విశ్రాంతి తీసుకునేవారు. జట్లయ్యకు మహా గర్వమయేది. తను ప్రతివారం బోలెడు డబ్బును విజయనగరం తీసుకెళ్లేవాడు. చితంబరంగారు జట్లయ్యను పంపించేటప్పుడు 'జాలు' (పొడవైన సంచి) లో రూపాయి నాణేలనుంచి మొలకు కట్టి ఓ చింకి చొక్కాను తొడిగి పంపేవారు. దొంగలకు పట్టుబడకుండా ఉండడానికి. వాటిమీద కళ్లంలో పని చేసే తన నేస్తగాళ్లు తను విజయనగరం తీసుకెళ్లేటన్ని రూపాయిలను కనీసం చూసుండరు. ఎంతో తృప్తిపడి గర్వపడేవాడు. రోజులు గడుస్తున్నకొలదీ తనకు పనిలోని బాధ్యత ఎక్కువ కాసాగింది. యౌవన కాలమంతా ఇంచుమించుగా విజయనగరం వెళ్లి వస్తుండడంతోనే గడచిపోయింది. తను తొలిసారిగా విజయనగరంలోని గంటస్తంభాన్ని చూసినప్పుడు ఏదో అవ్యక్తానుభూతిని పొందాడు. యౌవనమంతా గడచిపోయింది. నడివయస్సుకు దగ్గరవుతున్నాడు. కాని పెళ్లి కాలేదు. సంఘం వత్తిడి చేయడం మొదలుపెట్టింది. నిజానికి, జట్లయ్యకు సంసారి నవుదామని ఎన్నాళ్లనుంచో ఉంది. కాని తనకు ఆసరాగా నిలబడి సహాయం చేసేవారు లేకపోవడంతో తన ఆంతరంగికపు అభిలాష అలాగే అణగారిపోయింది. వూరిలోని సంఘ పెద్దలంతా చితంబరంగారిపై విమర్శలు సాగించారు. జట్లయ్య చితంబరంగారి దగ్గర పనికివచ్చి చేరిన తర్వాతనే ఆయన వ్యాపారం బాగా వృద్ధిచెందింది. పెద్దలోగిలిగల చక్కటి డాబా కట్టించగలిగారు. ఆయన సంపాదించిన ఆస్తిలో ప్రతీ రూపాయిలోనూ జట్లయ్యకు కొంత భాగముండి తీరాలంటే అది అసమంజసమైనదికాదు. అందుకనే "వాడిచేత అలా కష్టపడి పని చేయించుకొని పెద్దవాడయాడుకదా, ఆ మాత్రం అతనికి పెళ్లి చేయించలేడా" అని జట్లయ్య కులంలోని ఆర్థిక స్తోమతుగల వ్యక్తులు విమర్శించడం ప్రారంభించారు. లేకపోతే తమకేమైనా సహాయం చేసుకోవలసి వస్తుందన్న భయంచేత. నిజానికి చితంబరంగారు జట్లయ్యను బాగా ఆదరించేవారు. ఆ సంగతి ఇతరులకు తెలిసేటట్లు ఆయన ప్రవర్తించలేదు. అందుకనే ఆ సంగతి ఆ రెండు కుటుంబాలకే పరిమితమైంది. లేకపోతే జట్లయ్య ఐదు తులాల బంగారం ఎలా సంపాదించుకో గలిగేవాడు? అని ప్రశ్నిస్తే విమర్శించేవాళ్లు తెల్లబోయేవారు. అయినా నలుగురి నోళ్లలో నానుతూ వుండే బదులు ఐనా ప్రబద్దలు

చేస్తుందని, చితంబరంగారు ఖర్చు భరించి జట్లయ్యానొక ఇంటివానిగా చేయడానికి నిశ్చయించుకున్నారు. సంబంధాలకై బాగా ప్రయత్నించసాగారు. ఏ సంబంధం కుదరలేదు. కుదరబోయే కొన్ని సంబంధాలను జట్లయ్య కులస్థులు పరాయివాడు పెళ్లి చేయిస్తున్నాడుకదా నన్న ఉక్రోషంతో వాటిని చెడగొట్టారు. జట్లయ్య చాలా బాధ పడ్డాడు. జట్లయ్యకు వారి కులస్థుల ప్రవర్తన అర్థం అయేదికాదు. వాళ్లుచేసే అభియోగాలకు, కల్పించే అవరోధాలకు అర్థమేమీ కన్పించేదికాదు. తను ఆలోచించుకొనేవాడు ఏ కారణంచేత వారలా ప్రవర్తిస్తున్నారో అని. చితంబరంగారు బాగా సంపాదించారని తనకు పెళ్లి చేయాలా? తనను బాగా ఆదరించలేదని వాళ్ల అభియోగం. కాని వాళ్లకేం తెలుసు తననెలా ఆదుకొనేవారో! చితంబరంగారివద్ద జట్లయ్యకు అత్యంత చనవు ''ఏమండోయ్ బావగారూ'' అని సంబోధించేవా డాయన్ను. చితంబరంగారి భార్య చిన్నమ్మడును అప్పా అని పిలిచేవాడు. తమ కులాలను, ఆర్థిక వ్యత్యాసాలను మరచిపోయి, వారి కుటుంబంలోని వ్యక్తిగా మెలిగాడతను. అటువంటి చితంబరంగారిని వారుచేసే విమర్శలు ఎంత బాధ పెడుతున్నాయో అని కుమిలిపోయేవాడు. లోకం మాటకు జడిసో లేకపోతే తన నొక ఇంటివాణ్ణి చేదామనో పెళ్లిచేయ సంకల్పిస్తే మరి వీళ్లెందుకు సంబంధాలు చెడగొడుతున్నట్టు? వారి సహాయం కోరకుండా ఓ ఇంటి వాణ్ణవుతుంటే వాళ్ల కెందుకా పగ. అతనికి ఆలోచించగా ఆలోచించగా చితంబరంగారు పెద్దవాడవడంచూసి ఓర్వలేని తనమని నిర్ధారణ చేసుకున్నాడు.

అత్యంత శ్రమమీద రెడ్డిపల్లి అగ్రహారంలో ఓ సంబంధం కుదిరింది. వధువుకు పాతికేళ్లపైచిలుకు. శీలం అంత మంచిదికాదు. సంఘంలోని తమ కుల పెద్దలు తీసుకొచ్చిన వివరాలవి. చితంబరంగారు జట్లయ్యను అడిగారు.

''ఏమోయ్! జట్లయ్యా వాళ్ల ఇంటికి రెండొందలిస్తే సంబంధం ఖాయపరుస్తారట. కాని ఆ అమ్మాయి అంత మంచిదికాదుట. నీ ఉద్దేశ్యమేమిటి?''


జట్లయ్య ఈ వివరాలనే చితంబరంగారి భార్య చిన్నమ్మడు ద్వారా విన్నాడు. శీలంలేని సంఘ పెద్దలు ఒకర్ని శీలంలేదని విమర్శించడం హాస్యాస్పదంగా తోచిం దతనికి. చెడిన ఆడదాన్ని, సంస్కారం సభ్యతలేని స్త్రీని గౌరవించగల, క్షమించగల జట్లయ్య తన సమ్మతిని తెలియజేసాడు. వివాహం జరిగిపోయింది.

బంగారమ్మ కాపరానికి వచ్చింది. ఆమె కాపరానికి వచ్చినది లగాయితు ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఆమె కాపరానికి ఎసరు పెట్టడానికి సాయశక్తులా ప్రయత్నించసాగారు. పెళ్లి జరిపించిన తర్వాత చితంబరంగారిని ఎలా విమర్శించాలో తెలియని సంఘ పెద్దలు, జట్లయ్య కాపురంపై కన్ను వేసారు. జట్లయ్య భార్యకు శీలం లేదన్న ఆ చిన్న మచ్చను రకరకాల కుంచెలతో చెరగని రంగులతో పెద్దదిచేయ నారంభించారు. గతం మరచి గృహిణిగా గుట్టుగా సంసారం చేసుకోవలసిన బంగారమ్మకు మరదితో పిచ సంబంధాన్ని అంట గట్టారు. తత్ఫలితంగా జట్లయ్యలానే అమాయకుడైన అతని తమ్ముడు పాటిమీద కళ్లంలోనే పడుకునేవాడు. జట్లయ్యను బాధపెట్టి చితంబరంగారిని సాధిద్దామని సంకల్పించుకొన్న సంఘంలోని కొంతమంది పెద్దలు బంగారమ్మను వ్యభిచారిణని ముద్రవేసి, మరచిపోతున్న గత జీవితాన్ని మరువనీకుండాచేసి, ఆ గార్హస్థ్య జీవితాన్ని ప్రోత్సహించారు.

వ్యక్తుల జీవితాలపై సంఘ ప్రభావం ఎంతైనా ఉంటుంది. ఓ వ్యక్తి మంచిగా బ్రతకాలనుకున్నా సంఘానికతనంటే కిట్టనప్పుడు, చెడ్డవాడని

30 వ పేజీ చూడండి





బంగారు నడచిన బాట

కలువకొలను సదానంద

7

రాజబంధువు టక్కుటమారం పులిరాజు గుహకు పోతున్నాడు. పులితో అతడికి గాఢ స్నేహం ఏర్పడింది. అతడు ఇప్పుడు దేవరవారికి మిక్కిలి ఆప్తుడు. అత్యంత సన్నిహితుడు. వారి కొక ఉప ప్రాణం......అంతా తన అదృష్టం అని మురిసి పోతున్నది నక్క.

గుహను సమీపిస్తుండగా— "దండాలండోయ్ పెట్టె నక్కగారూ!' అంటూ కిచకిచ లాడింది. చిట్టికోతి. నక్కకు కోప మొచ్చింది. "ఎవడురా వాడు? వోహో పిల్లకోతివా? మంచి మర్యాదా లేదూ?......పెద్దా చిన్నా లేదూ?......వేలెడంత లేవు – రాజావారికి మిక్కిలి ప్రీతిపాత్రుణ్ణి— నాతో వేళాకోళ మాడుతున్నావా? ఎన్ని గుండెలు! నా బిరుదం 'రాజబంధువని తెలీదూ?" అన్నది గుడ్లురిమి.

"రాజబంధువులు పిరబాటును మన్నించాలి!.... వాడుక ప్రకారం నోరు జారాను. ఏం రాచకార్య మండీ—అట్లా పరుగులు దీస్తున్నారు?" అన్నది కోతి.

"రాచకార్యమే మరి! రాజావారు నా కోసం ఎదురు చూస్తుంటారు. వెళ్ళాలి!" అంటూ నక్క ముందుకు వెళ్ళబోయింది.

"రాజబంధువులను ఒకమాట అడగాలని ఉంది. ఇటీవల తమరి అవులు ఎక్కడా కనిపించకపోయినా వాటి ఒంటి నిగనిగలన్నీ తమ ఒంట్లోనే కనిపిస్తున్నాయి......" అంది కోతి.

నక్క గతుక్కుమన్నది. "అబ్బే! రాజావారి ఆత్మావృతంలో మునిగితే—ఎవరికైనా ఎందుకు తేజస్సురాదు?" అన్నది. తన ముఖంలోని తత్తర పాటు బయట పడకుండా ఎంతో జాగ్రత్త పడింది. "ఇక ఆవులమాట అంటావా?...... బొందితో కైలాసం వెళ్ళాలని అవి గట్టిగా పట్టుబట్టాయి. పులిరాజు వాటి కోరిక కాదన లేకపోయాడు. ఈపాటికి అవి స్వర్గంలో భోగ భాగ్యాలు అనుభవిస్తుంటాయి. ఎంత అదృష్టం! నీకూ బొందితో కైలాసం వెళ్ళాలనుందా?"

"ఇప్పుడుకాదు. ముందు తమరు వెళ్ళండి. తమరి వెనకే నేనూ వస్తాను" అన్నది చిట్టికోతి.

నక్క బదులు చెప్పలేకపోయింది.

"నాకు కైలాసం వెళ్ళాలనుందికానీ ఈ బొంది అంటేమాత్రం పరమ అసహ్యం! అందుచేత జీవితాంతం పుణ్యకార్యాలుచేసి బొందిరాలిపోయిన తరువాతే వెళ్ళాలనుకుంటున్నాను" అని సర్దిచెప్పి, ముందుకు సాగింది.

గుహ ద్వారంవద్ద పులిరాజు ఎంతో ఆదరం ఒలకబోస్తూ ఎదురు వచ్చాడు. "రావోయ్ శిష్యా ఆరో ఆవు ఏదీ?"

"నా దగ్గర ఉండినవి అయిదు ఆవులే గురూ! మిగిలినవన్నీ బంగారువద్ద ఉన్నాయి" అని విన్న వించుకొంది నక్క.

"శిష్యా! గోజన్మ ఎంత పవిత్రమైనది! ఆహా! వాటి రక్త మాంసాల రుచి తగిలితే జన్మ ధన్యమై పోయింది. గోవంశం వర్ధిల్లాలి!"......పులి లొట్టలు వేసింది.

"అయితే గురువుగారు గో వంశం క్షీణమై పోయిందనుకుంటున్నారల్లే ఉంది. బంగారువద్దవున్న గోవుల్ని లెక్కపెట్టలేము."

"అందుకు మేము సంతోషిస్తున్నాము."

పులిరాజు కొంతసేపు దీర్ఘంగా ఆలోచించాడు.! చివరికి నక్కతో ఇలా అన్నాడు. "శిష్యా! ఇప్పుడే వెళ్ళి ఆకాశవాణి ఎక్కడున్నా వెంటనే ఇక్కడికి రమ్మని చెప్పు."

టక్కు టమారం బయటికి వచ్చింది. ఆకాశ వాణికోసం వెదకవలసిన శ్రమ తప్పిపోయింది. అదే సమయంలో ఆకాశవాణి ఆకాశవీధిలో వల యాలు తిరుగుతున్నది. నక్క పైకి చూస్తూ "ఆకాశవాణి గారు ఇలా క్రిందికి దిగిరావాలి!" అంటూ గట్టిగా వూళ పెట్టింది.

ఆకాశవాణి క్రిందికి దిగింది. "నన్ను గురువు గారు ఎందుకో రమ్మంటున్నారు" అన్నది నక్క.

ఆకాశవాణి గుహ ముందరి రాతిమీది కూర్చుని "పులిరాజా! పిలిచావా?" అన్నది.

పులి బయటకివచ్చి. "నేను సాయంకాలం జంతువుల సమావేశం ఉన్నది. ఈ సంగతి రాజ్య మంతటా చాటింపు వేయించాలి" అన్నది.

ఆకాశవేణి అరణ్యమంతా తిరుగుతూ ఇలా చాటింపు వేసింది. "వినండహో! కారడవిలో నివసించె ప్రజలంతా వినండహో! నేటి సాయం కాలం రాజమందిరం ప్రాంగణంలోని ఆవరణంలో జంతువుల సమావేశం జరుగనున్నది. ఈ సమా వేశంలో అతి ముఖ్యమైన విషయాలు చర్చించ వలసి ఉన్నవి. కనుక సై సమావేశానికి హాజరు కావలసినదిగా కీకారణ్య రాజ్య సార్వభౌములు శ్రీ శ్రీ శ్రీ సర్వమంగళ వ్యాఘ్రములుంగారు ప్రతి ఒక్క రినీ ఆహ్వానిస్తున్నారహో!"

సాయంకాలమైంది.

పులిరాజు ఉంటున్న గుహ పేరే రాజమందిరం. ఆ రాజమందిరం ముందరున్న బయలులో అరణ్య ప్రజలంతా ఇసుకవేస్తే రాలనట్లు గుమిగూడి ఉన్నది. చిట్టికోతి మాత్రం చిటారు కొమ్మ పైకెక్కి కూర్చున్నది. రాజుగారు గుహ ముందరి దిబ్బమీద ఆసీనులయ్యారు.

పులిరాజు కను సన్న చేయగా ఆకాశవాణి ప్రార్థనా గీతం ఆలపించింది.

"మము పాలింపుము దేవా
మము దీవింపగ రావా
సత్యముతో మా శ్వాస జరుగవలె
కరుణ రసమె మా దప్పి దీర్చవలె
అహింసయే మా కన్నముగావలె
శాంతికి తనువులు బలియై పోవలె
మము దీవింపుము దేవా
మము పాలింపగ రావా!......"

తరువాత పులిరాజు తన ఉపన్యాసం ప్రారం భించాడు. "పవిత్రాత్మ స్వరూపులారా! మీకు నా నమో వాకములు! రాజు అని పిలువబడుచున్న ఈ ఆత్మ ప్రజలు అనబడు ఆత్మలన్నిటినీ ఇక్కడ సమావేశ పరచుటకు కారణ మేమనగా......"

ఇంతలో చెట్టుమీదున్న చిట్టికోతి బిగ్గరగా ఇలా అంది:

"ఈ వేదాంత భాష మా తల కెక్కదండోయ్! రాజావారు చెప్పదలచుకొన్నదేదో వ్యావహారిక భాషలో చెబితే అహింసకు ద్రోహం చేసినవారు కాగలరు"

"ఎంత మాటెంత మాట! రాజధిక్కారం!" అంటూ హడావుడి చేసింది టక్కుటమారం.

"శాంతించాలి! అందరూ శాంతించాలి! ఇందులో ఆగ్రహింపదగిందేమున్నది? కోతుల కుర్రవాని పలు కులు సబబుగానే ఉన్నాయి. పిన్నవాడైనా అజ్ఞా నుల సౌకర్యాన్ని అనుసరించి, మనసులో మాట బయట పెట్టినందుకు అతడు అభినందనీయుడు. అతని కోరిక ప్రకారం మిథ్యాభాషలోనే ఉపన్యాసం ప్రారంభిస్తున్నాను.

మన భూమి అనతి కాలంలోనే పుణ్య భూమిగా పరిణమించిందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. నీతి, ధ్యేయము, ధర్మము మన అడవిలో నాలుగు పాదాల నడుస్తున్నాయన్న మాట నిజం. సత్యా హింసలు మన రక్తంలో జీర్ణించిపోయినవి. సత్యాహింసలవంటి కఠిన దీక్ష మరొకటి ఉండ బోదు. అయినా ఆ దీక్షతో మనం కృత కృత్యులం కాగలిగాము. ఇప్పుడు ఆ దీక్ష ద్వారా మనం పొందు తున్న ఆనందం అద్వితీయమైనది. సత్యాహింసల

ఆవుల రక్త మాంసాలెలా రుచికరమైనవని తెలుసుకో-
గలిగాము......''

చిటారుకొమ్మమీద చిట్టికోతి కిచకిచమంది. ''బాగు బాగు! రక్త మాంసాలు తప్ప రాజావారికి వేరే సొరికే దొరకలేదా? అంటే—సత్యాహింస లను, ఆవుల రక్త మాంసాలను సమానంగా ఆద రిస్తున్నారన్నమాట!''

నక్క భయం భయంగా పులిరాజు ముఖంలోకి చూచింది. పులిరాజు తెలివైనవాడు. ''సోదరు లారా! పెద్దల మాటలకు మీరు ఇలా తప్పుడు వ్యాఖ్యానాలు చేయరాదు. నేను పూర్వాశ్రమంలో ఎన్నో గోవులను పొట్టను బెట్టుకున్నాను. వాటి రక్తం అమృతతుల్యం! మాంసం—దాని కదేసాటి! అంటే—ఇప్పుడు నేను గోవులను తింటున్నాన ? మాంసాహారమే ముట్టుకోవటంలేదే?!.....అయినా నా కిప్పుడు తృప్తిగానే ఉంది. ప్రతి క్షణమూ గోరక్తం చప్పరిస్తున్నట్టు, గోమాంసం నములు తున్నట్లేవుంది. అంటే ఏమన్నమాట? ఇదంతా సత్యాహింసల ప్రభావమేనని సోదరులు గ్రహిం చాలి. నీవు కోరుతున్న ఆనందాన్ని సత్యాహింస లలో పొందగలవు. మన రాజ్యంలో అందరికీ ఈ ఆనందం సంపూర్ణంగా ఉందన్న సంగతి ఇక వేరే చెప్పుకోవాలా?..... మనం ఆచరిస్తున్న సిద్ధాంతా లన్నిటి ఫలితమే శాంతి! మన హృదయాల్లో శాంతి పొంగిపోతున్నది! మన రాజ్యంలో శాంతి పొంగిపోతున్నది. ఈ సౌభాగ్యానికి చాలవరకు కారకు లెవరో సోదరులంతా ఒక్కసారి ఆలోచించాలి. నీలికొండల కావల పచ్చిక మైదానంలో గోవులకాచే బంగారును గురించి తెలియని ప్రాణి మన రాజ్యంలో లేనేలేదు. అతనినిగూర్చి మనకన్నీ తెలుసు. అంతే తెలియని దొక్కటే! అతని రూపు! మన రాజ్యంలో ఒకరిద్దరు తప్ప అతన్ని ఎవ్వరూ చూచి ఉండరు. అతనిని మన రాజ్యానికి ఆహ్వానించి సన్మానించాలని మన ప్రజల కందరికీ అతని దర్శనభాగ్యం కలుగ చేయాలని నాకు ఉద్దేశం కలిగింది. అయినా నేను పేరుకు మాత్రమేకదా రాజును!...... నిర్ణయం చేయవలసిన వారు ప్రజలు!'' అంటూ తన ఉప న్యాసాన్ని ఒక కొలిక్కి తీసుకువచ్చారు. రాజావారు.

సభాస్థలమంతా సభికుల పదతాళ ధ్వనుల తోను, హర్షధ్వానలతోను నిండిపోయింది. ''రాజా వారి సంకల్పం అమోఘం!'' అంటూ జంతువులు ముక్తకంఠంతో తమ ఆమోదాన్ని తెలిపాయి.

కరిరాజు మాత్రం అంతటితో ఆగక, బంగారుకు శాంతిదూత అన్న బిరుదాన్ని కూడ ఇవ్వాలని ప్రతిపాదించింది.

ఏనుగంతటి పెద్ద జంతువు మాటను రాజా వారు త్రోసి పుచ్చలేకపోయారు. త్వరలో బంగా రును ఆహ్వానించి, అతనికి శాంతిదూత అన్న బిరు దాన్నిచ్చి సత్కరించాలని ఏకగ్రీవంగా తీర్మానించ బడింది.

ఆకాశవాణి పాడిన మంగళగీతంతో సభ ముగి సింది.

8

మరునాటి మిట్ట మధ్యాహ్నం బంగారు వంగటి పని, మర్రిచెట్టుక్రింద తన నేస్తాలతో ఇష్టాగోష్టి మాట్లాడుకుంటుండగా—గ్రద్ద బాణంలా దూసుకు

తెచ్చి అతనిచేసాడు పాలించే.

''బంగారుకు శుభము! నీలికొండలకు ఆవల వున్న కారడవిని పరిపాలించే తత్వబ్రహ్మ, జంతు కులసోమ, ముక్తిప్రదాతాది బహు బిరుదాంకితులైన శ్రీ శ్రీ శ్రీ సర్వమంగళ వ్యాఘ్రములుంగారి బంటును నేను. నా నామము ఆకాశవాణి! ప్రభువులవారు తమ సందేశాన్ని నీ కందజేయమని నన్ను నియ మించగా వచ్చాను'' అన్నది.

ఇది విని బంగారు ''చాల సంతోషం! మీ రాజు గారికి శుభమగుగాక!......వారి సందేశ మేమిటో వినాలని నాకు కుతూహలంగా ఉంది'' అన్నాడు.

''మా ప్రభువు—వారి మాటలుగా నీతో ఇలా చెప్పమన్నాడు.....రత్నాకరునివలె సుగుణ సంపన్నుడు, కామధేనువువలె దయానిధి, సూర్యబింబమువలె తేజోమయుడు, పూర్ణచంద్రునివలె శాంతమూర్తి అయిన శ్రీ శ్రీ శ్రీ బంగారురాజుకు మా శుభాకాంక్షలు మహాత్మా! సకల జీవరాసుల హృదయాలలో నీతి బీజాలునాటి, శాంతి వృక్షాన్ని శాఖోప శాఖలుగా విస్తరింపజేసిన తమ దివ్య మంగళ విగ్రహాన్ని తిలకించి కన్నుల పండుగ జేసుకోవాలని మా రాజ్య

ప్రజ కోరుకుంటున్నది. బంగారురాజుగారు మా ఈ హృదయ పూర్వకమైన ఆహ్వానాన్ని అందుకొని, మా సీమకు విచ్చేసి మమ్ము ఆనందింపజేయగలరని ప్రార్థిస్తున్నాము. కొండంత దేవునికి కొండంత పత్రి సమర్పించుకోలేముగదా! మా సన్మానం చిన్నదే అయినా, దానినే కొండంతగా స్వీకరించగలరని కూడ వేడుకుంటున్నాము. తమ అంగీకారాన్ని మా ఈ రాయబారిద్వారా తెలియజేస్తే సన్మానానికి శుభదినం నిర్ణయించుకోగలము. సెలవు. ఇట్లు—తమ ప్రియ మిత్రుడు పులిరాజశ్రీ సర్వమంగళ చక్రవర్తి.''

''పులిరాజు శ్రీరంగనీతులు వల్లించడంలో మంచి పాండిత్యమే సంపాదించాడు. స్వామి! ఇదేవ గూడుపుఠాణీ!'' అన్నాయి కుక్కలు.

''తొందరపాటు తగదన్నానా? మీ స్వభావం ఇక ఈ జన్మలో మారదేమో!'' అంటూ కుక్కల నోళ్ళు మూసిపెట్టాడు బంగారు.

''ఆకాశవాణీ ! మీ ప్రభువుగారికి నామీదున్న అభిమానానికి నేనెంతో కృతజ్ఞుణ్ణి! ఈ ఆహ్వానం నాకెంతో సంతోషం కలుగజేసిందని, అందుకు నేను సుముఖంగా ఉన్నానని రాజశ్రీ సర్వమంగళ



భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం

బంగారు నడచిన బాట

చక్రవర్తితో చెప్పు!'' అన్నాడు గ్రద్దతో.

ఆకాశవాణి సెలవు పుచ్చుకొని, క్షణంలో నీలికొండలుదాటి వెళ్ళిపోయింది. ''స్వామీ! పులితో స్నేహం ప్రాణానికే ముప్పు! మీరు అక్కడికి వెళ్ళడం మంచిదికాదు. మా మాట వినండి!'' అన్నాయి కుక్కలు.

''సరే అనేశాను. ఏమైనాకానీ—ఇక మాట తప్పను!'' అన్నాడు బంగారు.

మూడోనాటి ఉదయం బంగారు దగ్గరికి ఒక ఏనుగు వచ్చింది. సాయంకాలంవరకు మేత మేసి తరువాత ఇంటికి వెళ్ళిపొమ్మని ఆవులకు చెప్పి బంగారు ఏనుగుపైకెక్కి కూర్చున్నాడు. ఏనుగు గట్టిగా ఘీంకరించి ముందుకు కదిలింది. దానివెంట కుక్కలు కూడ ప్రయాణమైనాయి. ''మీరెందుకు? నేనొక్కణ్ణే వెళ్ళి రాగలనులెండి!'' అంటూ బంగారు వాటిని వారించాడు. కాని అవి వినలేదు. ''మమ్మల్ని చిత్రహింసలు పెట్టినా మేము వెనుదిరిగి పోము. నీతోనే వస్తాము'' అన్నాయి.

నీలికొండల వాలులలో, లోయలలో దారి చేసుకుంటూ ఏనుగు, దాని ముందు వెనుకల,బంగారుకు అంగరక్షకుల్లా నలుగు కుక్కలు కారడవిలోకి ప్రయాణమైనాయి.

కొంత సేపటికి కారడవి చేరుకుని, బంగారు కోసం ఏర్పాటు చేయబడిన విడిదివద్ద ఆగింది. ఏనుగు, పులి సంతోషంగా ఎదురువచ్చి అతన్ని ఆలింగనం చేసుకుని, చేయి పట్టుకుని విడిదిలోకి నడిపించుకుని వెళ్ళింది. పులిని చూడగానే కుక్కలు భయంతో ముడుచుకుపోయాయి. అయినా— బంగారు అంటే వాటికి ప్రాణంకంటే ఎక్కువ కాబట్టి, అతని రక్షణే వాటి ఆశయం కాబట్టి— లేని ధైర్య సాహసాలు తెచ్చుకున్నాయి.

విడిది చాల అందంగా, హాయి గొలిపేదిగా ఉంది. ఆకులతోను, వెదురు బద్దలతోను కోతులు ఎంతో శ్రమపడి నిర్మించిన పర్ణశాల అది. విడిదిలో బంగారుకు చక్కని విందు ఏర్పాటు చేసింది పులి. రక రకాల పండ్లు చవిచూశాడు బంగారు. తేనెటీగలు ప్రీతితో ప్రత్యేకంగా తనకోసం తయారుచేసి ఉంచిన తేనె త్రాగాడు. కొంతసేపు విశ్రమించి మార్గాయాసం తీర్చుకున్నాడు.


బంగారు రాకను ఆకాశవాణి అందరికీ దండోరా వేసి తెలియజేసింది. ఏనుగు మళ్ళీ బంగారును తన మూపున కూర్చుండబెట్టుకుని అరణ్యమంతా వూరేగించింది. బంగారు వస్తాడన్న ఆనందంతో అడవిలో చెట్లన్నీ పూవులు పూశాయి. వూరేగుతున్న బంగారుపైన అవి పూలవాన కురిపించాయి. అడవి పిట్టలు స్వాగత గీతాలు పాడాయి. జంతువులు నాట్యాలు చేశాయి.

టక్కుటమారం సన్మానానికి చేయవలసిన ఏర్పాటులన్నీ చేసింది. అడవి నడుమ పెద్ద వేదిక నిర్మింపబడింది. వేదికముందు చెట్ల కొమ్మలన్నీ దగ్గరకు జరిగి, పచ్చని పందిరిలా కనిపిస్తూ సభాసదులకు గొడుగుపట్టాయి. గండు తుమ్మెదలు, సీతాకోక

42 వ పేజీ చూడండి

అఖండ జ్యోతి

శ్రీనివాస్



కళ్ళల్లో నిండిపోయిన అశ్రువులను తాను చూడకుండా దాచుకోవాలని భర్త పడుతున్న తాపత్రయాన్ని అర్థం చేసుకున్న సుభద్రమ్మ ఏడుపును ఆపుకోలేక పోయింది. వెక్కి వెక్కి ఏడుపు సాగింది కాంతివిహీనాలైన ఆమె విశాలనేత్రాలు బాష్పధారలు కురిపిస్తున్నాయి.

"సుభద్రా !" అని అణచుకోలేని ఆవేదనతో, భార్య కంట నుండి జారుతున్న నీటిని తుడిచి బావురుమన్నాడు సుదర్శనం.

ఆ రెండు జతల నేత్రాల నుండి స్రవించే ఒక్కొక్క జల బిందువూ, ఒక్కొక్క విషాద [illegible]. వాటి [illegible] కట్టటం అసాధ్యం. వారి కళ్ళూ కళ్ళూ కలిసి, ఆ రెండు [illegible] సాంసారిక జీవితాన్ని [illegible] ఎండిన ఈ ప్రపంచ పథంలో సాఫీగా పురోగమింప జేశాయి. సుదర్శనం కారుస్తున్న కన్నీళ్ళు— ఇప్పటి వరకు సాగిన ఆ సుఖమయ జీవితం దూరమవుతుందేమో నని ఆక్రోశిస్తున్నాయి.

ఆయన ప్రేమైక హృదయ సరసిలో హాలాహలాన్ని సృజించి దూరం కావలసి వస్తున్నదేమో అని విలపిస్తోంది సుభద్రమ్మ కన్నీరు.

వారిద్దరి కన్నీటిలో అంతటి అంతరం ఉంది.

ఎవరూ ఎవరినీ దూరం చేసుకోలేని ఈ బలవత్తరమైన పవిత్రానుబంధాన్ని త్రెంచడంలో భగవంతుని సృష్టి రహస్యం ఏమిటన్న సందేహం— మృత్యుమందిర ప్రాంగణంలో అడుగిడబోతున్న సుభద్రమ్మను కలచివేస్తోంది. తన గుండె మీద తలవాల్చి ఏడుస్తున్న భర్త శిరోజాలను నిమురుతూ, "ఏమిటి ? మరీ పసిపిల్లవాడిలాగా ! ఊరుకోండి" అని సుభద్రమ్మ లాలించింది.

"సుభద్రా! నువ్వు నన్ను విడిచిపోతే ఈ ప్రపంచంలో నాకేం మిగులుతుంది ? నే నెవరికోసం జీవించాలి ?" అని సుదర్శనం వాపోయాడు.

సుభద్రమ్మ హృదయం ఆవేదనతో దహించుకుపోతోంది. తనకు మాత్రం ఆయన్ని వదిలిపోవడం ఇష్టమా ! లేదు. ఎంత మాత్రం ఇష్టం లేదు. ఒకవేళ ఈ క్షణంలో భగవంతుడే ప్రత్యక్షమై వరం కోరుకో మంటే 'నన్నాయన నుంచి వేరు చెయ్యకు' అని ప్రార్థిస్తుంది. తన ఈ ఆలోచనకు తనే నవ్వొస్తుంది సుభద్రమ్మకు. నాదంతా పిచ్చి !... ఈ ప్రపంచంలో తన పాత్ర [illegible] పూర్తయింది. మహా అంటే ఒకటి— రెండు రోజులు ఇప్పుడే [illegible] విధి వారిని [illegible]. ఇంకా ఇప్పుడు [illegible] ప్రత్యక్షం కావడం, వరం కోరుకోమనడం... ఇవి [illegible]. అసలా ఆలోచన తన కెందుకు రావాలి? తనింకా ఎందుకు బ్రతికుండాలి? తాను అనుభవించని [illegible] ఏం మిగిలి ఉన్నాయి గనుక? [illegible] భర్త లభించాడు. [illegible] అనిగాని, [illegible] ఆలోచనను [illegible] ఆ [illegible] [illegible] సంవత్సరాల [illegible] [illegible] నిజంగా

తను అదృష్టవంతురాలు, అనుకుంది సుభద్రమ్మ గర్వంగా ! దొండపళ్ళ వంటి ముగ్గురు ప్రయోజకులైన కొడుకులు, లక్ష్మీమూర్తుల వంటి ఇద్దరు కూతుళ్ళు. ఇంకేం కావాలి తనకు ?

సుభద్రమ్మ అంతరంగం ఇలా ఆలోచిస్తూ ఉంటే సుదర్శనం మాత్రం దుఃఖంతో క్రుంగిపోతున్నాడు. సుభద్రమ్మతో తాను గడిపిన మధుర క్షణాలు ఒక్కొక్కటే తన హృదయాకాశంలో తటిల్లతల్లా మెరుస్తూ ఉంటే తెరలు తెరలుగా అతని దుఃఖం పొంగి పోతున్నది. తానొక దేవతలా ఆరాధిస్తూ వచ్చిన సుభద్ర శాశ్వతంగా విడచిపోతే తనేం చూసుకుని జీవించ గలడు ? ఇంతకాలం సుఖమయస్మృతులుగా ద్యోతకమై— ఆమెతో కలిపి ఆనందంగా నవ్వించి మురిపించిన క్షణాలన్నీ ఒక్కసారిగా— ఆమె కన్ను మూతలో విషాదాగ్ని జ్వాలలుగా మారి తన నిరుపేద హృదయాన్ని దహిస్తూ ఉంటే ఆదుర్భర వేదనను తనెలా సహించ గలడు ? బాధలోనూ, సంతోషంలోనూ కళతరగని ఆమె చిరునవ్వు దూరమైనప్పుడు ఈ ఇంట్లో, భవిష్యజ్జీవితంలో, తన హృదయ క్షేత్రంలో చెల రేగే భయంకర క్షామాన్ని ఎలా ఎదుర్కోవడం ? సుదర్శనం అనుభవిస్తున్న ఈ ఆవేదన వర్ణనాతీతమైనది.

సుభద్రమ్మ భర్తను వోదార్చలేక పోతున్నది. అధికంగా మాట్లాడే శక్తిని క్రమక్రమంగా ఆమె నుండి లాగివేస్తున్నాడా దైవం.

"మిమ్మల్నెలా వోదార్చాలో తోచడం లేదు. దయచేసి వూరుకోండి. ఒక్కసారి పెద్దబ్బాయిని పిలవండి." అంది, సుభద్రమ్మ.

ఆ గది గుమ్మంలోనే చతికిలబడి కూర్చున్న జగన్నాథం, తల్లి తనను గూర్చి అడగడం విని కన్నీరు తుడుచుకుంటూ లోపలికి వచ్చి "ఏమిటమ్మా ! ఏం కావాలి ?" అని ప్రశ్నించాడు.

సుభద్రమ్మ కొడుకు మొహంలోకి చూసి, "ఎందుకురా నాన్నా— ఆ కన్నీళ్ళు ? నీకేం తక్కువ చేశాన్రా! చూడు.... మీ నాన్నగారెలా అయిపోతున్నారో ! ఆయన్ని కాస్త బైటికి తీసుకు వెళ్ళు." అన్నది.

ఆ గది నుండి, మాతృమూర్తి సన్నిధికి దూరంగా వెళ్ళి ఉండటం ఆ సమయంలో జగన్నాథానికి ఇష్టంలేదు. అయినా తల్లి కోరిక. జగన్నాథం తండ్రి భుజం మీద చెయ్యి వేశాడు.

"సుభద్రా! నన్నెందుకిలా దూరంగా పంపిస్తావ్? నేను నీకేం ద్రోహం చేశాను ?" అని పట్టుబట్టాడు సుదర్శనం.

సుభద్రమ్మ సమాధానం ఇవ్వలేక పోయింది. ఏమని చెపుతుంది ? వూహించడం చేతగాని పసివానిలా పట్టుబట్టే భర్తకు ఎలా సమాధానమిస్తే సంతృప్తి కలుగుతుందో ఆలోచించే స్థితిలో లేదామె. అయినా ఆయన తనకు ద్రోహం చెయ్యడమేమిటి? చీమకైనా ద్రోహం తలపెట్టే స్వభావం కాదాయనిది. అంతా ఆయన పిచ్చి.... ఈ చివరి క్షణాల్లో తన్ను విడిచి ఉండటానికి బాధ పడుతున్నాడు. అంతే !

"మీరు నాకు ద్రోహం చేశారా ? ఎందుకొచ్చింది సందేహం మీకు ? ఎప్పుడైనా అలాంటి మాట అన్నానేమో, పాపిష్టిదాన్ని !" అన్నది సుభద్రమ్మ.

అఖండజ్యోతి

"లేదు సుభద్రా ! ఆ మాట అనకు. నీ మాటలకు అపార్థాలు తీసుకుంటే నా జీవితమే వ్యర్థం నీ ఇష్టమేకానీ, వెళతాను. నీ ఎదురుగా ఏడవలేను." అంటూ సుదర్శనం లేచి కళ్ళు తుడుచుకుంటూ గది బైటకి వెళ్ళిపోయాడు.

సుభద్రమ్మ నిట్టూర్చింది. జగన్నాథం తల్లి మొహంలోకి చూస్తూ నిలబడిపోయాడు.

"జగ్గూ !" అని పిలిచింది సుభద్రమ్మ.

"ఏమిటమ్మా ?" అన్నాడు జగన్నాథం.

"నా చిట్టితల్లి శకుంతల ఎలా ఉందోరా ! కానుపు అయిందో లేదో ?" అని సుభద్రమ్మ ఆయాస పడుతున్నది.

"నువ్వు ఎక్కువగా మాట్లాడకమ్మా ! చెల్లాయికేం ఫరవాలేదు. డాక్టర్లు బలానికి మందులు వాడుతున్నార్ట. నాలుగైదు రోజుల్లో ప్రసవమవుతుందని డాక్టర్లు గట్టిగా చెపుతున్నారని

తల్లి : నాయనా నూటికి నూరుమార్కులు తెచ్చుకోకుండా నూటికి రెండు మార్కులు వచ్చాయేమిరా నీకు.

కొడుకు: అది కాదమ్మా మా క్లాసులో 50 మంది వున్నారు. నేనే నూరు మార్కులు తెచ్చుకుంటే వాళ్ళకు వుండవుగా అందుకని రెండు మార్కులు తెచ్చుకున్నాను.

వెంకటేశ్వరన్ (అనంతపురం)

ఇవ్వాళే బావ ఉత్తరం వ్రాశాడు." అన్నాడు జగన్నాథం.

"నా గురించి దానికేమీ ఎక్కువగా తెలీనీకురా? ఇవన్నీ వింటే దానికి శాంతి ఉండదు." అని క్షణం ఆగి "పాపం ? పిచ్చితల్లి ! మొగ పిల్లాడు కావాలని కలవరిస్తోంది. ఈసారి దానికి తప్పకుండా కొడుకే పుడతాడు. ఏమంటావురా జగ్గూ ?" అన్నది సుభద్రమ్మ.

"అవునమ్మా ! మొన్న నెవరో జ్యోతిష్కుడు కూడా అలాగే చెప్పాడని ఆ మధ్య ఉత్తరం వ్రాసింది" అన్నాడు జగన్నాథం. చిన్న చెల్లాయి రాధ మీద కూడా లేనంత అభిమానం అమ్మకు శకుంతలమీద. దానికి కొడుకు పుట్టిన వార్త చెవిని పడితే అమ్మ ఎంత మురిసి పోతుందో.... అనుకున్నాడు జగన్నాథం.

"రాధ ఏం చేస్తోందిరా ?" అడిగింది, సుభద్రమ్మ.

"పూజ గదిలో ఉందమ్మా !" అన్నాడు జగన్నాథం.

"దాని పిచ్చి దానిది. వయసు మళ్ళిన తన తల్లిని బ్రతికించమని పూజలు చేస్తోందా ?" అని నవ్వింది, సుభద్రమ్మ.

జగన్నాథం క్రుంగి పోయాడు. తన తల్లి జీవితం ఆఖరి ఘడియల్లో ఉందని అతనికి తెలుసు. ఆమెను బ్రతికించుకోవడం అసాధ్యమనీ తెలుసు. అన్నీ తెలిసీ— ఆ మాటను తల్లి స్వయంగా అంటుంటే అతని గుండె పగులుతున్నట్లవుతోంది.

"జగ్గూ ! నీ తమ్ముళ్ళు...." అని సుభద్రమ్మ వాక్యం పూర్తి చెయ్యలేక నిస్సహాయంగా కొడుకు వైపు చూడసాగింది.

"వస్తారమ్మా! ఈపాటికి వచ్చేస్తూ ఉంటారు" అన్నాడు జగన్నాథం.

కాస్త కూస్త దూరావ లేరు వాళ్ళు. పెద్ద తమ్ముడు మద్రాసు నుండి, చిన్న తమ్ముడు బొంబాయి నుండీ రావాలి. ఆలస్యం ఎలానూ జరుగుతుంది. వారికి తల్లి ఆఖరి చూపులు అందుతాయా లేదా అన్నదే జగన్నాథం బెంగ. వాకిట్లో రోడ్డున పోయే టాక్సీహారన్ మోగినా, రిక్షా గంట వినిపించినా అతని ప్రాణం లేచొచ్చేది. వాళ్ళు కూడా వచ్చేస్తే తల్లికి పరిపూర్ణమైన శాంతి లభిస్తుందని అతని ఆశ. ఇంత పెద్ద వయస్సులో కన్ను మూయడానికి సిద్ధంగా ఉన్న తల్లి ఏ కొంతతోను బాధపడకూడదు.

"జగ్గూ ! వెళ్ళి మీ నాన్న దగ్గరుండు.... పోనాన్నా ?" అని సుభద్రమ్మ నిట్టూరుస్తూ కళ్ళు మూసుకుంది. జగన్నాథం బరువుగా బైటికి కదలి పోయాడు.

సుభద్రమ్మ మనసులో ఎన్నో స్మృతులు. ఒకదాని వెంట ఒకటిగా పరిభ్రమించసాగినై. జీవితంలో సర్వస్వమని నమ్ముకున్న రఘుపతిని హృదయ విదారకమైన పరిస్థితుల్లో దూరం చేసుకున్న పిదప— కారుచీకటై పోతుందనుకున్న జీవితం— ఇంత ప్రశాంతంగా, ఆనందంగా గడుస్తుందని కనీసం స్వప్నంలో కూడా తాను వూహించలేదు.

రఘుపతి ! తన మేనమామ కొడుకు. ఆస్తి పాస్తుల్లో చూసుకున్నా, అంద చందాల్లో చూసుకున్నా తనతనితో సరితూగలేదు. అయినా ఒకరిపై ఒకరు ఆశలూ, అభిమానాలూ పెంచుకున్నారు. తన జీవిత భాగస్వామిగా అతన్ని ఎన్నుకోవడానికి కారణం అందచందాలు చూసీ, ఐశ్వర్యాన్ని చూసీ కాదు. అలా జరిగితే తాను పెంచుకున్న ఆశలకూ, అభిమానాలకూ అర్థం ఉండదు. అతని మనస్సు ! దాన్లో నిండి ఉన్న ప్రేమనూ, అమాయకత్వాన్నీ చూసి, ఆ ప్రేమా, అమాయకత్వమూ తన జీవితానికి సుఖ శాంతులను ప్రసాదిస్తాయని కలలు కన్నది.

"సుభద్రా ! నేనో అమాయకుడ్ని. నన్నొక వ్యక్తిగా నిలబెట్టే బాధ్యత నీదే ! ఎలా చూసుకుంటావో మరి !" అని రఘుపతి రహస్యంగా అప్పుడప్పుడు అనే మాటలు విని తనెంత మురిసి పోయేదో ! తన వంటి స్త్రీ అలాంటి ఆధిక్యతకంటే కావలసింది లేదనుకునేది. కాని ఆ గాలిమేడలన్నీ హఠాత్తుగా కూలిపోయాయి. ఇందుకెవరు బాధ్యులన్న ప్రశ్న నాటికీ నేటికీ జవాబు లేనిదిగానే మిగిలి పోయింది. తను ఇరువది పెళ్ళి మరింక రెండు మాసాల్లో జరుగుతుండగా రెండు కుటుంబాలకీ మధ్య కలతలు రేగాయి— ఆస్తి పాస్తుల వ్యవహారాల్లో, అవి చిలికి గాలివానలా మారాయి. చూస్తూ

ఉండగానే ఆ ఇంటి మీది కాకి ఈ ఇంటి మీద వాలి కూడని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ స్థితిలోనే రఘుపతికీ తనకూ మధ్య దాటశక్యంగాని అగాధం ఏర్పడింది. ఆ దశలో ఇరువురికీ ఆ అగాధాన్ని దాటి పరస్పర ఏకం కావాలన్న ఆకాంక్ష బలంగా ఉండేది. అయితే ఆ నాటి స్థితిగతుల దృష్ట్యా కొన్ని పరిధుల్లో బంధింపబడి — స్వేచ్ఛావిహీనురాలైన తనూ, తల్లిదండ్రులను ధిక్కరించలేని బలహీనుడై రఘుపతీ మౌనంగా ఉండి పోవలసి వచ్చింది. కొద్ది రోజుల్లోనే పరిస్థితులు చక్క బడక పోవన్న ధైర్యమూ, ఆశా తమచుట్టూ అల్లుకున్న కారు చీకటిలో కాంతి రేఖలయ్యాయి.

కాని అలాటిదేమీ జరగలేదు. పరిస్థితులు మరింత విషమించాయి. పట్టుదలకూ, పంతాలకూ పోయి తండ్రి తనకు వేరే సంబంధాలు వెదకసాగాడు. తనేం చేస్తుంది. కన్నీరు కార్చింది. గుండె పగిలేలా లోలోపలే ఏడ్చింది. హైందవ ధర్మశాస్త్రం ఏడుపు విషయంలో స్త్రీకి సంపూర్ణమైన స్వాతంత్ర్యాన్నిచ్చి ఇంత పుణ్యం సాధించుకుంది.....

సుభద్రమ్మ ఏదో చప్పుడు విని ఆలోచనల్లోంచి తేరుకుని కళ్ళు తెరిచింది. ఎదురుగా రెండో కొడుకు సుబ్బారావు.

"అమ్మా!" అని పిలిచాడు బాధగా.

"రా బాబూ! అదేమిట్రా అలా చిక్కిపోయావు?" అని పిల్చింది సుభద్రమ్మ చేజాపి.

"నాకేమమ్మా! నిక్షేపంలా ఉన్నాను. నిన్నిలాంటి స్థితిలో చూడవలసి వస్తుందనుకోలేదమ్మా!" అన్నాడు సుబ్బారావు కన్నీళ్ళు తుడుచుకుంటూ.

సుభద్రమ్మ ఆప్యాయంగా "పిచ్చినాన్నా!" అని "కోడలూ పిల్లలూ ఏరిరా?" అని ప్రశ్నించింది. అంతలోనే సుబ్బారావు భార్యా, పిల్లలూ, అంతవరకూ వంటింట్లో ఉన్న జగన్నాధం భార్యా, పూజగదిలోంచి రాధా ఒకేసారి లోపలికి వచ్చారు.

జగన్నాధం మాత్రం వీధి అరుగుమీద కూర్చుని కడసారపు తమ్ముడు ప్రభాకరం కోసం ఎదురు తెన్నులు చూస్తున్నాడు. సుదర్శనం పెరట్లో నూతి పళ్ళెం మీద కూర్చుని ఎదురుగా ఉన్న జామ చెట్టు వైపు తదేక దృష్టితో చూస్తున్నాడు. ఒకనాడు ఆ చెట్టులోని పచ్చదనం పెరడుకే వింత శోభలు కలిగించింది. తను కాసిని నవ్వులతో ఇంటిల్లిపాదినీ తీయదనంతో ముంచి తేల్చింది. అదీ నాటికి జీర్ణావస్థలో ఉంది. ఆకులన్నీ రాల్చి, ఎండి, తన దుస్థితికి దుఃఖిస్తున్నట్లుంది. ఎప్పుడో చాలా సంవత్సరాల నాడు సుభద్ర స్వహస్తాలతో ఆ మొక్కను నాటింది. అపురూపంగా పెంచింది.

"చెట్లంటే అంత ప్రేమ దేనికి సుభద్రా నీకు!" అనడిగాడు తను.

సుభద్ర మనోహరంగా నవ్వి, "చెట్టు— జీవితంలో సమాన మనిపిస్తుంది నాకు. నీరుపోసి ప్రేమగా చూసుకుంటేనే పరమార్థం. ఫలాలు అనుభవించమా? ఆనందించమా! ఎంత ప్రేమ చూపితే అంత ఫలితం!" అనేది.

సుభద్ర ఎంతటి ఉన్నతురాలు! ప్రత్యేక విషయాన్నీ జీవితానికి అన్వయించి తనకు పాఠాలు నేర్పేది. సుభద్రకు చెట్లంటే చాలా ప్రేమ. ఆమె స్వయంగా నీరుపోసి పెంచిన ఆ జామచెట్టు వాడి

పోయింది. ఎండిపోయింది. జీర్ణావస్థలో ఉంది.

సుదర్శనం మరోసారి చెట్టును పై నుండి క్రింది వరకూ పరీక్షగా చూశాడు. ఓ కాకి వచ్చి చెట్టు మీద వాలింది. అది వాలిన చిన్న కొమ్మ అదివరకే సగం విరిగి ఉంది. కాకి వాలగనే మిగతా సగం కూడా విరిగింది. కొమ్మ క్రింద పడింది. కాకి ఎక్కడికో ఎగిరి పోయింది. సుదర్శనం మనస్సు చివుక్కుమంది. చెట్టు పూర్తిగా ఎండి పోయింది. సుభద్ర కులాసాగా తిరుగుతున్నంత కాలం ఏ రోజూ మరిచిపోకుండా ఆ చెట్టుకు నీరు పోస్తూనే ఉండేది. కొన్ని మాసాల నుంచి దానికుదుట్లో నీరే పొయ్యడం లేదెవరూ!

సుదర్శనం నూతిపళ్ళెం మీంచి లేచి, గబ—గబ ఒక బాల్చీతో నీళ్ళుతోడి, ఎండిపోయిన జామ చెట్టు మొదట్లో పోయసాగాడు.

బాల్చీలోంచి క్రింద పడుతున్న నీటిలాగే అతని కళ్ళల్లోంచి అశ్రువులు ధారాపాతంగా కారుతున్నయ్.

బాల్చీతో నీళ్ళు పొయ్యడం పూర్తిచేసి సుదర్శనం మళ్ళీ వెళ్ళి నూతి పళ్ళెం మీద కూర్చుని గత స్మృతి ప్రకరణంలోని పుటలు త్రిప్పకోసాగాడు.

సుభద్రను చూచిన మొదటి క్షణం తన దృష్టిలో ఎంత విలువైనది! తల్లి దండ్రులను చిన్నతనంలోనే పోగొట్టుకున్న ఒంటరి బ్రతుకు తనది. తనలాగే నా అన్న వాళ్ళులేని దూరపు బంధువు ఒకావిడ— తరగని ఆస్తితో పాటు తననూ పెంచి పెద్ద చేసింది. విలువైన విద్యాబుద్ధులను అతిశ్రద్ధగా చెప్పించింది. పాతిక వసంతాల వరకూ తనావిడను తల్లిలా అంటి పెట్టుకున్నాడు. ఆవిడ వృద్ధురాలై పోయింది. తనకు పెళ్ళి ప్రయత్నాలు చెయ్య సాగింది. కాని అవి సఫలమై తనవక ఇంటివాణ్ణి చెయ్యక ముందే ఆవిడ కన్ను మూసింది. తల్లిలాంటి ఆ వృద్ధురాలిని పోగొట్టుకుని బావురుమని ఏడుస్తున్న తనను ఓదార్చేందుకు ఒక ఆజాను బాహు విగ్రహం వచ్చి ఆప్యాయంగా తన భుజం పట్టుకుంది. తాను మెల్లిగా తలెత్తి చూశాడు. ఆ!.... గుర్తొచ్చింది. నెలరోజుల నాడు తన డాబాకు పది హేను గజాల కవతలగా ఉన్న పెంకుటింట్లో అద్దెకు దిగిన వ్యక్తి ఆయన.

బాధ పడకండి వయస్సు మళ్ళిన వాళ్ళు ఏ నాటికి రాలిపోవలసిందే! ఇప్పుడే మీ నౌకరు వచ్చి చెప్పాడు.... ఇంట్లో మీరొక్కరే ఉన్నారనీ, కాస్త సాయంగా రమ్మనీను. ఇలా ఏడుస్తూ కూర్చుంటే ఎలా చెప్పండి. జరగవలసిన కార్యక్రమం చాలా ఉంది." అన్నాడాయన.

"అంతా మీ చేతుల మీదుగానే కానివ్వండి." అంటూ తను జేబులోంచి ఓ బరువైన పర్సు తీసి ఆయనకు అందించాడు.

కార్యక్రమ మంతా పూర్తయి పోయేవరకూ తనాయన చెప్పినట్లు చెయ్యడం వినా మరేమీ అన లేదు. ఆ తరువాత తాపీగా కూర్చుని భవిష్యత్తును గూర్చి ఆలోచించుకుంటూ ఉండగా ఆయన వచ్చాడు. ఒక చిన్న నోటు పుస్తకం తనకు అందించాడు.

"మీరు నా చేతికిచ్చిన డబ్బు తాలూకు లెక్కలండి!" అన్నాడు.

యాథాలాపంగా తను పుస్తకంకేసి చూశాడు. అగ్గిపెట్టె కర్పూరం కూడా అందులో వ్రాసి వుండటం తన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేసింది. అప్పుడే తనలో కొన్ని సందేహాలు ఉద్భవించాయి. ఆయన అసలు ఎవరు? ఎక్కణ్ణుంచి వచ్చాడు? ఆయన పుట్టు పూర్వోత్తరాలేమిటి?

ఇవే ప్రశ్నలు ఆయన్ని అడిగితే— ఆయన విషాద భరితమైన మందహాసం చేశాడు.

"నా పేరు బలరామయ్య. బ్రతికి చెడిన వాణ్ణి. ఆస్తి లగాదాల్లో ఆస్తంతా అప్పుల వాళ్ళకి నా బావమరిది పుణ్యాన— ఇస్తుజెప్పి మిగిలింది చేత బట్టుకుని పుట్టి పెరిగిన ఊళ్ళో తలెత్తుకోలేక ఇన్ని వందలమైళ్ళు వచ్చి పడ్డాను. బంధువులకు అయినవాళ్ళకూ ఈ జన్మలో మళ్ళీ నా మొహం చూపించకూడదన్న నా నిర్ణయమే నన్నిక్కడికి విసిరేసింది" అన్నాడాయన.

చెప్పినవి రెండు ముక్కలే అయినా చరిత్రనంతా విశద పరచాడాయన. ఊరూ, పేర్లూ అడగడం అనవసరం అనిపించింది తనకు.

43 వ పేజీ చూడండి



	గు		రా
చంశ	వారఫలం		
	మహేష్		కు
బు శే	ర	శు	

11-12-1964 శుక్రవారము మొదలు 17-12-1964 గురువారము వరకు.

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

వారం మధ్యలో వృత్తి వ్యాపారాల్లో మీరు అనవసరమైన వ్యయ ప్రయాసలకు గురికావడం వలన ఆ తరువాత కొంత అభివృద్ధిని సాధించినా, ఈ వారం అంత సంతృప్తికరంగా ఉండదు. వ్యాపారంలో నూతనావకాశాలు లభించకపోవచ్చునుగాని ప్రస్తుతపు వ్యాపారంలోనే వారాంతంలో అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఆదాయం మామూలుగానేవున్నా కొంత అనవసరమైన వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో ప్రయాణాలు చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. ఉద్యోగం బాగానే ఉంటుంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యారంగంలో మీ కృషి రాణించవచ్చును.

స్త్రీలకు:—ఆరోగ్యం బాగా ఉన్నా ఏదో ఒక కారణం వలన మానసికాందోళన కలగవచ్చును. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.)

ఈవారం అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. మీరు ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా వృత్తి వ్యాపారాల్లో ఏవో చికాకులు ఏర్పడి మిమ్మల్ని వేధిస్తూ ఉంటాయి. భారీ ఎత్తున చేసే వ్యాపారాలు కొంతకాలంపాటు వాయిదా వేయడం మంచిది. ఇంతవరకు వృత్తిలో మీకు సహాయంగా ఉన్న వ్యక్తులే ఇప్పుడు మీపట్ల ఉదాసీనంగా వ్యవహరించడంవలన మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో పోటీ వారికి ఉపకారం చేయడానికి ప్రయత్నించడం వలన అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకోగల ప్రమాదం ఉంది. స్థిరాస్తి వ్యవహారాలు ఇంకా అంత బాగా ఉండవు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు.

స్త్రీలకు:—ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు మాత్రం బాగా ఉండక పోవచ్చును. శుభమూలంగా వ్యయం జరుగుతుంది.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3 పా.)

ఈ వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలన్నీ సంతృప్తికరంగా నెరవేరినా వారాంతంలో ఆకస్మికంగా చికాకులు ఏర్పడడం వలన ఈ వారం మీరు సాధించగల అభివృద్ధి యేమీ ఉండక పోవచ్చును. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల్లో మీ ప్రయాసకు తగిన ప్రయోజనాన్ని పొందగలరు. మీరు ఎదురు చూసిన ఆర్థిక వ్యవహారాలు వారం మధ్యలో ఫలించగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సాధారణంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాల్లో ప్రతికక్షులు బలహీనపడే సంఘటనలు జరగవచ్చును. డబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడం మంచిది కాదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. పెద్దవారిలో గౌరవం [illegible] వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఇతరుల దృష్టిలో ఈవారం మీకు యోగవంతమైనదేకాని మీకు మాత్రం సంతృప్తికరంగా ఉండక పోవచ్చును. వృత్తి వ్యాపారాల్లో హడావుడి అధికంగా ఉంటుందిగాని ఆదాయం మాత్రం మామూలుగానే ఉంటుంది. కొన్ని వ్యవహారాల్లో మీరు మధ్యవర్తిత్వంవంటి పాత్రను నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడవచ్చును. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రస్తుతం సామాన్యంగా ఉన్నా ముందుముందు యోగించడానికి అవకాశం ఉంది. ఉద్యోగంలో మీ అభిప్రాయాలు అధికారుల దృష్టిని ఆకర్షిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో ఏర్పడిన చికాకులు తొలగిపోగల సూచనలు లేవు. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు ఇదివరకటి కంటే బాగా ఉంటాయి. బంధువులతో మాట పట్టింపులు రావచ్చును.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నం లేకుండా కొన్నిమార్పులు రాగల సూచనలున్నాయి. వాటివల్ల ప్రస్తుతం లాభంలేకపోయినా భవిష్యత్తులో వాటి ప్రయోజనాన్ని పొందగలరు. ఆదాయం మామూలుగానే ఉన్నా రావలసినడబ్బు సమయానికి అందకపోవడం వలన కొంత ఒత్తిడికి గురి కాగలరు. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. ఉద్యోగంలో మీ మంచితనాన్ని తమ స్వార్థం కోసం వినియోగించుకొనడానికి కొంతమంది వ్యక్తులు ప్రయత్నం చేస్తారు. రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు:—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

ఈవారం ధరలు

అపరాల ధరలు కొంచెం పెరిగే సూచనలు ఉన్నాయి. నూనె, నువ్వుల ధరల్లో మార్పులు రాకపోవచ్చును. పసుపు ధర చురుకుగా ఉంటుంది. బెల్లం ధరల్లో వారాంతంలో పెరుగుదల ఉంటుంది. వస్త్రాల ధరలు కొంచెం తగ్గవచ్చును.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈవారం కూడా అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. వృత్తి వ్యాపారాల్లో ఉన్నది నిలబెట్టుకొంటే చాలునవే పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులవలన జరగవలసిన పనులకు ఆఖరు క్షణంలో ఆటంకాలు ఏర్పడడంవలన వ్యాపారంలో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదిలివేయడం మంచిది. వృత్తి రీత్యా మీరుచేసే ప్రయాణాల్లో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో అధికారులతో అభిప్రాయభేదాలు రావచ్చును. వారాంతంలో స్థిరాస్తి వ్యవహారాల్లో ప్రతికూలత ఏర్పడుతుంది. ఆరోగ్యం బాగా ఉండదు.

స్త్రీలకు: ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. సాంఘిక వ్యవహారాల్లో మార్పులు రావచ్చును.

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా)

ఈవారం అన్ని వ్యవహారాలు అనుకూలంగానే ఉన్నా ఏ సందర్భంలోను తొందరపాటుగా వాగ్దానాలు చేయడం మంచిదికాదు. దీర్ఘకాలానికి ఫలితాన్నిచ్చే భారీ వ్యాపారాల్లో అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఏర్పడుతుంది. నూతన వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. వృత్తిలో ప్రయోజనంగల పరిచయాలు లభిస్తాయి. ఉద్యోగంలో మీరు అందరినీ సంతృప్తిపరచడానికి ప్రయత్నించడంవలన అనవసరమైన అపోహలకు గురికాగల ప్రమాదంఉంది. స్థిరాస్తి వ్యవహారాల్లో ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. వైజ్ఞానిక రంగంలో అభివృద్ధిని సాధిస్తారు. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

స్త్రీలకు: ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం :

(విశాఖ 4—వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారం ప్రారంభంలో సామాన్యంగాఉన్నా రాను రాను అన్ని వ్యవహారాల్లోను అనుకూలత ఏర్పడుతుంది. వారాంతంలో సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల

కంటె స్వంతంగాచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. మీరు ఇదివరకు చేసిన వాగ్దానాలను ఇప్పుడు పూర్తి చేయడంవలన ఆర్థికంగా కొంచెం తొట్రుపాటు కలగవచ్చును. వృత్తిలో అనవసరమైన తగాదాలు రాగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో మార్పుకోసంచేసే ప్రయత్నాలు ఫలించక పోవచ్చును. సాహిత్యరంగంలో నూతన గౌరవాన్ని పొందగలరు. ఆరోగ్యం వారాంతంనుంచి బాగా ఉంటుంది.

స్త్రీలకు: ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో విజయాన్ని సాధించగలరు. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉన్నా వారాంతానికి ఆకస్మికంగా కొన్ని చికాకులకు గురి కాగల సూచనలు ఉన్నాయి. ఏ వ్యవహారమూ పూర్తిగా నెరవేరేవరకూ నమ్మడానికి వీలులేదు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో వ్యయం తప్ప ప్రయోజనం ఉండదు. వృత్తిలో మీరు ఇదివరకు తీసికొన్న నిర్ణయాలవల్ల ఆందోళనాకరమైన పరిణామాలు కలగవచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితి యథాతథంగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల బలం పెరగవచ్చును కాని దానివల్ల మీ కార్యక్రమాలకు ఆటంకం కలగదు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

స్త్రీలకు: కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. సాహిత్య కళారంగాలో ఖ్యాతి లభిస్తుంది.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈవారం వృత్తి వ్యాపారాల్లో వ్యయప్రయాసలకు గురి అయినా, తగిన ప్రతిఫలం ఉండడంవలన సంతృప్తికరంగానే ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు వారాంతంలో ఫలించగల సూచనలు ఉన్నాయి. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభించడంవలన ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. వృత్తిలో స్నేహితుల సహకారంవలన అభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో అనుకూలమైన వార్తలను వింటారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధువులకు సంబంధించిన వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానానికి సుఖ సంతోషాలు లభిస్తాయి.

స్త్రీలకు: శుభ కార్యాల విషయంలో అభివృద్ధి ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో బాధ్యత పెరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3పా)

ఈవారం గతవారంకంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీకు ఇంతవరకు ఆందోళన కలిగిస్తున్న వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కాగల సూచనలు ఉన్నాయి. ఇతరుల సహకారాన్ని నమ్మి భారీ వ్యాపారాలు ప్రారంభించడం మంచిదికాదు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో మీ కార్యక్రమాలు మీరు మొదట వూహించినట్లుగానే జరిగిపోతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూల సంఘటనలు జరుగుతాయి. ప్రయాణాల్లో ప్రయోజనం ఉంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం ఇదివరకటికంటే బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరగవచ్చును. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం :

(పూ. భాద్ర, 4 పా, ఉ. భా. రేవతి.)

ఈవారం మీరు ఘన విజయాల్ని ఏమీ సాధించలేకపోయినా వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా జరిగిపోవడంవలన సంతృప్తికరంగా ఉంటుంది. అధికారులవలన జరగవలసిన పనులకు ప్రారంభంలో ఆటంకాలు వచ్చేటట్లు కన్పించినా కొంతమంది ప్రముఖ వ్యక్తుల జోక్యం వలన మీకు అనుకూలంగా జరగగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో మీరు ఇదివరకు ప్రయత్నం చేసి విడిచి పెట్టిన వ్యవహారాలను ఈవారం సాధించగలరు. ఉద్యోగంలో మీకు అనుకూలమైన మార్పులు రావచ్చును. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించడానికి అవకాశం ఉంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం సామాన్యంగాఉన్నా బలహీనత కన్పించవచ్చును. కుటుంబ కార్యక్రమాలు కొంత శ్రమమీద నెరవేరతాయి.

జన్మదినఫలం

డిశంబరు-11

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మీరు వూహించినంత చురుకుగా నెరవేరకపోయినా జరిగినంతవరకూ మీకు అనుకూలంగానే ఉండడం వలన ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటుంది. మీ జీవితములో మున్ముందు ప్రముఖపాత్ర వహించగల వ్యక్తులతో పరిచయం కలుగుతుంది. వృత్తి వ్యాపారాల్లో మీరు ఈ సంవత్సరం చేసే కృషివల్ల ఆదాయం అంతగా పెరగకపోయినా మున్ముందు విశేషమైన ఫలితాన్ని పొందగల అవకాశం ఏర్పడుతుంది. ఆర్థిక వ్యవహారాలు గత సంవత్సరం కంటే బాగా ఉంటాయి. ఉద్యోగంలో మీ కృషి ఫలిస్తుంది. ఉన్నతస్థానం లభించగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. విలాస యాత్రలు చేస్తారు. బంధువులకు సకాలంలో తోడ్పడగలరు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

డిశంబరు-12


వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉండగల సూచనలు ఉన్నాయి కాని సన్నిహితులకు దూరంగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడడం, బంధువులతో భేదాభిప్రాయాలు రావడం సంఘటనలు అప్పుడప్పుడు జరగడంవలన ఈ సంవత్సరం అంత సంతృప్తికరంగా కనిపించదు. వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు సంవత్సరం మధ్యనుంచి అనుకూలంగా ఉంటాయి. అధికారులవలన జరుగవలసిన పనుల్లో స్వల్ప ఆటంకాలు రావచ్చును. వృత్తిలో మీ పరిస్థితి ఇదివరకటికంటే బాగా ఉంటుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు రావచ్చును. ఆర్థికంగా అప్పుడప్పుడు ఒత్తిడి కలుగవచ్చును. మీ ఆరోగ్యం బాగా ఉంటుంది. కాని సంతానానికి అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు.

డిశంబరు-13

గడచిన కొద్ది సంవత్సరాల కంటె ఈ సంవత్సరం చాలా అనుకూలంగా ఉంటుంది. జీవితంలో ఇటువంటి సంవత్సరాలు చాలా అరుదుగా వస్తూ ఉంటాయి. గాబట్టి మీ భవిష్యదభివృద్ధికి తోడ్పడే ప్రణాళికలను అమలుజరపడానికి తగిన సమయం. వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోయి అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే స్వంతంగా చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో దూర ప్రయాణాలు చేయవలసిన అవసరం కలగవచ్చును. ఉద్యోగంలో గౌరవం ప్రాముఖ్యత లభిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో మీ వాదం గెలవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. విద్యార్థులకు క్లాసు రాగల సూచనలు ఉన్నాయి. నటీనటులకు. న్యాయవాదులకు మంచి సమయం.

డిశంబరు-14

ఈ సంవత్సరం అన్ని వ్యవహారాలు అనుకూలంగానే ఉంటాయి గాని కార్యసాధనకోసం మీకు అంతగా ఇష్టంలేని వ్యక్తులతో సన్నిహితంగా వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడవచ్చును. రావలసిన డబ్బు సమయానికి అందడంవలన మీరు ప్రారంభించిన కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా జరిగిపోతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో స్థానచలనము కలగవచ్చును. సంవత్సరం మధ్యలో మీ విలువైన వస్తువులు గాని ముఖ్యమైన కాగితాలుగాని పోయే ప్రమాదం ఉంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగానే ఉంటాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయరాదు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో అభివృద్ధిని సాధించగలరు. ప్రేమ వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండవు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.



అమృతాంజనం

వాడి శీఘ్రంగా నివారణ పొందండి

స్థానికంగా ఉండే బాధను నివారించుకోడానికి లోపలికి మందులు ఎందుకు పుచ్చుకుంటారు? నొప్పిఉన్న చోటుమీద అమృతాంజన్ రాసి అమోఘంగా శీఘ్రంగా నివారణను పొందండి. ఏ అపాయం లేకుండా కండరాల నొప్పులకు, తల నొప్పికి, బెణుకులకు ఇంకా కీళ్ల నొప్పులకు అమోఘంగా గుణమిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. అమృతాంజన్ గుండెజలుబుకే కాక సాధారణ జలుబులకు కూడా మంచి మందు. కొంచెంకొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా మీ కుటుంబానికంతాకలిపి నెలల తరబడి వస్తుంది.

అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధిని పొందిన నమ్మకమైన గృహఔషధం.



అమృతాంజన్ నొప్పులు _ జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

JWT/AM/2816

డిశంబరు-15


గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అనుకూలంగా ఉంటుంది. గత సంవత్సరం మీరు ప్రయత్నించి అసాధ్యం అనుకొని వదలివేసిన వ్యవహారాలు కూడా ఈ సంవత్సరం నెరవేరడానికి అవకాశం ఉంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా సాగడంవలన ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. వ్యాపారం భారీ ఎత్తున చేయడంవలన ఆర్థికంగా అప్పుడప్పుడు తొట్రుపాటు కలుగవచ్చును. వృత్తిలో పోటీ పెరిగినా మీ అభివృద్ధికి అటంకం కలగదు. ఉద్యోగంలో మీపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. మీ ఆరోగ్యం బాగా ఉన్నా కుటుంబంలో ఇతరులకు అనారోగ్యం చేయడంవలన ఆందోళన కలుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు కలగడం వలన కొన్ని వ్యవహారాలు నిలచిపోవచ్చును. అలంకార వస్తువులు కొంటారు. విద్యార్థులు విశేషమైన శ్రమ లేకుండా కృతార్థులు కావచ్చును.

డిశంబరు-16

ఈ సంవత్సరం అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశం లేదు. వృత్తివ్యాపారాల్లో అడుగడుగునా అనిశ్చిత పరిస్థితి యేర్పడడంవలన తగిన అభివృద్ధిని సాధించలేరు. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టరావచ్చును. వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసంచేయడానికి ప్రయత్నిస్తారు. వృత్తిలో సామాన్యవ్యవహారాలకుకూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో సాటివారి అసూయకు గురికాగల సూచనలు ఉన్నాయి. మార్పులకోసం ప్రయత్నించడానికిది సమయంకాదు. స్వల్ప అనారోగ్యం చేయగల సూచనలున్నాయి. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల బలం పెరుగుతుంది. తీర్థ యాత్రలు పుణ్యకార్యాలు చేస్తారు. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగల సూచనలు ఉన్నాయి

డిశంబరు-17

ఈ సంవత్సరం వృత్తివ్యాపారాల్లో ఆర్థికంగా విశేషమైన ప్రయోజనం లేకపోయినా గౌరవ ప్రాబల్యాలుమాత్రం బాగా ఉంటాయి. ఇంతవరకు మీపట్ల ఉదాసీనంగా వున్నవారు కూడా మీ ఆదరాభిమానాలను సంపాదించుకునే ప్రయత్నం చేస్తారు. స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభించకపోయినా, ఇప్పటి వ్యవహారాల్లోనే కొంచెం ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. ఉద్యోగంలో మీ పరిస్థితి ఇదివరకంటే బాగా ఉన్నా ఉన్నతస్థానం కోసం మీరు చేసే ప్రయత్నాలకు కొంతమంది వ్యక్తులవలన ఆటంకం కలగవచ్చును. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో బాధ్యతతో కూడిన పదవిని నిర్వహించగల సూచనలున్నాయి. విద్యార్థులు సాధారణ కృతార్థులు కాగలరు. ★



జరిగిన కథ

విభిన్న మనస్తత్వాలు గల ఐదుగురమ్మాయిల తండ్రి రామయ్యగారు. ఆయన స్నేహితుని కొడుకు సుధాకర్ మద్రాస్ చూడ్డానికొచ్చి కళను ప్రేమిస్తాడు. పెద్దలంతా కళను వాళ్ళ బావ శేఖర్‌కిచ్చి వివాహం చేయాలనే సంకల్పంతో ఉంటారు. అందుకు భిన్నంగా శేఖర్ శారదచే ఆకర్షింపబడ్డాడు. శేఖర్‌తో సినిమా కెళ్ళిన కళను సుధాకర్ స్నేహితుడు మోహన్ చూసి బయటికెళ్ళిపోతాడు. మోహన్ సుధాకర్ విషయాలేవైనా చెప్తాడేమో తెల్సుకోవచ్చనుకున్న కళ చాలా నిరుత్సాహపడుతుంది. కళ సుధాకర్‌ను మరచిపోయిందని భావించి మోహన్ చాలా బాధపడ్తాడు. వైజాగ్ నుంచి తిరిగి వచ్చి గీతని కల్సుకుంటాడు. కళనైతే వివాహం చేసుకుంటానని తల్లికి తెలియజేస్తాడు. కొంత వాగ్వివాదం జరిగిన మీదట సుధాకర్ తండ్రి రామయ్యగార్కి ఆ విషయాన్ని తెలియజేస్తూ ఉత్తరం వ్రాస్తాడు.

(గత సంచిక తరువాయి)

ఒకనాటి సాయంత్రంవేళ జానకమ్మ తిరిగ్గా పెళ్ళిమాట కదిపింది జయమ్మతో.

"నాదేముంది వదినా! పిల్లలిద్దరూ ఇష్టపడాలికాని!" అంది జయమ్మ పైకి లోపల ఎటువంటి సందేహం లేకపోయినప్పటికీ.

"దాని మొహం దానికేం తెలుస్తుంది?..... అయినా నీ కంత అనుమానంగా ఉంటే అడిగితే తీరిపోతుంది" అంటూ జానకమ్మ గదిలో కూర్చుని కలలు కంటున్న కళను పిలిచింది. ఆశల బరువుతో అలసిపోయిన కళ నెమ్మదిగా అడుగులేసుకుంటూ హాల్లోకి వచ్చింది.

జానకమ్మ నవ్వుతూ అడిగింది.

"బావ నీకు నచ్చాడో, లేదోనని అత్తకు అనుమానంగా ఉంది."

కళ ముఖంలో సిగ్గు దోబూచులాడుతుందని, ఆ సిగ్గు తెరలు చక్కని ముగ్గులై కళను కన్నుల పండువుగా అలంకరిస్తాయని జయమ్మ ఆశపడింది. మందహాసంతో కళను కన్నార్పకుండా చూసింది. కళ సిగ్గుపడలేదు కాని దిగ్గున లేచింది.

జయమ్మ గబ గబా దగ్గరకెళ్ళి కళ చెయ్యి పట్టుకుని "అంత సిగ్గయితే ఎలాగే?" అంది చిరునవ్వుతో.

కళ ముఖం పక్కకు తిప్పి "నేను బావను చేసుకోను!" అంది.

జయమ్మ, జానకమ్మ ఇద్దరిమీదా పిడుగుపడినట్టయింది. ఎవరినోటివెంటా మాట రాలేదు. కాస్సేపటికి తేరుకుని జయమ్మ "అదేమిటే? తమాషా కంటున్నావా?" అంది నమ్మలేనట్టు— ఆ కంఠస్వరంలోని దీనత్వం కళను కలచి వేసింది. కటువుగా చెప్పాలనుకున్న జవాబు కంఠం దాటి రాలేక గింజుకున్నది.

చివరికి అస్పష్టంగా గొణిగింది.

"బావ నాకంటె పొట్టి!.....కి"

జయమ్మ కళను అర్థం చేసుకోలేకపోయింది. పైగా పకాలుమని నవ్వింది.

"ఓస్! అదాటే నీ బెంగ! వాడూ, నువ్వు సమానంగానే ఉన్నారు......ఒకవేళ పొట్టిగా ఉంటే మాత్రం మీ నాన్న మీ అమ్మకంటె పొట్టి కాదటే? మరీ విడ్డూరంగా మాట్లాడతావ్ కాని...... ఒరేయ్! శేఖరా! ఇలారా ఓమాటు!" అని కేకేసింది జయమ్మ.

జానకమ్మ ఉలుకు, పలుకు లేకుండా జరిగేదంతా చూస్తున్నది.

శేఖర్ తన గదిలో శారదకు చదువు చెప్తున్నాడు......శారదను ఒప్పించి మెట్రిక్ పుస్తకాలన్నీ కొన్నాడు. రోజూ ఒకటి, రెండు పాఠాలు బోధపరచటం, శారదచేత చదివించటం, చదివిన దాంట్లో ప్రశ్నలు వేయటం, జవాబులు చెప్పలేకపోతే కసురుకోవటం, శారద కన్నీళ్ళ పర్యంతం చేసుకుని "నాకీ చదువు రాదంటే వినిపించుకోవ్! నువ్విలా చేస్తావంటే నేను మా ఊరు వెళ్ళిపోతాను బాబూ!" అనటం, దాంతో శేఖర్ కాళ్ళ బేరానికొచ్చి "నీ ఇష్టం వచ్చినట్టు నెమ్మదిగానే చదువుకోవే! నేనేం అనను— ఇంగ్లీష్ రాకపోతే నలుగురిలో ఎంత చిన్నతనంగా ఉంటుందో ఆలోచించు!" అని నచ్చచెప్పటం — ఇదీ వారం రోజులుగా శారద, శేఖర్ మధ్య నడుస్తున్న కథ! ఈ రోజు జయమ్మ శేఖర్‌ను పిలిచేవేళకి కథ చివరి ఘట్టంలో ఉన్నది: శారద అలిగి కూర్చున్నది. శేఖర్ బతిమాలబోతున్నాడు. ఇంతలో జయమ్మ పిలుపు! శేఖర్ చటాలునలేచి వెళ్ళాడు.

జానకమ్మ గోడకానుకుని నిరసంగా, కూర్చున్నది......ఆవేదన, అశాంతితో కళ ముఖం కళ తప్పి ఉన్నది. జయమ్మ కళకు కాస్త దూరంలో నిలబడి శేఖర్ రాకకు ఆత్రంగా చూస్తున్నది. గదిలో అడుగు పెట్టగానే శేఖర్ పరిస్థితిని అర్థం చేసుకున్నాడు.

శేఖర్‌ను చూడగానే జయమ్మ "శేఖరా! ఇలా వచ్చి కళ పక్కన నించో! కళ నువ్వు తనకంటే పొట్టి అని అనుకుంటున్నది......" అంది హడావిడిగా.

శేఖర్ గాభరా "కళ నాకంటె లావు—" అన్నాడు గుమ్మంలోనే భయంగా నిలబడిపోతూ.

కళ శేఖర్‌కేసి తీక్షణంగా చూసింది. అదేమిటనుకుని ఆశ్చర్యపోయాడు శేఖర్.

శేఖర్ మాటలు విని జయమ్మ, జానకమ్మ ఇద్దరూ నవ్వారు. ఎందుకంటే శేఖర్, కళ ఇద్దరూ సన్నమే!

"నేం లావుకాదు......" అంటూ ముఖం కందగడ్డలా చేసుకున్నది కళ.

ఆడవాళ్ళు లావుగా ఉన్నా లావంటే ఒప్పుకోరు. అందానికి సన్నతనానికి ముడిపెట్టి సన్నంగా ఉన్నామనుకుంటారు. అందరూ ఇలా అన్నారని అంటపడతారు. లావుగా ఉన్నావంటే ఘోరంగా అవమానించినట్టు బాధపడతారు. అలాంటిది కళకు కోపం రాదూ?

"లావూకాదు, పొట్టీకాదు. ఊరుకోండి! ఇంక ఆకతాయి మాటలు కట్టిపెట్టి!" అంది జయమ్మ నవ్వు ముఖంతో వాళ్ళ మాటల్ని నిర్లక్ష్యంగా త్రోసిపారేస్తూ.

జయమ్మ ధోరణిచూసి కళ కంగారుపడి శేఖర్ మాటను ఎందుకు కాదన్నానా అని నాలిక కొరుక్కున్నది. ఇంక తనేమాట చెప్పినా నమ్ముతుందా అత్త? చిలిపిగా అల్లరికోసం అన్న మాట అనుకుంటుందికాని! అలా అని నోరు మూసుకుని ఊరుకుంటే అంగీకారం క్రింద తీసుకుంటేనో? కళను బాధ, భయం రెండూ చుట్టుముట్టాయి.

"నవ్వులాటలుకోసం చెప్పటంలేదు. నిజంగా నేను బావను పెళ్ళి చేసుకోను!" అంది కళ విసురుగా అక్కడినించి వెళ్ళిపోతూ.

గదిలో మంచంమీద పడుకుని కళ్ళు మూసుకుంది. అత్త ఇదంతా ప్రణయకోపం అనుకుంటుందేమో అనుకుని బెంగపడుతూ.

శేఖర్ కూడా "నేను కళను చేసుకోను!" అంటూ మరి వెనక్కి తిరిగి చూడకుండా తన గదిలోకి వెళ్ళాడు.

శేఖర్‌మీద కోపంతో మూతి ముడుచుకున్న శారద చెంపకు చెయ్యి చేర్చి మునిపంటితో క్రింది పెదవి కొరుకుతూ ఆలోచన సాగిస్తున్నది.....

చామనఛాయమీద పూదారంగు వోణీ వింత కాంతు లీనుతూ కొంగ్రొత్త తళుకును, సోయగాన్ని తెచ్చిపెడుతున్నది.....మూగవోయిన వాణి ఇంత ముగ్ధ మనోహరంగా ఉంటుందా?

శేఖర్‌ను కనులెత్తి చూసింది శారద. మాను

ఉన్న పెదాలు మెల్లిగా కదిలాయి.

''అక్కను ఎందుకు చేసుకోనన్నావ్?''

శేఖర్ అపరాధిలా చూశాడు.

''కళే నన్ను చేసుకోనన్నది......''

శారద మాట్లాడలేదు. మెల్లిగాలేచి పుస్తకా లన్నిటినీ దొంతరగా పేర్చి బల్లమీద సర్దింది..... మౌనాన్ని ఆరాధించే మగువ మనస్సులో ఎటువంటి ఆవేదనలుంటాయో ఎవరికి తెలుసు? ఆడదాని మనస్సు సముద్రంకంటె లోతు!

భరించలేని మౌనం శేఖర్‌ను భయపెట్టింది.

''నామీద కోపమా?'' అన్నాడు మెల్లగా

శారద ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవి చేసింది.

''ఎందుకు?''

శేఖర్ కాస్త ముందుకు వెళ్ళాడు.

''కోపం లేదంటే ఇప్పుడు నాతో సినిమాకు రావాలి మరి!''

శారద ఉలిక్కిపడింది.

''అత్త......అమ్మ...... ఏమనుకుంటారు ?'' అంది తడబడుతూ వినపడని స్వరంలో.

''అనుకునేదేమిటి? నేను పర్మిషన్ తీసుకుంటాను. నువ్వు నిమిషంలో ముస్తాబు చేసుకు రావాలి! వూళ్ళో మంచి ఇంగ్లీష్ సినిమా ఆడుతున్నది......'' అంటూ శేఖర్ గదిలోనుండి నిష్క్రమించాడు.

* * *

సినిమా హాల్లో కూర్చున్నాక శారద అడిగింది.

''ఇంగ్లీష్ సినిమా నాకేం అర్థమవుతుంది? చెబితే వినిపించుకోవు కాని!......''

శేఖర్ షర్టు కాలరు పైకెత్తాడు.

''నాలుగు సినిమాలు చూస్తే అదే అలవాటవుతుంది......'' మాసిపోయిన పంచ, పైమీద కండువా, చేతిలో కాలుతున్న చుట్ట, చెవులకు కాడ, ముక్కుకు కాడ, కిర్రు చెప్పులతో ఒక పల్లెటూరాతను సరాసరి కుర్చీ వరసలకేసి వస్తున్నాడు. అతడువచ్చి ''శేఖర్ పక్కన ఉన్న కుర్చీలో కూర్చున్నాడు.

సినిమాహాలు, చప్పట్లు కొట్టటంతో గిరగిర తిరుగుతున్న పంకాలు, తెర, లోపలి కొస్తున్న జనంకేసి వింతగా, విస్మయంగా తలతిప్పి చూస్తుంటే పల్లెటూరాతని పిలక జోరుగా నాట్యం చేస్తున్నది.....శేఖర్‌కు నవ్వొచ్చింది. చేతి రుమాలు నోటి కడ్డం పెట్టుకుని శారదమీదికి వంగి మెల్లిగా అన్నాడు.

''నీ కంతా అనుమానమే ...... నా పక్కన కూర్చున్న పెద్దమనిషికేం అర్థమవుతుంది నీకే తెలియకపోతే?''

శారద కుర్చీలోనుంచి కాస్త ముందుకువంగి ఆ పల్లెటూరి మనిషిని చూసింది... ..ఆ మనిషి కుర్చీలో సాగిలబడి నిర్భయంగా చుట్ట పట్టుకుని కాలుస్తున్నాడు......

శారదకు నవ్వుతోపాటు ఆశ్చర్యం కూడా వేసింది.

''పిడికేప్పైనా బోధ పడుతుందా బావా?''

శేఖర్ వెక్కిరింతగా కనుబొమ్మలు ఎగరేశాడు.

''అడగమంటావా?'' అంటూ శేఖర్ అటు తిరిగేసరికి శారద గాభరా పడింది.

...ని పుణ్యం ఉంటుంది. లేనిపోని తగవులు లేకు!''

శేఖర్ ఇటుతిరిగి చిలిపిగా నవ్వాడు.

''పాసిలే నీ కంత భయమైతే....ఇంగ్లీష్ సినిమాల్లో స్టంట్లనీ ఎక్కువగా ఉంటాయి. భాష రాకపోయినా అందరికీ అర్థమవుతాయి. భలే బాగుంటాయిలే—''

శారద ఒక నిమిషం వూరుకుని అడిగింది.

''నీకు స్టంట్లు నచ్చుతాయా?''

''మజాగా ఉంటాయిలే.....ఒకడిమీద మరొకడు పడి పిపాల్లా దొర్లటం, పీకలు నొక్కుకోటం ఫెడి ఫెడిమని తగల్నివ్వటం, కుస్తీపట్లు......''

...అభినయంతో సహా పోషించగా చెప్పుకుపోతున్న శేఖర్‌ను శారద మధ్యలో అడ్డగించింది.

''అంత సరదా అయితే నువ్వు యుద్ధంలో కెళ్ళాల్సింది!''


శేఖర్ కంగారుగా చూశాడు.


''మరి.....మరి....నేను యుద్ధంలోకివెళ్తే నీకు బాధగా ఉండదూ?'' అనడిగాడు.

శారద సమాధానం ఇవ్వకముందే సినిమా ప్రారంభం అయింది. పాడు సినిమా! అని తిట్టుకున్నాడు శేఖర్. శారద ఏమని జవాబిచ్చేదో?

ఆట మధ్యలో శారద అడిగింది.

33 వ పేజీచూడండి





స్వర్గ ద్వారం : వైకుంఠ ఏకాదశి నాడు యీ వాకిలి గుండా బారులు తీరి భక్తులు పుణ్యార్థ వెళ్తారు !

శ్రీరంగనాథాలయం

ఆకర్షణీయమైన ప్రకృతిదృశ్యాలు, దైవత్వం వెల్లివిరిసే వాతావరణం, భక్తుల రాకపోకలతో విలసిల్లే శ్రీరంగం దక్షిణాదిన వున్న పుణ్యక్షేత్రాలలో ఎన్నదగినది. రామేశ్వరం తరువాత అంతే ప్రాముఖ్యం కల యీ పుణ్యక్షేత్రాన్ని దర్శించేందుకు ఉత్తరాది నుంచి కూడా యాత్రికులు తండోపతండాలుగా వస్తూంటారు.

దక్షిణాదిన, తిరుచురాపల్లి జిల్లాలోనిదే శ్రీరంగం; తిరుచురాపల్లి, మద్రాసుల మధ్యన వున్న రైల్వే మార్గంలో యీ క్షేత్రం విరాజిల్లుతున్నది. తిరుచురాపల్లినుంచి బస్సుమీదగాని, కారుమీదగాని సులభంగా శ్రీరంగం చేరవచ్చును.

చిన్న దీవి

కావేరీ, కొలెరున్ నదుల నడుమున ఉండే చిన్న దీవి శ్రీరంగం. సుందరమైన ఈ పట్టణం నానాటికీ విస్తృతం అవుతూ కొత్త కొత్త అంద చందాలను సంతరించుకొంటున్నది.

యాత్రికుల సంఖ్య కూడా విశేషంగా పెరిగిపోవటం గమనార్హం. తిరుచురాపల్లికి మూడు మైళ్ళ దూరంలో ఉన్న యీ పట్టణానికి దక్షిణం వేపున కావేరి, ఉత్తరం వేపున కొలెరున్ నదీ ఉన్నాయి.

శ్రీరంగనాథుని ఆలయమే శ్రీరంగంలోని ముఖ్యమైన ఆకర్షణ. శ్రీరంగనాథుడు శయనించి ఉండగా, లక్ష్మీదేవి ఆయన చెంత మోకరిల్లి ముకుళిత హస్తాలతో ఆరాధిస్తున్న దృశ్యం భక్తుల హృదయాల్ని స్పందించేలా ఉంటుంది. అక్కడ సుందరంగా తీర్చి దిద్దబడిన బంగారు విమానం వేదాలకు ప్రాతినిధ్యాన్ని వహిస్తున్నదని విజ్ఞుల వివరణ.

ఫొటోలు, వ్యాసం: ఎన్. రామకృష్ణ

వైకుంఠ ఏకాదశికి పెద్ద ఉత్సవాలు!

శ్రీరంగం చూస్తే 'స్వర్గవాకిలి' దాటినంత పుణ్యం!

పుట్టుపూర్వోత్తరాలు

సూర్యవంశానికి చెందిన ఇక్ష్వాకు మహారాజు దీనిని వైకుంఠం నుంచి ఈ లోకానికి తెప్పించినట్లు ఒక కథనం. రామాయణగాథకు నాయకుడైన శ్రీరామచంద్రుడు విభీషణుని భక్తి వాత్సల్యాల పట్ల ముగ్ధుడై ఈ విగ్రహాన్ని బహూకరించారని ఒక ప్రతీతి. రామకార్యం ముగించి లంకకు తిరుగు ప్రయాణమైన విభీషణుడు మార్గమధ్యంలో శ్రీరంగం వద్ద ఈ విగ్రహాన్ని ఉంచారని, అప్పటినుంచే రంగనాథుడు అక్కడ విలసిల్లుతున్నాడని చెపుతారు. అందువల్లనే ఈ విగ్రహం నేటికీ దక్షిణం వైపున—సింహళాన్ని చూస్తున్నట్లే కనుపిస్తుంది.

ప్రాశస్త్యం

పన్నెండు మంది వైష్ణవ అర్చకులు చేసే భగవన్నామ సంకీర్తనలకు ఇక్కడ ఎంతో ప్రాశస్త్యం ఉన్నది. డిసెంబరు నెలలో వచ్చే వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని శ్రీరంగంలో ఎంతో వేడుకగా జరుపుతారు. ఆనాడు శ్రీరంగం దేవాలయ ప్రాకారాల్లో నడిచి అక్కడి 'స్వర్గవాకిలి' గుండా బయటికి వస్తే వైకుంఠాన్నే చూచినంత పుణ్యమని ఒక విశ్వాసం. పది రోజులపాటు జరిగే ఈ ఉత్సవం సందర్భంలో శ్రీరంగనాథుని వివిధమైన అలంకారాలలో చూడవచ్చును.

చరిత్ర

ఇతర పుణ్యక్షేత్రాలకు మల్లే, శ్రీరంగం ఆలయానికి కూడా చరిత్ర ఉన్నది. ఈ స్వామి కూడా కష్టాల ననుభవించినట్లు వింటూ ఉంటాము.

మహమ్మదీయ యుగంలో, ఈ విగ్రహాన్ని తొలగించినట్లు, తిరుపతిలో దాచినట్లు కొన్ని సాక్ష్యాల ద్వారా తెలుస్తున్నది. కాని 1371—72 ప్రాంతాలలో గోపన్న అనే బ్రాహ్మణ సామంత రాజు దీనిని పునఃప్రతిష్ఠించాడట. శ్రీవిల్లిపుత్తూరులోని ఆండాళు, శ్రీరంగనాథుని భక్తవర్గంలో ముఖ్యులట. క్రమేణా, శ్రీరంగనాథుడు 'ఆండాళ్' ను తన గాయకబృందంలోనే చేర్చుకొన్నారట. ఇక్కడ ఆండాళ్ కు, అందువల్లనే, ప్రత్యేకమైన స్థానమున్నది.


ఈనాటి శ్రీరంగం సుదీర్ఘమూ, సువిశాలమూ అయిన ప్రాకారాలను కలిగిఉన్నది. ఇది 800 గజాల వెడల్పూ, 1300 గజాల పొడవునూ కలిగి ఉన్నది. ఇక్కడి చక్కని శిల్పాలు, ప్రాచీన కళా వైదగ్ధ్యాన్ని తెలియచేస్తాయి. వెయ్యి స్తంభాల మండపం జనాన్ని బాగా ఆకర్షిస్తుంది 170 అడుగుల ఎత్తున ఉన్న గోపురాలు కూడా ఆధునికులను ఆశ్చర్యంలో ముంచెత్తివేస్తున్నాయి.

ఇక్కడి విగ్రహాలలో ఒకవైపున ఉన్నవన్నీ 'ధన్వంతరి' కే సమర్పణం చేయటం జరిగింది. తటాకాన్ని 'చంద్రపుష్కరిణి' అంటారు. పార్థసారథి, రామానుజస్వామి గారల విగ్రహాలు కూడా ఇక్కడ ఉన్నాయి.

కంబర్ కు ని వాళులు

తమిళంలో రామాయణాన్ని రచించిన కవి కంబర్ విగ్రహం కూడా ఇక్కడి స్తంభాలలో ఉంది. ఉత్సవాలు, వేడుకలు జరుపుతున్నపుడు కంబర్‌ను ప్రత్యేకమైన శ్రద్ధతో మననం చేసుకోవటం ఇక్కడి సాంప్రదాయం.

ఒకానొక పెద్ద అగ్ని ప్రమాదం కారణంగా శ్రీరంగం ఆలయం కొద్దిగా దెబ్బతిన్నా, నిత్య కార్యక్రమాలు మాత్రం నిర్విఘ్నంగానే కొనసాగుతున్నాయి. ఆలయాన్ని పునరుద్ధరించి, లక్షలాది భక్తుల సమక్షంలో సంప్రోక్షణం చేయటం కూడా జరిగింది. ★



శ్రీరంగంలోని వెయ్యి మండపాలలో ఒక దానిపై కనిపించే శిల్పవైభవం.

[illegible]
అతని జీవితం సరి. జట్లయ్యకు తెలుసు తన భార్య గురించి. పై వాళ్ళు చేసే విమర్శలు విన్నాడతను. కాని లక్ష్య పెట్టలేదు. ఏదో విధంగా సమాధాన పడి వూరుకుందామనుకున్నా, సర్దుకు పోదామను కున్నా వూరుకోనీయదు సంఘం. అంగబలం ఆర్థిక స్థోమతు గల వారు ఎంతటి నీచకార్యాలు చేస్తున్నా సంఘంవారి జోలికి పోదు. జట్లయ్యకు భగవత్సృష్టిలోని వైచిత్రి అర్థం కాలేదు. జట్లయ్యకు తెలుసు, తన భార్య తనతో తృప్తి పడటంలేదని తన భార్య లాంటి వారు ఇంకా సంఘంలో ఉన్నప్పటికీ, తన కుటుంబం, తన భార్య మాత్రమే ఎందుకు నోటికు వస్తున్నారో తన కర్థం కాదు. అలాంటి చెప్పేవారు తన కంట గడుతున్నందుకు కోపం వచ్చినా, సంఘాన్ని ఎదిరించ గల శక్తి సామర్థ్యాలు తనకు లేవు అందుకే ఎటు వంటి విమర్శలున్నా, తను బంగారమ్మతో కాపురం చేస్తున్నాడు. ఆమెకు కావలసినవన్నీ కొనిపెడు తున్నాడు అటొక అనిర్వచనీయమైన తృప్తి [illegible] దతనికి.

వలపు తలపు

15 వ పేజీ తరువాయి

అతనలా గత జీవితంలోని ఘట్టాలను నెమరు వేసుకుంటుండగనే, అతను భయపడ్డ మలుపు పెండిని దాటి పోవడం, దాని చెరువు గట్టు చేరు కొనడం జరిగి పోయాయి. ఆ గట్టు చేరుకోగానే తన వూరంతా కన్పిస్తుంది. బాగా చీకటి పడి పోయింది. నక్షత్ర భూషితమైన ఆకాశం ఒంటరిగా ఆ గట్టు వెంబడి నడుస్తున్న జట్లయ్యను ఒడ లంతా కళ్ళు చేసుకొని చూస్తున్నట్లుంది. దూరాన్న మిణుకు మిణుకు మంటూ దీపాలు కన్పిస్తున్నాయి. వూరు సమీపిస్తున్న కొద్దీ అతనిలో ఏదో తెలి యని ఉత్సాహం పొంగుకొస్తుంది. తను కొన్న కోకను చూసి బంగారమ్మ ఏమంటుందో ? ఆ వలపు తలపు అతనికి సిగ్గును కలుగ జేసింది. చితంబరంగారి భార్య చిన్నమ్మడు, విధవ మరదలు పెదబుల్లి ఏమని హాస్య మాడుతారో ! సిగ్గు దొంతరలు కమ్ము కొచ్చాయి. ఆ మందస్మిత వదనంతోనే

[illegible]

దాటి తిన్నగా తులసికోటకు దగ్గరగా నున్న అరుగున చేరడం జరిగాయి. అలవాటు ప్రకారం, చిన్న మ్మడు గాని, చితంబరం గారు గాని అతని పలకరించ లేదు. అంతా ఉదాసీనంగా ఉన్నారు. అతనిలోని ఉత్సాహం, ముఖంలోని నవ్వు మాయమయ్యాయి.

"ఏం అప్పా ! బావగారు అలా ఉన్నారు ? ఒళ్ళు బాగు లేదేంటి ?"

"ఏం లేదురా ! నువ్వు ఈ రాత్రికి కూడిక్కడే తిని పడుకో !"

జట్లయ్యకది వింతగా తోచింది. తను విజయ నగరం సంత నుండి వచ్చినాడు చిన్నమ్మడు కూడే దైనా ఇస్తే అది ఇంటికి తీసుకు పోయి తినడం అలవాటు. అలాంటి నినాడు ఎలా చిన్నమ్మడు అనడం అతనికి ఆశ్చర్యాన్ని కలుగ జేసింది. అప్రయ త్నంగా తను కొన్న బంగారాన్ని, తదితర సామానూ లని అప్పగించాడు అలవాటు ప్రకారం. తనకు వాళ్ళ ప్రవర్తన, ఆ నిశ్శబ్దం భరించరానిదిగా తోచాయి. చితంబరంగారు, చిన్నమ్మడు దేనికో బాధ పడుతున్నట్లుగా తోచింది. వాళ్ళను అడిగి ప్రయోజనం లేదు. తనకు ఏం జరిగిందో తెలియా లంటే చితంబరం గారి విధవ మరదలు పెదబుల్లే శరణ్యం. ఆ ప్రక్కనే చితంబరం గారికి కన్పించ కుండా ఓ మూల కూర్చొన్న ఆమెను సమీపించి అడిగాడు.

"అప్పా !.... ఏంటలా కూకున్నారు బావగారు.. పెద్దప్పాను.. ?"


జట్లయ్య ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పకుండా

"ఒరే జట్లయ్యన్నా! ఆ దెష్టది పోతేపోయింది.. ఇంకో దాన్ని కట్టుకుందువుగాని. దానికి ఉండి అనుభవించడానికి యోగం లేదు. పోగాలం దాపు రించి పోయింది... దరిద్రపుది..."

జట్లయ్యకు అర్థమయింది చేతిలోని లక్కు వచ్చని కోక అప్రయత్నంగా జారి పడిపోయింది. ఇంక పెదబుల్లేదో చెబుతున్నా వినకుండా.. ఆ డాబా మెట్లు దిగి వీధిలోకి వచ్చేసాడు.. అతన్ని ఆపడానికి చితంబరంగారు గాని, చిన్నమ్మడు గాని.. ఏం ప్రయత్నం చేయలేదు. జట్లయ్యకు గుర్తు కొచ్చింది... తను సంత నుండి వూరు చేరుకోగానే తన్ను గుర్తుపట్టిన వారు గుసగుసలు ఎందుకు ప్రారంభించారో ! అప్రయత్నంగా.... అతని భావాలు.... బైటకు రాలేక.... కన్నీరుగా మారి పోయాయి. ఇంటికి పోతున్నప్పుడు త్రోవలో అరుగు మీద వ్యాసపీఠం మీద భగవద్గీత నుంచి, హరికేన్ లాంతరు వెలుతురులో, గీతను చదువు కుంటున్న వెంకట నరసింహం పంతులుగారు కన్పిం చారు. ఆయన బిగ్గరగా చదువుతున్న, శ్లోకం వినిపిం చింది.

శ్లో: నమాం కర్మాణి లిమ్పన్తి నమే కర్మ ఫలే స్పృహా।
ఇతిమాం యో భిజానాతి కర్మభిర్న సబ ద్ధ్యతే॥

జట్లయ్యకు చదువురాదు. సంస్కృతం అసలే రాదు. అయినా ఆ శ్లోకం అతని కర్థమయి నట్లయింది... ఆ చీకటిలో ఇంటివైపు సాగి పోయాడు. ★



చికిత్సల అవధులు - 3

డేవిడ్ ఎట్రిక్

పుట్టకురుపు:

"క్యాన్సర్‌కి చికిత్స కనిపెట్టగలననే ధైర్యం లేకపోతే ఈ ఉద్యోగంలో చేరేవాడినే కాను!" అంటాడు ఒక ప్రఖ్యాత వైద్య శాస్త్రజ్ఞుడు. నేటి నాగరిక ప్రపంచంలో నూటికి పదహారు మందికి వచ్చే వ్యాధి పరిశోధనలలో నిమగ్నులయిపోయిన అనేక వైద్యులలో ఈయన ఒకడు.

పుట్టకురుపుకి సంబంధించిన సమాచారం చాలా మట్టుకు శాస్త్రానికి తెలిసినదే. కాని చనిపోయే వారి సంఖ్య మాత్రం తగ్గటంలేదు. ఎందుకని? ఇంత తెలిసినా ఇంకా తెలుసుకొనవలసింది చాలా ఉంది కాబట్టి!

ఇంగ్లండ్, వేల్సులలో మాత్రం సంవత్సరానికి లక్ష మందిపైగా క్యాన్సర్‌వల్ల మరణిస్తారు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో మాత్రం సాలుకి 12,000 మంది చనిపోతారు.

భయంకరమయిన దేమిటంటే, ఈ సంఖ్యలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఇంకా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

కష్టపడి సేకరించిన వివరాలు చాలా చిత్రమయిన విషయాలు తెలుపుతాయి. ఉదాహరణకి, క్యాన్సర్ స్త్రీలలోకన్నా పురుషులలోనే అధికంగా ఉంటుంది; ఇంకా, ఇది మధ్య వయస్కులలోనూ, వృద్ధులలోనూ ఎక్కువగా ఉంటుంది.

క్యాన్సర్ భయంకరమయిన వ్యాధి అని అందరూ అనుకుంటారు. ఈ భయంతోనే ముంచుకు వచ్చేదాకా డాక్టరు దగ్గరికి వెళ్ళేందుకు కూడా సంకోచిస్తారు. ఇది చాలా విషాదకరం అంటారు వైద్యులు. ఇంతదాకా క్యాన్సర్ పరిశోధనలవల్ల వ్యాధి కారణాలు, వాటి నిర్మూలన స్పష్టంగా తెలియకపోయినా, రోగం వచ్చిన కొత్తలో తగిన చికిత్స గనుక ప్రారంభిస్తే ప్రాణం దక్కవచ్చు.

"ప్రారంభంలోనే వైద్యుల సలహా పొందితే, ఇంకా ఎంతో చెయ్యగలుగుతాము. కాని, చాలా మంది తమకి ఏ వ్యాధి లక్షణం కనిపించినా ఇక బ్రతికే ఆశ లేదనుకుని నిస్పృహకి లోనవుతారు. ఇటువంటి నిరాశకి గురి అవరాదు. వెంటనే ముందుకి వచ్చి తమ డాక్టర్ని చూడాలి. అవసరం-అయితే మంచి నిపుణుల సలహా దొరుకుతుందికదా!

"క్యాన్సర్ వచ్చినంత మాత్రాన చావు తప్పదు అనుకోరాదు!"

ఇవి ఒక సుప్రసిద్ధ పరిశోధకుడు నాతో అన్న మాటలు.

క్యాన్సర్ పరిశోధన చేసేవారికి అనవసరంగా ఆశని కల్పించే మాటలు చెప్పే అలవాటు లేదనే చెప్పాలి. అయితే, ఆరంభ దశలలోనే చికిత్స మొదలుపెడితే కలిగే గుణం మంచిదేనని లెక్కలు చెబుతున్నాయి.

అమెరికాలోని 'మేయోక్లినిక్'లో రొమ్ములో వచ్చిన క్యాన్సర్, రోగులని తక్కిన చోట్లకి పెరగనంతకాలం, నూటికి 64 శాతం నయం చేస్తారు. దేహంలో తక్కిన భాగాలకి కూడా వచ్చిందా నూటికి 20 మందికన్నా నయం అయి బయట పడరు.

ఇంగ్లండులోనూ ఇదే ధోరణి. పైన చెప్పిన 64, 20 ల బదులు 60, 35 అంకెలు ఊహించాలి.

గర్భకోశంలోనూ, వక్షస్థలంలోనూ స్త్రీలకి క్యాన్సర్ అధికంగా వస్తుంది. మొదట్లోనే చికిత్స ప్రారంభిస్తే నూటికి 50 మంది జీవిస్తారు. ఆలస్యం చేస్తే బ్రతికే అవకాశం 25 శాతం మించి ఉండదు.

డాక్టరు సలహా ఎప్పుడుకోరాలి?

మీకు అర్థంకాని వ్యాధి లక్షణం ఏది గమనించినా సరే, వెంటనే వైద్యుల సలహా పొందాలి. ఏదయినా నొప్పి, వాపుడు వగైరాలు ఉంటే జాగ్రత్త పడటం మంచిది. క్యాన్సర్ ఉన్నా లేకపోయినా ముందు జాగ్రత్త అవసరం!

క్యాన్సర్ అంటే ఏమిటి?

శరీరంలోని జీవకణాలు చెడిపోతేనే క్యాన్సర్ వస్తుంది. ప్రతి కణానికీ రెండుగా విభజించుకో గలిగే శక్తి ఉంటుంది. ఈ విభజన సక్రమంగాకాక అతిగా జరిగిపోతే క్యాన్సర్ వచ్చిందంటారు. ఇలా విపరీతంగా విభజించుకునిపోయే కణాలు పక్కనే ఉన్నవాటికి హాని కలిగిస్తాయి. 'లింఫ్' (ఒక ద్రవం) నాళాలని భేదించి, ఆ నాళాల లోపల చెడు పదార్థాలు చేరుకునేట్లు చేస్తాయి. రక్తనాళాలకీ ఇదేగతి పట్టవచ్చు.

సాధారణంగా క్యాన్సర్ ఎక్కడ వస్తుంది?

క్యాన్సర్ వ్యాధి శరీరంలో ఏ భాగంలోనయినా రావచ్చు. ఒక్కొక్కచోట ఒక్కొక్కరకం చికిత్స అవసరం.

క్యాన్సర్ వ్యాధి పెరగటానికి ఎంతకాలం పడుతుంది?

మనిషికి ఒక విధంగా ఉంటుంది. కొందరికి శరీరమంతా కొన్ని వారాలలో వచ్చివెయ్యవచ్చు. కొందరికి సంవత్సరాలు పట్టినా పట్టవచ్చు. ఈ వ్యత్యాసాలకి కారణాలు ఏవో తెలియవు.

చికిత్స అంటే ఏమిటి?

చికిత్స ముఖ్యంగా శస్త్ర చికిత్స! వక్షస్థలంలో క్యాన్సర్‌వస్తే 'పిట్యూటరీ గ్లాండ్' లేక 'ఎడ్రినల్ గ్లాండ్'లని తీసివెయ్యాలి. అందుకనే, ఏదయినా అనుమానాస్పదమయిన వాపుడు కనిపించగానే తగిన చర్య తీసుకోవాలి.

శస్త్రచికిత్సకాక '**రేడియేషన్ తెరాపి**' కూడా ఉంది. రేడియో ధార్మికశక్తికల వస్తువుల కిరణ ప్రసారాలు క్యాన్సర్ కణాల పెరుగుదలని అరికట్ట గలవు.

మందులు:—వీటితోనూ క్యాన్సర్ చికిత్స ప్రయత్నాలు జరుగుతున్నాయి.

హార్మోన్ పద్ధతి:—దేహంలోకి కొన్ని హార్మోన్‌లు ఎక్కించి క్యాన్సర్‌ని తగ్గించవచ్చుట.

క్యాన్సర్‌కి కారణాలు

"వీటికోసమే ఇంత ఆత్రంగా వెదుకుతున్నాము! నిజం ఇంకా బయట పడలేదు. కాని శరీరం పై భాగాలలోవచ్చే పుట్టకురుపు వ్యాధి రకాలకీ కొన్ని పరిస్థితులకీ సంబంధం ఉందని ఊహించగలుగుతున్నాము. పారిశ్రామిక వాతావరణంలో ఈ అనుమానాలకి రుజువులు దొరుకుతున్నాయి.

"కాని, నిజం ఇంకా బయటపడలేదనే చెప్పాలి!" అన్నాడు ఒక నిపుణుడు.

జరుగుతున్న పరిశోధనలు ఏమిటి?

జీవకణ విభజనలో చాలా రహస్యాలు దాగి ఉంటాయి. ఎలక్ట్రాన్ మైక్రాస్కోపుతో వీటిని భేదించటానికి ప్రయత్నిస్తున్నారు శాస్త్రజ్ఞులు.

రసాయన ద్రవ్యాల ప్రభావాలని కూడా అనుసరిస్తున్నారు.

వైరస్‌లు (బాక్టీరియా లేక సూక్ష్మ క్రిముల కన్నా చిన్న రోగ కారణాలు) క్యాన్సర్ రప్పిస్తాయనే సిద్ధాంతం ఒకటి ఉంది. మొదటి ప్రపంచయుద్ధం ముందే ఒకరు తాము కోడిపిల్లలలో క్యాన్సర్ రప్పించే 'వైరస్'ని వేరుచెయ్యగలిగా మన్నారు; కాని, శాస్త్రజ్ఞులు ఈ విషయం చాలాకాలం దాకా నమ్మలేదు. తర్వాత, తర్వాత ఈ వైరస్ ఉండటం ఉందని అంగీకరించినా ఇతర వైరస్ దినుసుల తనిఖీ ప్రయత్నాలు జరగలేదు.

సుమారు 30 సంవత్సరాలక్రితం ఒక అమెరికన్ శాస్త్రజ్ఞుడు కొన్ని ఎలుకల మీద పరిశోధనలు జరిపాడు. తల్లిపాలలో ఒక వైరస్ పిల్లలని చేరి వారిలో క్యాన్సర్ పుట్టిస్తోందనే అనుమానానికి కొన్ని ఆధారాలు ఉన్నట్లు వెల్లడించాడు.

ఇక 5, 6 సంవత్సరాల క్రితం ఒక పరిశోధకుడు 'లుకేమియా' (నెత్తురు విరుగుడు) వచ్చిన ఎలుకలతో ఒక రకం ద్రావకం తయారుచేసి ఇతర జంతువులకి ఇంజక్షన్‌లుగా ఇచ్చాడు. ఈ జంతువులలో వ్రణాలు ఏర్పడ్డాయి.

క్యాన్సర్ పరిశోధన కర్చుతో కూడిన పని. (ప్రపంచంలో దీనిమీద ఏటా 50 కోట్ల రూపా

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్‌ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4″ × 2″, 4″ × 4″ చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి. సం॥

చికిత్సల అవధులు

యాలోప్తిగా సెలవు అవుతుందని అంచనా.) అయినప్పటికీ ఇంకా కావాలింటూనే ఉంటారు శాస్త్రజ్ఞులు!

"రష్యాలో తప్ప తక్కిన దేశాలన్నిటిలోనూ తగినంత శ్రద్ధ చూపటంలేదనిపిస్తుంది" అన్నాడు, ఒక పరిశోధకుడు నాతో. "వాళ్లనిచూసి నేర్చుకోవాలి.

"కావలసినంతమంది పరిశోధకులు ఎందుకు దొరకరు? ఏమో! జీతాలు తగినంతగా ఇవ్వటం లేదనటానికి వీల్లేదు. అసలు మన విద్యాభ్యాస విధానంలోనే లోపం ఉందా?

"కాన్సర్‌నిమించిన వైద్య సమస్య లేదు. దాని విషయంలో మరింత శ్రద్ధ అవసరం" అన్నాడు మరొక పరిశోధకుడు. రోగ స్వభావం ఎంత తెలిస్తే చికిత్స అంత పురోగమించినట్లే భావించాలి.

అయిదు సంవత్సరాలు ఆగితేచాలు

ఒక ముఖ్యమయిన విషయం—కాన్సర్ ప్రారంభదశలో కనిపెట్టి, చికిత్సచేసి తగ్గించినా మళ్లీ రాదనే హామీలేదు. 5 సంవత్సరాలపాటు మళ్లీ కిడసూపకుండా ఉంటే చాలు, అనుకుంటారు వైద్యులు.

వక్షస్థలంలో వచ్చే కాన్సర్‌ని కనిపెట్టేందుకు 'ఇన్‌ఫ్రారెడ్' కిరణాలువాడే కెమెరా ఒకటి నిర్మించారు. ఈ కెమెరా మనుష్యుల దేహంనుంచి వెలువడే వేడిని కొలుస్తుంది. చర్మంక్రింద చెడిపోయిన భాగం ఏదయినా ఉంటే అక్కడ వేడి ప్రసారం ఎక్కువగా ఉంటుందన్నమాట. ఈ కెమెరా 4—5 నిముషాలలో 'ఫోటో' తీసేస్తుంది. ఇంకా వేగంగా పనిచేసే కెమెరా నిర్మాణాల పరిశోధనలు జరుగుతున్నాయి.

ఇది చాలా ముఖ్యమయిన విషయం. వక్షస్థలంలో కాన్సర్ ఉన్నదీ లేనిదీ నిముషాలలో తెలుసుకోవచ్చు. 'రోగి' మనస్సులో అనుమానం వెంటనే తీరిపోతుంది.

గర్భాశయంలో కాన్సర్ కనిపెట్టటం తేలిక కాదు. ముదిరితేనేగాని తెలియకపోవచ్చు. అందుకని కొన్ని కుటుంబ నియంత్రణ కేంద్రాలలో స్త్రీలందరినీ ఈ రకం కాన్సర్‌కోసం పరీక్షిస్తున్నారు.

ముందు రాబోయే కాలంలో పరిశోధకులు ఏదయినా గొప్ప విశేషం కనిపెడ్తారా?

"ఏదీ గట్టిగా చెప్పలేకుండా ఉన్నాము! నిరాశ పనికిరాదు, అత్యాశ పనికిరాదు! పరిశోధన ఇంకా జరగాలి, అంతే! వచ్చేవారం ఏదయినా కనిపెట్టేసినా కనిపెట్టి వెయ్యగలం. లేదా 50 ఏళ్లు పట్టవచ్చు.

"పెన్సిలిన్ ఎలా వచ్చింది? క్షయ చికిత్స అమాంతం కనిపెట్టామా లేదా?

"ఏరోజు ఏమి జరుగనున్నదో ఏమి చెప్పగలం?" ఇదీ పరిశోధకుల ధోరణి. ☆

అయిదు రెళ్లు

27 వ పేజీ తరువాయి

"ఆ మనిషి ఏం అంటున్నది బావా?.... నాకేం అర్థం కావటంలేదు......" అంది చేత్తో తెరకేసి చూపించి.

ఏం అంటున్నదో వాడవ! వెధవ ఇంగ్లీష్! మూతి ముందుకుపెట్టి 'ష్', 'ష్' అనటంతప్ప ఇంకేం తెలిదు! ఒక ముక్క అర్థమైతె రెండోది 'ష్ష్' అంటూ వినపడుతుంది. దానర్థం ఏమిటో ఎవడికి తెలుస్తుంది?......శారదకు ఏదో ఒక జవాబు చెప్పకపోతే ఎలా?

"వాడిని రేపు వాళ్ళింటికి రమ్మని పిలుస్తున్న దిలే—"

శేఖర్ ఇలా చెప్పాడో, లేదో తెరమీద అమ్మాయి, అబ్బాయి కొట్టుకున్నంత పని చేశారు.

శారద శేఖర్‌కేసి తీక్షణంగా చూసింది.

"నీకు నాపాటి కూడా తెలిసినట్టులేదు. వాడిని చూస్తేనే మండిపడుతున్నదికాని వాడి నెందుకు రమ్మంటుంది?......ఇంగ్లీష్ చదువుకున్నావు. ఏం లాభం?"

శేఖర్‌కు తలతీసేసినట్టనిపించింది.

"అది కాదే శారా! సినిమా ఇంగ్లీష్ వేరేగా ఉంటుంది!"

శారద కళ్ళు పెద్దవిచేసి చూసింది. 'ఏమిటి?' అన్నట్టు. శేఖర్ గాభరాగా అన్నాడు.

"అదే......ఇదీ....తెలుగులో పుస్తకాల్లో భాష, మాట్లాడు కునే భాష అని లేవూ? అలాగే......"

"మరి తెలుగులో సినిమా భాష లేదుగా? ఇంగ్లీష్‌లో ఎందుకున్నది?" అంటూ నిలవేసింది శారద.

శేఖర్‌కు ఆపద్బాంధవుడిలా అడ్డుకున్నాడు పక్కన కూర్చున్న పల్లెటూరి బైతు. భుజం మీద బరువుగా, బలమైన చెయ్యి పడేసరికి శేఖర్ ఉలిక్కిపడి అటు తిరిగాడు. బైతు ఇకిలించాడు.

"నాకు తెలిక అడుగుతానుకాని బాబూ! ఆ తెరమీదపడే ఆడమనిషి ఇంతకీ ఎవడి పెళ్లాం బాబూ? ఆడిమీదా పడిపోద్ది, ఈడిమీదా పడిపోద్ది.....అదుగో చూడు బాబూ! పంకలమీదికి గౌనేసుకుంది ఆ మనిషి నాకేం బాబూ!" అనడి గాడు గట్టిగా.

ముందు వరసల్లోని వాళ్ళు కోపంగా వెనక్కి తిరిగి చూశారు సినిమా వినపడకుండా పోయి నందుకు.

చేతిలో రుమాలు మూతి ముందుకు రాక ముందే శేఖర్‌కు నవ్వు ముంచుకొచ్చింది. నవ్వు తూనే తెరకేసి తేపారా చూశాడు. హీరోయిన్ చాలా రోజులకి తండ్రిని, అన్నని కలుసుకున్నది. తండ్రీ, అన్న ఒకరి తర్వాత ఒకరు గట్టిగా కౌగ లించుకుని, వదలకుండా ముద్దులు కురిపిస్తున్నారు.

"ఏటి బాబూ! మాటాడకుండా నవ్వేసూరు కుంటావ్?"

ఏదో ఒక జవాబు చెప్పకపోతే ఊరుకునే రకం కాదు!

"ఆ అమ్మాయికి ఇంకా పెళ్లి కాలేదు....." అని చెప్పాడు శేఖర్. పాపం! అతనికి కథ బొత్తిగా అర్థం కానందుకు జాలేసింది.

బైతు లటూలని కుర్చీలోనుంచి లేచి పీద కప్పుకున్న కండువా గట్టిగా దులుపుతూ, "గుడి సేటిదేటిబాబూ? ఛస్! ఇంగ్లీష్ సినిమాలు బెమ్మాండంగా ఉంటాయంటే నిజమే అనుకున్నాను..... ఈ బూతులు సూపెట్టటానికి నా దగ్గర రూపాయి లాగాడు!" అంటూ పెద్ద గొంతుకతో తిట్టుకుంటూ వెళ్ళిపోయాడు.

తెరమీది దృశ్యాలు చూడలేక తలదించుకుంది శారద.

"మనం కూడా పోదాం రా బావా! ఏం ఇంగ్లీష్ సినిమాలు! పచ్చిబూతులు!......ఇంగ్లీష్‌వాళ్ళకి నీతి నిజాయితీ నా మొహం!......నీతో రావటం నాదే బుద్ధి తక్కువ!" అని సన్నగా గొణిగింది.

శేఖర్ శారదను చేతులతో వారించాడు.

"అమ్మమ్మ! ఎంత మాటన్నావ్? ఇంగ్లీష్ వాళ్ళ నీతి ఈమధ్య ప్రపంచ ప్రఖ్యాతి పొందిలేదు? ఒక మంత్రి ఎవరితోనో తిరిగాడట. అందుకని ఆ మంత్రి పదవిలోనుంచి తప్పుకున్నా కేవలం 'నీతి' అనే మాటకోసం ఇంగ్లీష్‌వాళ్ళు పిలకా పిలకా పట్టుకుని పోట్లాడుకున్నారు."

శారద పకాలుమంది. శేఖర్ తెల్లబోయాడు.

"ఇంగ్లీష్‌వాళ్ళు పిలకలు పెట్టుకోవటం ఎప్పటి నించి?" శేఖర్ తేలికపడి నవ్వాడు.

"అదే! హేటు హేటు పెట్టుకుని హాట్ హాట్‌గా...వాట్ నాట్?"

శేఖర్ శారద వెనకాతలే పరిగెత్తాడు. సినిమా హాలు మరుగయ్యాక "నీతో ఇంకెప్పుడూ ఛస్తే ఇంగ్లీష్ సినిమాకు రాను!" అంది శారద దూకుడుగా.

శేఖర్ గుండె నిమురుకున్నాడు.

"అమ్మయ్య! తెలుగు సినిమాలైనా వస్తావు కదా!" శారద మాట్లాడలేదు.

"నా కిష్టమైనప్పుడు అమ్మకు శారదంటే ఎందు కిష్టం ఉండదూ?" అనుకున్నాడు శేఖర్ మనస్సులో.

* * *

మరో రెండు రోజుల తర్వాత శేఖర్ తన మనస్సు మార్చుకోవలసి వచ్చింది. లేకపోతే తన కోసం విక్షేపంలాంటి శారద ప్రాణాలు గాలిలో కలసిపోతాయి.....రామన్న శారదను ఖూనీచేసి పారేస్తాడు. అలా అని వాడి దగ్గర్నించి ఉత్తరం వచ్చింది.

మళ్ళా ఒకసారి జేబులోనుంచి ఉత్తరంతీసి చదువుకున్నాడు శేఖర్.

"ఖబడ్దార్!

నీ కిది నా హెచ్చరిక. నువ్వు మళ్ళా నా మరదలితో కలిసి కంటబడ్డావా మీ ఇద్దరి ప్రాణాలు దక్కవు. నీ కళ్ళముందు నా మరదల్ని ఖూనీ చేసి తర్వాత నీ పని పడతా. జాగ్రత్త! నా మరదలు బ్రతకాలని ఉంటే ఆవిడతో నీ పెళ్ళిమాట అనుకోకు.......

.........."

శేఖర్ ఉత్తరంమీది ముద్ర కేసి పరిశీలనగా చూశాడు. రామన్నకు తనమీద ఎంత కసి! ఇంతకీ రామన్న ఏ ఊళ్ళో ఉన్నాడో?

ఎప్పు డొచ్చిందోకాని శారద శేఖర్‌కు వాస్త

మారిన తర్వాత స్వార్థాన్ని కనుకున్న కార్పిన
ఉంది.

"ఏమిటి బావా? అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?"

శేఖర్ దిగులుగా శారదకేసి చూశాడు.

"రామన్న ఉత్తరం రాశాడు...."

"రామన్నెవరు? మీ స్నేహితుడా?"

శేఖర్ చూపు జారినందుకు నాలిక కరుచుకున్నాడు.

ఏమీ తెలియని శారదకు తను ఆశలు కల్పించాడు. ఇప్పుడు ఆ ఆశలను త్రుంచివేస్తే సుకుమారి శారద భరించగలదా? మగవాడికి ఆడదానికన్నా గుండె నిబ్బరం ఎక్కువ. అలాంటిది తనకే కాళ్ళూ చేతులూ ఆడటంలేదు. రామన్న సంగతి చెప్పి శారద నెందుకు బాధ పెట్టడం?

శేఖర్ మాట్లాడకుండా లేచి లోపలకు వెళ్ళాడు. కళ హెచ్చరించకపోతే కళకు ఢీ కొట్టేవాడే!

"అదేమిటి బావా! అంత పరాకుగా వెడుతున్నావ్?"

శేఖర్ శూన్యంగా కళ కళ్ళల్లోకి చూశాడు. కళకు గుండెల్లో దేవినట్టయింది. బావ తన కోసం త్యాగం చేయటంలేదుకదా అనుకున్నది బాధగా..... విన్నలేదాకా ముక్కూ ముఖం తెలియని సుధాకర్‌మీద తన కెందుకో ఈ మమకారం? కనీసం సుధాకర్ తనను పెళ్ళి చేసుకుంటాడనే ఆశ కూడా లేదు. తనని చేసుకోవాలనిఉంటే నాన్నకా సంగతి చెప్పేవాడేగా? విధివ్రాత కాకపోతే తన జీవితంలో సుధాకర్ ఎందుకు తారసపడాలి? తారసపడినంతమాత్రాన హృదయాన్ని అర్పించుకోమని ఎవరు చెప్పారు? బావతో తనకు పెళ్ళి కాకుండా ఉంటే సుధాకర్ తనవాడు కాగలడని మనస్సులో ఓ సూదిమొనంత కించిత్తు ఆశ....తన భవిష్యత్తు బావ చేతిలో ఉంది.

తప్పుకుని వెళ్ళబోతున్న శేఖర్‌తో "బావా! నాకు నీ సాయం కావాలి!" అనడిగింది కళ ప్రాధేయపడుతున్న ధోరణిలో.

శేఖర్ ఆశ్చర్యపోయాడు. తను చేయగల సహాయం ఏమై ఉంటుందా అని.

"నా చేతిలోఉన్న సాయమైతే తప్పకుండా చేస్తానుకళా! ఇంతకీ ఏమిటది?"

కళ పమిట చెంగు వేలి వేలికి చుట్టుకుంటూ క్రిందికి చూస్తూ అన్నది.

"నాన్నగారికి నువ్వు ఉత్తరం రాయకూడదూ?"

"ఎందుకు రాయకూడదు?" అన్నాడు శేఖర్ అయోమయంగా.

కళ గొంతుక తగ్గించి మెల్లిగా వినీ వినబడనట్టు అంది.

"అదే.....నీకు నన్ను పెళ్ళి చేసుకోవటం ఇష్టం లేదని....."

శేఖర్ నిట్టూర్చాడు. పెళ్ళిమాట ఎత్తితే మనస్సు కలుక్కుమంటున్నది. కళను చేసుకోవటం ఇష్టంలేదు. శారదను చేసుకోవాలన్నా చేసుకోలేడు......

శేఖర్ జాగ్రదావస్థలోకి వచ్చి "నువ్వు ఎలా చెబితే అలాగే రాస్తాను. లేదా నువ్వు రాసి అడుగున సంతకం పెట్టమంటే పెడతాను....... కాయితం, కలం తీసుకునిరానా?" అంటూ బల్ల దగ్గరకు వెళ్ళబోయాడు.

కళ వారించింది.

అయిదు రేళ్ళు

"ఆ ఒక్క ముక్కా చాలు బావా! నువ్వే రాసి పడెయ్యి....." అంటూ అక్కడనించి కదిలి వెళ్ళిపోయింది.

10

సాయంత్రం అయిదున్నర గంటలవేళ సారంగ తువ్వాలుతో తడి ముఖాన్ని తుడుచుకుంటూ బాత్‌రూంలోనుంచి ఇవతల కొచ్చాడు.

ఖరహరప్రియ కలకలలాడుతూ ఎదురొచ్చింది .... లేతాకు పచ్చ నైలాన్ చీర, ముదురాకు పచ్చ నూలు జాకెట్టు, చేతికి ఆకుపచ్చని గాజులు— రామచిలుకలా కనిపించింది.

"నువ్వు అన్నీ ఇంతేనా అన్నయ్యా? అన్నీ నాకు తెలీకుండా దాచిపెడతావ్?" అంటూ ఆనందాతిశయంతో అడిగింది ప్రియ.

తువ్వాలు స్టాండు మీద పడేస్తూ సారంగ అయోమయంగా చూశాడు.

ప్రియ మూతి వంకర్లు తిప్పింది. తెచ్చిపెట్టుకున్న కోపంతో ముఖం మరో వైపుకి పెట్టింది. సారంగ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా తనగది వేపుకు వెళ్తున్నాడు. ప్రియ సారంగను వెళ్ళనివ్వలేదు. గభాలున వెనక్కి తిరిగి దారి కడ్డంగా నించుంది.

"అడ్డంలేవే బేబీ!"

ప్రియకీసారి నిజంగానే కోపం వచ్చింది. అయితే ఏం చేయటం? అన్నయ్యకు చెబితేనే గాని ఏదీ అర్థంకాదు.

"నా జడ చూడన్నయ్యా! బాగుండలేదూ?" అంది ప్రియ కదలకుండా నిలబడుతూ.

ప్రియ జడకేసి చూసేసరికి సారంగకు మతిపోయింది. భుజాలు దాటిని ప్రియ జడ మోకాలు వరకు ఎదిగి కూర్చున్నది! నల్లగా, పల్లగా పిరుదులు దాటి వ్రేలాడుతున్న త్రాచుపాములాంటి జడ!

ప్రియ గిర్రున ఇటు తిరిగింది.

"ఎంత బాగుందన్నయ్యా సవరం! నాకు చెప్పకుండా డ్రాయరులో దాచిపెడితే నేను కనుక్కోలేననుకున్నావేమిటి?" అంది గారాలు గుడుస్తూ.

సారంగ ముఖాన కత్తివాటుకు నెత్తురుచుక్కలేదు.

జడ మారదు వేసుకున్న మారిపోతూ ప్రియ
"ఏరా అన్నయ్యా! మాట్లాడకుండా అలా శిల్లం కొట్టిన రాయిలా నిలబడతావేం?" అంది.

సారంగ కాస్త ధైర్యం తెచ్చుకుని ప్రియకు దగ్గరగా వెళ్ళాడు.

"అది బేబీ .... అది .... నా ఫ్రెండ్‌ది!"

ప్రియ నవ్వింది.

"బాల్లే అన్నయ్యా నీ జోక్! మీ ఫ్రెండే సవరాలు వేసుకుంటాడా?"

"వాళ్ళ చెల్లెలు కోసం తెమ్మంటే ...."

ప్రియ నిర్లక్ష్యంగా తల తిప్పింది.

"ఆ అమ్మాయికి మరొకటి కొనివ్వచ్చులే...." అంటూ వీధిలోకి నడిచింది.

గేటు తలుపు తీసుకుని వెళ్తున్న చెల్లెల్ని చూసి సారంగకు నోట మాట రాలేదు!

ప్రియ హుషారుగా నడిచి వెళ్తున్నది....

ఇలాంటి సవరం కోసం తను ఎన్నాళ్ళనించో తపిస్తున్నది! ఏడిపించటానికి కాకపోతే తనకోసం తెచ్చి ఎవరో స్నేహితుని చెల్లికి తెచ్చాడట! అన్నయ్యను ఉలా కాదు, పిలుచుకుని గట్టిగా ఏడిపించాలి!


ప్రియ రీడింగ్‌రూం దరిదాపుల్లోకి వచ్చింది. రోడ్డు కార్లు, రిక్షాలు, సైకిళ్ళు, బళ్ళతో సందులేకుండా ఉంది. రోడ్డుమీద మనుష్యులు సందడిగా తిరుగుతున్నారు. మసకచీకటిగా ఉంది కాని ఇంకా లైట్లు వెలిగించలేదు....

ప్రియ అడ్డంగా వచ్చేవారిని తప్పించుకుంటూ మందగమనంతో నడుస్తున్నది—ఉన్నట్టుండి ప్రియ తల స్ప్రింగులా వెనక్కి వంగి లేచింది. ప్రియ చటుక్కున వెనక్కుతిరిగి తన జడ గుంజిన పోకిరిని ఒకచేత్తో పారిపోకుండా పట్టుకుని, రెండోచేత్తో కాలిజోడు వూడలాగి రెండుదవడలమీదా శక్తికొద్దీ అడాపెడా వాయించింది. ఈ గొడవకు చుట్టూ చిన్న గుంపు తయారైంది. కొందరు వేళనగా చూస్తున్నారు. మరికొందరు నవ్వుతూ నిలబడ్డారు.

చెప్పుదెబ్బలు తిన్న అబ్బాయి దవడలమీద చేతులుంచుకుని "అబ్బా!" అని మూలిగాడు.

ప్రియ తేరిపారచూసి కంగారుపడింది.


(సశేషం)



'పాపం! గురుడు ఇవాళే...స్వంతంగా గడ్డం గీసుకోటం ప్రారంభించినట్టున్నాడు.'


ఇంట్లో ఉతికినది
సర్ఫ్‌తో
ఉతికినది
Surf
AMAZING BLUE POWDER
FOR THE WHITEST WASH!

హృదయ కుసుమాలు



హరికిషన్

జరిగిన కథ

ఎన్నెన్నో అపవాదులకూ, అగచాట్లకూ గురి అయిన సీత అక్కయ్య జీవితం విషాదాంతమవుతుంది. సీతను బావ రామారావుని వివాహం చేసుకోమని ఆమె తలిదండ్రులు అడుగుతారు. కాని ముందు చదువు పూర్తిచేయాలంటుంది సీత. గుంటూరు వచ్చి వెళ్ళవలసిందిగా సీతకు ఉత్తరం వ్రాస్తాడు రామారావు. వివాహ విషయంలో ఆమె ఉద్దేశాన్ని తెలుసుకోవాలనుకున్న రామారావుకు తన విముఖతను పరోక్షంగా తెలియజేస్తుంది సీత. అమాయకురాలనుకున్న సుభద్ర హరనాథ్ అనే మెడికల్ స్టూడెంటుని ప్రేమిస్తుంది; అన్నయ్య పెళ్ళి కాగానే తన పెళ్ళి అనికూడా చెప్పినట్లు రమ సీతకు వ్రాస్తూ బావను వివాహం చేసుకోమని సలహా యిస్తుంది. సుభద్రా హరనాథ్‌ల వివాహం జరుగుతుంది. సీత పి. యు. సి. తర్వాత డాక్టర్ కోర్సు చదవాలన్న అభిప్రాయాన్ని తండ్రికి తెలియజేయగా అదితలకు మించిన పనని ఆయన కలవరపడ్డాడు.

18

నేను గుంటూరు బాపగారింటికి ఎంత ఉత్సాహంతో వెళ్ళానో అక్కడి పరిస్థితులు అంత తారుమారుగా ఉన్నాయి. [illegible] చూస్తూనే వెళ్ళిపోయారు. సుభద్ర మాత్రమే పలకరించింది. ఆ మాటల్లో సంతోషంగాని, ఆప్యాయత గాని లేదు. ముభావకంగానే ''కులాసేనా సీతా, కాళ్ళు కడుక్కో, భోంచేద్దువు గాని'' అన్నది. నా ప్రాణం చచ్చిపోయింది. సుభద్ర తల్లి ''ఏమిటమ్మ కులాసాగా ఉన్నదా సీతా'' అంటూనే వెళ్ళింది వంటింట్లోకి.

బాబు నిద్రపోతున్నాడు. కొంచం చిక్కినట్లుగా కనిపించాడు. సుభద్రను అడిగాను: ''బాబు అట్లా చిక్కిపోయాడేమని''. సుభద్ర నిట్టూర్పు విడిచి ''వాడి ఖర్మ'' అన్నది. విచారపడ్డాను. ఆశ్చర్యపడ్డాను. అర్థంకాక తికమక పడ్డాను. సుభద్ర అట్లా ఎందుకు మాట్లాడిందో తెలీలేదు.

''సుభద్రా నువ్వనేది నాకు అర్థంకావటం లేదు. వాడి ఖర్మ ఒక్కసారే తేల్చేశాడు భగవంతుడు. వాడి ఖర్మ బాగుంటే అక్కయ్య బ్రతికే ఉండేది. ఆ చిన్నవెధవ ఖర్మ మనం ఆశించనంతగా మారి పోయిందా'' అన్నాను.

సుభద్ర కళ్ళు తుడ్చుకుంది. నా మనస్సు కలుక్కుమంది. బాబు మంచం దగ్గరికి వెళ్ళి వాడి పొట్ట మీద చెయ్యి వేశాను. వళ్ళు మసిరి పోతున్నది. ''జ్వరంగా ఉందా సుభద్రా బాబుకి. [illegible] మందు ఇస్తున్నారు. ఏం జ్వరమన్నాడు డాక్టరు?'' అన్నాను.

''సీతా. ఏం చెప్పమన్నావు. కన్నతల్లి ఆ రీతిగా వాడ్ని అన్యాయం చేసింది. కన్న తండ్రి ఇప్పుడు మూర్ఖత్వంగా ప్రవర్తించి అన్యాయం చేస్తున్నాడు. ఆ పసివాడి మీద అన్నయ్యకు కక్షగా ఉంది'' అన్నది సుభద్ర.

''ఏమిటి సుభద్రా అసలు విషయం చెప్పు చంపక'' అన్నాను అదుర్దాగా.

''వాడు రమాదేవికి మాలిమి అయిన సంగతి అందరికీ తెల్సిందేగా. రమాదేవిని చూడంగానే చేతులిచ్చి ఎత్తుకోమంటాడు. ఎత్తుకోంగానే రమాదేవి చేతుల్లోంచి దూడిరాడు. మొన్నట్నుంచి రమాదేవిని మనింటికి రావద్దన్నాడు అన్నయ్య. రమాదేవి ఖిన్నురాలై వెళ్ళిపోయింది. రమాదేవి ఇంక ఎందుకు వస్తుంది? ఏ ముఖం పెట్టుకుని వస్తుంది. రావటం మానేసింది. బాబు దిగులు పడ్డాడు. నిన్నట్నుంచి జ్వరం. మూసిన కన్ను తెరవటంలేదు. ఎవరం ఎత్తుకున్నా వూరుకోడు. ఉలికే ముఖాన వంక చూసి ఏడుస్తాడు. పసివాడు ఏం చెపుతాడు. డాక్టరు మందు వాడికేం పని చేస్తుంది? వాడిలేత మనస్సులో రమాదేవి ముద్ర వేసుకుంది. కాని వాడి కోరిక ఎవరు తీర్చగలరు.

హృదయ కుసుమాలు

అన్నయ్యను గట్టిగా అడిగిగది అమ్మ. అందుకు సమాధానం ఏమిటో తెల్సా'' ఉద్రిక్తతతో సుభద్ర కంఠం పూడిపోయింది. మాట్లాడలేకపోయింది. కళ్ళు తుడ్చుకుంది.

''సీతా, అన్నయ్య ఏమన్నాడో వింటావా. నా పిల్లాడి బాగోగులు నేను చూసుకోగలను. మీకు వాడిపోషణ విషయం భారంగా ఉంటే దాదిని పెట్టి వాడ్ని పెంచుతాను. ఈ రమాదేవి గారు లేకపోతే వాడేం చచ్చిపోడు. నాలుగు రోజులు దిగులుపడ్డా అయిదో రోజు నుంచి వాడే మర్చిపోతాడు, అన్నాడు సీతా'' అన్నది సుభద్ర.

ఈ మాటలు వినేసరికి నాకు మతిపోయినంత పనయింది. మంచం మీద పడుకున్న బాబును చూస్తుంటే అక్కయ్య నా కళ్ళముందు కన్పించింది. బావ మూర్ఖత్వం, అర్థంలేని పట్టుదల, అర్థంలేని ఆవేశాలు అక్కయ్య చావుతోనే అంతరించాయనుకున్నాను. మధ్యలో పోయినట్లు కనిపించినా, బావ మళ్ళా ఈ తీరుగా తయారయిన దన్నమాట. ఉన్నట్లుండి రమాదేవి మీద అంత అయిష్టత ఎందుకు కలిగింది. కొత్త తగాదా ఏముంది ? నేను బావను పెళ్ళి చేసుకో ననటమే కారణం ? ఇంతకన్న జరిగిన తప్పేమిటి ? కాక పోయినా నా మీద కోపం ఈ రీతిగానా తీర్చుకునేది ? రమాదేవిలాంటి వ్యక్తి బావకు సప్త జన్మలెత్తినా దొరకదు. అంత ఇష్టంగా, అప్యాయంగా, మనసిచ్చిన రమాదేవిని కాదని, ఇష్టంలేని నన్ను బలవంతపెట్టి పెళ్ళిచేసుకుని తను మాత్రం సుఖపడేదేముంది. బావ ఇంత మూర్ఖుడా ? ఒకవేళ ఈ స్థితిలో నేను ఒప్పుకున్నా, నా మెళ్లో తాళి గట్టిన తరువాత, నన్ను ఎట్లా చూడాలో అట్లాగే చూస్తారు. ఛీ ! తల్చుకుంటే ఇంత మందిని ఉసురుపెట్టి ఎవళ్ళమాటా వినకుండా నేను బ్రతికే కంటే చస్తే బావ జీవితం ఒకదారికొస్తుందేమో ?

ఆలోచిస్తూ విచారం పట్టలేక నిద్రపోతున్న బాబుని ఎత్తుకుని గుండెలకు అదుముకున్నాను. వాడూ కలతనిద్దురలేచి నా ముఖంలోకి తేరిపార జూసి బావురుమన్నాడు. చేతుల్లో నుంచి జారి పోతున్నాడు. పొంగి పొర్లుకొచ్చే దుఃఖాన్ని అపుకుంటూ వాడ్ని సుభద్ర చేతికిచ్చాను. నా జీవితంలో ఈ సమస్య నే బ్రతికున్నంత వరకూ పరిష్కారం కాదేమో ? అనుకున్నాను.

సాయంత్రం ఇంటికి రాగానే బావను పలకరించాను. బావ నావైపు చూసి మాట్లాట్టంలేదు ఏదో ముభావకంగానే ఉన్నారు. బాబుని మంచం మీద కూర్చుని వాడ్ని వళ్ళో పడుకో బెట్టుకున్నారు. వాడికి పాలు తనే కలిపి పట్టసాగారు. వాడూ దిగాలు పడి చూస్తూ పాలు తాగాడు. ఏం చేస్తాడు మరి ? తండ్రి చూపే కార్పణ్యానికి వాడికి ఇప్పట్నుంచి శిక్ష. బావతో నేను మాట్లాడతానని కామాలు సుభద్ర అక్కడి నుంచి వంటింట్లో తల్లి దగ్గరికి వెళ్ళింది.

''బావా''

నా వైపుకు చూశారు.

''ఎందుకు బావా ఆ పసివాడి మీద అంత కోపం''

''వాడి మీద నాకు కోపమెందుకు సీతా. రమాదేవి అలవాటు వాడికి తప్పించాలి. రేపు రమాదేవికి పెళ్ళయి వెళ్ళిపోతుంది. అప్పుడు వీడిని తనతో అత్తారింటికి తీసుకు పోతుందా''

''చాలా వింతగా మాట్లాడుతున్నావ్ బావా. నీ మనస్తత్వం నాకు తెల్సు గాని నీ మనస్సు ఇంత పాషాణమై పోతుందని నేను వూహించలేక పోతున్నాను''

''పాషాణ హృదయుడ్ని నేను కాదు. నా బిడ్డ తప్పుదారిని పడుతుంటే వాడ్ని మంచిదార్ని పెట్టటం తప్పవుతుందా ? సీతా ! ఆడవాళ్ళే కఠినాత్ములుగా తయారయినప్పుడు ఇంక నేను ఏదో ఒక విషయంలో కాఠిన్యత చూపటంలో ఆశ్చర్యమేముంది సీతా'' అన్నారు.

''బావ, నన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నావా? అక్కయ్య స్థానం నేను ఆక్రమిస్తే నీ జీవితంలో ఏ కొరతా లేనట్లుగానే భావిస్తావా''

సిగ్గూ, అభిమానమూ ముందు కొచ్చినా బావతో ఈ మాటలు మాట్లాడక తప్పలేదు.

''ప్రేమ, నాకు ప్రేమేమిటి సీతా. నేనేం బ్రహ్మచారి పెళ్ళికొడుకునా ప్రేమించటానికి. రెండో పెళ్ళి వాడ్ని. వృద్ధుడ్ని. భార్యను సుఖపెట్టలేని వాడ్ని. జానకి మీద నాకు కక్ష ఇంకా తీరలేదు. ఆ మిగిలిన కక్ష జానకి చెల్లెలవైన నీ మీద తీర్చుకుందామని, నిన్ను పెళ్ళిచేసుకుందామనుకున్నాను. తెల్సిందా సీతా, నా ప్రేమ ఎటువంటిదో'' అన్నారు కోపంతో.

బావ తలవంచుకుని బాబువైపు చూస్తూ కూర్చున్నారు. బాబు చంకలో థర్మామీటరు ఉంచి జ్వరం చూశారు. థర్మామీటరు గ్లాసులో ఉన్న నీళ్లల్లో నుంచి తుడిచి గొట్టంలో పెట్టి మూత పెట్టారు. ఉడుకులాంలో చిన్న గుడ్డ తడిపి బాబు నుదుట వేశారు. వాడ్ని వళ్ళో కాళ్ళ మీద పడుకో పెట్టుకుని వాడివైపే చూస్తూ పొట్ట మీద మెల్లిగా చిచ్చి కొడుతున్నారు. ఎంత విచిత్రంగా మారిపోయింది బావ జీవితం !

బావ అన్న మాటలకు నేను విచార పడ్డాను. నన్ను బావ అంతవరకూ అర్థం చేసుకున్నారు.

''బావా ! నువ్వు రెండో పెళ్ళివాడివనీ, వృద్ధుడివనీ నేను పెళ్ళికి ఒప్పుకోలేదని నువ్వు అనుకుంటున్నావు. ఆడదాని మనస్సు ఎట్లా అర్థం చేసుకోవాలో నీకు తెలీదు బావా ! స్వతంత్రించి ఈ మాట అన్నందుకు క్షమించు.'' కళ్ళు తుడ్చుకున్నాను. బాబు బావ చేతుల్లోనే నిద్ర పోయాడు.

''మరి ఏ కారణంచేత కాదన్నావు సీతా. పోనీ, ఎవరినయినా ప్రేమించావా సీతా'' బావ మెల్లిగా సందేహిస్తూనే ఈ మాట అన్నారు.

నేను పేలవంగా నవ్వాను.

''అంతగా నన్ను అర్థం చేసుకున్నందుకు చాలా విచారిస్తున్నాను బావా ! నేనెవ్వరినీ ప్రేమించలేదు. ఎవ్వరికీ మాట ఇవ్వలేదు. అసలు నేను పెళ్ళిచేసుకో దల్చుకోలేదు.''

''మరి''

''డాక్టరు చదవాలని నా కోరిక. ఈ దేశంలో అక్కయ్య లాంటి వాళ్ళు ఎనేకమంది ఉన్నారు. అలాంటి అభాగ్యులకు నా చేతనైన సాయం చెయ్యాలనే నా కోరిక. దానికి సాధనం డాక్టరు చదివి నర్సింగ్ హోం నడపటమే. అదే నా జీవిత ధ్యేయం.'' అన్నాను.

బావ ఆశ్చర్యంగా నా కళ్ళల్లోకి చూశారు. అయిదు నిమిషాలు అట్లాగే కదలకుండా కూర్చున్నారు.

''నేను డాక్టరు చదవటానికి అర్హురాల్ని కాదా బావా'' నవ్వుతూ అన్నాను.

''సీతా ! నేను ఎప్పటికీ ఆ మాట అనను. నీ మనస్సులో ఇలాంటి కోరిక ఉన్నదని నాకు తెలీదు మీనాన్న డాక్టరు చెప్పిస్తానన్నారా. డబ్బు'' అర్థోక్తిలో ఆగిపోయారు బావ.

''ఆ భగవంతుడే దారి చూపిస్తాడు. అంతా ఆయనదే భారం''

''నీ కోరికనూ, అభిప్రాయాలనూ నేను కాదనను సీతా, కాని. . .''

''ఏమిటి బావా''


''ఏం లేదు సీతా, ఏం లేదు.''

ఒక్క నిట్టూర్పు విడిచి బావ మంచం మీద మెల్లిగా బాబుని పడుకోబెట్టి లేచారు. నేను సుభద్ర దగ్గిరికి వచ్చాను.

రాత్రి భోజనాలయినయ్యి. బావ మళ్ళీ బాబు మంచం మీదనే కూర్చున్నారు. బావ మామయ్యగారు నన్ను పిల్చారు.

''ఏం మామయ్యా'' అంటూ వారి గదిలోకి వెళ్ళాను.

''సీతమ్మా. నీ అభిప్రాయానికి విరుద్ధంగా నిన్ను మా ఇంటి కోడలిగా చేసుకోలేం. కాని



ఈ వృద్ధాప్యంలో చిన్నదానివయిన నిన్ను ఒక్క కోరిక కోరుతున్నానమ్మా''

''ఏమిటి మావయ్యా''

''వాడికి నచ్చచెప్పి రమాదేవినయినా మా ఇంటి కోడల్ని చేసి, ఆ పసివాడ్ని కాపాడు తల్లీ. అదే నా కోరిక'' అంటూ ప్రాధేయపూర్వకంగా నావైపు చూశారు. నాకు ఏం చెప్పాలో తోచలేదు. పెద్దవాడు. ఆయనతో నేనేం చెప్పేది. ఎట్లా చెప్పేది. మనస్సు నిబ్బరం చేసుకుని ''ప్రయత్నిస్తాను మావయ్యా'' అన్నాను. ఆ రోజు నేను బావతో ఏం మాట్లాడలేదు.

మర్నాడు నా అంతట నేనే ఆలోచించుకుని రమాదేవి ఇంటికి వెళ్ళాను. ఉదయం ఎనిమిది దాటినా రమాదేవి ఇంకా నిద్ర పక్క మీద నుంచి లేవలేదు. నన్ను చూడంగానే ఖంగారు పడుతూ లేచింది.

''ఎప్పుడొచ్చావ్ సీతా''

''నిన్ననే వచ్చాను. ఇంకా నిద్ర లేవలేదా. ఒంట్లో కులాసాగా ఉందా''

''కులాసానే సీతా. చేసేదేముంది. పరీక్షయి పయి. ఏం తోచక పూర్కేనే పడుకున్నాను. కూర్చో పది నిమిషాల్లో వస్తా'' అంటూ వెళ్ళింది.

రమాదేవి కళ్ళు ఎర్రగా ఉన్నాయ్యి. బుగ్గల మీద కన్నీటి చారికలు చూశాను. రమాదేవికి మనస్సులోనే నమస్కరించాను.

వేసంకాలం ఎండ చుర్రుమంటూ వచ్చేసింది. వడగాల్పులు వీచే సూచనలు కనిపిస్తున్నాయ్యి. ఏమిటో ఆలోచిస్తూ కూర్చున్నాను.

పావు గంటలో రమాదేవి వచ్చింది. పళ్ళు తోముకుని, ముఖం కడుక్కొని వచ్చింది. రెండు గ్లాసుల్లో కాఫీ తెచ్చింది. నాకో గ్లాసిచ్చి తనో గ్లాసు తీసుకుంది. ఇద్దరం కాఫీ తాగాము.

''పరీక్షలు బాగా రాశావా సీతా''

''ఆ''

''క్లాసొస్తుందా''

''రావచ్చు. నువ్వు బాగా రాశావా''

''ఏదో మొత్తం మీద ప్యాసవుతాను. ఇంక విశేషాలు అమ్మా నాన్న కులాసాగా ఉన్నారా? మా వదినె చెల్లెలు జ్యోతి కులాసాగా ఉందా. ఇంకా ఏలూరు కబుర్లేమిటి ?'' అన్నది.

రమాదేవి చలనం లేకుండా మాట్లాడుతోంది. నిబ్బరంగా ఉన్నది. అది నిబ్బరమో గుండె రాయి చేసుకోటమో నాకు అర్థం కాలేదు.

''సుభద్ర ఏమంటున్నది చాలా అదృష్టవంతురాలు. అత్తవారింటికి వెళుతుందా. అతనికి పరీక్షలింకా కాలేదల్లే ఉంది. పాసయితే ఇక్కడే గుంటూరులోనే 'హౌస్ సర్జన్'గా వేయించుకుంటారట. వేరే ఇల్లు తీసుకుని కాపురం పెడతారుట. అతనూ మంచి తెలివితేటలు కలవాడే. అదృష్టం అన్ని విధాలా ఆ దంపతుల్ని వరించింది. సరేగాని పి.యు.సి. పాసయాక ఇంకా చదువుతావా? జ్యోతి ఏం చదువుతుందట? మీ నాన్నగారు వచ్చే ఏడు రిటయిరవుతారనుకుంటాను. ఏలూరులోనే స్థిరపడి పోతారా? మా వదిన చెప్పటం జ్యోతి యం. బి. బి. యస్. చదువుతుందిట. నిజమేనా సీతా ?'' అన్నది రమాదేవి.

''జ్యోతి నాతో ఎక్కువగా మాట్లాడదు రమా''

''ఎందుకని''

''ఏమిటో ఎవరితీరు వాళ్ళది. పోనీగాని బి. కాం. ప్యాసయాక నువ్వేం చేస్తావు రమా''

రమాదేవి నిరాశగా నావైపు చూసింది. ఆ చూపులో నిర్లిప్తత గోచరించింది.

''రమా''

''ఏం సీతా''

''బావగారింటికి వెళ్ళటం లేదుటగా. ఎందుకని''

రమాదేవి గతుక్కుమన్నది. ఒక్కసారి నావైపు చూసి మళ్ళా కిటికలోంచి బయటికి చూడసాగింది.

"నాకు అంతా సుభద్ర చెప్పింది రమా. బాబు దిగులు పడ్డాడు. మూడు రోజుల నుంచీ జ్వరం. నాలుగు మూడు డిగ్రీల జ్వరం కూడా తగ్గటంలేదు. నిన్ను మరువలేక దిగులుపడ్డాడు."

కళ్ల నీళ్ళు రమాదేవి కాళ్ల మీద పడ్డాయి. పై పళ్ళతో పెదిమలు నొక్కి పెట్టి దుఃఖాన్ని అపుకుంది.

"రమా"

కళ్ళు తుడ్చుకుని నావైపు చూసింది.

"బాబు మీద నువ్వు కోపగించుకుంటే ఎట్లా రమా"

"బాబు ! ఎవరికి బాబు సీతా ! నాకేమిటి సంబంధం కన్నతల్లే వాణ్ని భూమ్మీద పడేసి వెళ్లిపోతే ఇక నేను లేకపోతే వాడు పెరిగి పెద్దవాడు కాలేడా సీతా ! కన్నతండ్రి తల్లిలేని పిల్లవాణ్ని చక్కగా పెంచుకోగలరు. నాలుగు రోజులు దిగులు పడ్డా జ్వరం తగ్గంగానే వాడు నన్ను మర్చిపోతాడు."

చెంపలు తుడ్చుకుంది రమాదేవి.

"రమా, నువ్వెంత దాచినా నీ హృదయం నాకు తెలియంది కాదు"

రమాదేవి మాట్లాడలేదు.

"పట్టుదలకీ, పళ్ల బింకానికీ నువ్వు అట్లా అంటున్నావు గాని జరిగిన విషయాలు నాకు తెలుసు రమా. నువ్వు బాబుని చూడకుండా ఉండలేవు. వాడు నోరులేని పసివాడు. ఏమీ చెప్పలేనివాడు. మీరిద్దరూ ఇట్లా బిగిసి కూర్చుంటే ఇద్దరూ కలిసి వాణ్ని పొట్టన పెట్టుకున్న వాళ్ళవుతారు. నా మాట విను రమా. నాతోరా. బాబుని నువ్వు ఎత్తుకుంటేనే గాని వాడు కోలుకోడు. రమాదేవి చేతులు పట్టుకుని బ్రతిమాలాను.

"సీతా ! తల్లి చేసినా తెలిక చేసిన తప్పు తప్పే కదా. మీ బావగారి మనస్తత్వం తెల్సిం తరవాత నా అంతట నేనే వాళ్లింటికి వెళ్లకుండా ఉంటే బావుండేది. రావద్దని చెప్పించుకుంటేనేగాని నా బుద్ధి చరితార్థం కాలేదు"

"జరిగిందానికి విచారపడి లాభంలేదు రమా. నీ మనస్సు నాకు తెలుసు. నువ్వు ఎంత తెగా తెంపులు చేసుకున్నా బాబుని మర్చిపోలేవు. వాడు నీ చేతుల్లో పెరగ వలసినవాడు. బాబుకు నువ్వే తల్లివి. నా మాట నమ్ము రమా. ఒక్కమాట చెప్పు రమా ? బావ మనస్సు మారితే నువ్వు సంతోషంగా. . ." నవ్వుతూ రమాదేవి బుగ్గ మీద చిటికె వేశాను. ఎక్కడో దాగి ఉన్న సంతోషం పెల్లుబికి రాగా రమాదేవి చిరునవ్వుతో నావైపు చూసింది. ఆ చూపులో తృప్తీ, ఆప్యాయతా నాకు కనిపించినయ్యి.

"రమా"

"సీతా" ఆనందంతో పొంగి పొర్లుకొచ్చే కన్నీళ్లను తుడ్చుకుంటూ నన్ను కౌగలించుకుంది. రమాదేవి కట్టలు తెంచుకు వచ్చే దుఃఖాన్ని అపుకో ప్రయత్నిస్తూ, ఎక్కిళ్ళు పుట్టేటట్లుగా ఏడ్చి కంఠం పూడిపోగా రమాదేవి నా భుజం మీద తల పెట్టి కన్నీటితో నా భుజమంతా తడిపేసింది. రమ పరిస్థితి చూస్తే ఏమిటో తెలియని ఆనందంతో నాకూ కళ్ళు చెమర్చినయ్యి. మెల్లిగా రమాదేవి వీపు నిమురుతూ "రమా ! అన్నమాంతా పట్టి చూడక్కర్లేదు. నీ కోరిక నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను. ఒక్క ప్రశ్న" రమాదేవి లేచికూర్చుని

హృదయ కుసుమాలు

నా కళ్లల్లోకి చూసింది.

"ఏమీలేదు రమా. బావ పరిస్థితులూ ఆర్థిక పరిస్థితులూ నీకు తెలుసు. కాని నీ నిర్ణయానికి మీ అమ్మగారూ, అన్నయ్య, వదినె అంతా ఆమోదించారా?"

రమాదేవి నా వైపు నవ్వుతూ చూసింది.

"ఏం రమా"

"ఆ అనుమానం ఏమీ అక్కర్లేదు సీతా. నేనేమీ చిన్న పిల్లను కాదు. నా అభిప్రాయంతో అందులో నా స్వవిషయంలో ఏకీభవించని వాళ్ళు ఎవ్వరూ లేరు. కాని. . ." అర్థోక్తిలోనే ఆగింది రమాదేవి.

"ఏమిటి రమా?"

"నీ ఋణం ఎట్లా తీర్చుకోవాలో నాకు అర్థం కావటంలేదు. నా కోసం నీ జీవితాన్ని త్యాగం చేసుకున్నావు. ఈ రకంగా చూస్తే నేను స్వార్థపరురాలినే. నా స్వార్థంకోసం, నీ జీవితాన్ని బలిపెడుతున్నానా అనిపిస్తున్నది. మరో రకంగా ఆలోచిస్తే మీ బావ నిన్ను ప్రేమించారు. మీ ఇద్దరి మధ్యా

ఇంజనీరింగు, చదివి ఇంటికి తిరిగి వచ్చిన కొడుకుతో.

తండ్రి : ఏం రా, ఈ మధ్యను మీ ఇంజనీర్లు కట్టిన బ్రిడ్జీలు, అవి కూలిపోతున్నాయి.

కొడుకు : అవును నాన్నా, మరి అవి కూలిపోకపోతే, తరువాత వచ్చిన ఇంజనీర్లకు పని కల్పించడం ఎలా ?

కూర్మారావు, (విజయనగర్)

నేను చోటు చేసుకో బూనటంలో అర్థంలేదేమో!" అన్నది రమాదేవి.

నవ్వి వూరుకున్నాను. రెండు నిమిషాలు ఎవ్వరం మాట్లాడుకోలేదు.

"మాట్లాడవేం సీతా" అన్నది రమాదేవి.

"ఇందులో నాకూ స్వార్థముంది రమా. నేనసలు వివాహం చేసుకో దల్చుకోలేదు. ప్రేమను గురించీ, ప్రేమించి పెళ్ళి చేసుకోటాన్ని గురించి నాకు తెలీదు. నా మనస్సులో అలాంటి వూహలకు తావు లేదు. బావ రెండో పెళ్ళివాడని గాని, మరే ఇతర కారణాలవల్ల గని, బావమీద నాకు కోపంలేదు. మీరిద్దరూ ఒక ఇంటి వాళ్ళయి, అక్కయ్య స్థానం నువ్వు ఆక్రమించి, బావకిలేని కొరత తీరుస్తూ, నన్ను నీ చెల్లెలిగా మనస్ఫూర్తిగా స్వీకరించటమే నా కోరిక. నువ్వు మా అక్కయ్యవు. బాబుకు తల్లివి. బావకు. . ."

రమాదేవి అప్రయత్నంగా నా ఒళ్ళో తల దాచుకుని కన్నీటితో నన్ను ముంచెత్తింది. జడి వాన కురిసి వెలిసినట్లయింది రమాదేవి మనస్సు. పెదవుల్లో, కళ్ళల్లో, ముఖంలో ఆనందం తొణికిసలాడింది.

"నువ్వు దేవతవు సీతా" అన్నది రమ.

"అంతమాటనకు రమా, నువ్వు పట్టి రమాదేవివి కావు. నా రమాదేవి అక్కయ్యవు. నిన్నిక నుంచీ అక్కా అనే పిలుస్తాను. ఒక్క మాట. నేను డాక్టర్ని చదవాలని నిర్ణయించుకున్నాను. నా కోరిక నెరవేరాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించు. అంతకన్నా నాకు జీవితంలో ఏ కోరికా లేదు."

ఈ మాటలు ఆవేశంతో అన్నాను. రమాదేవి సంభ్రమాశ్చర్యాలతో నా వైపు చూసింది.

కాసేపు కూర్చుని వెళ్ళిపోయాను.

ఇంటికి వెళ్ళేసరికి బావ బాబుని భుజాన వేసుకుని తిప్పుతున్నారు.

"బాబుకి జ్వరం ఎక్కువయిందా బావా" అన్నాను.

బావ నావైపు చూశారు. ఆ చూపులో కరుణ, నిశ్చయానికొచ్చిన ఉద్వేగమూ, కనిపించినయ్యి. ఆప్యాయంగా నా వైపు చూస్తూ,

"సీతా ! బాబుకి జ్వరం అట్లాగే ఉంది. నిజంగా వాడు దిగులు పడ్డాడు. నా బాబు, నా కన్న కొడుకు నా మనస్సుని మార్చాడు. వాడికి నేను లొంగిపోయాను" అన్నారు బావ.

ఆనందంతో నా మనస్సు పరవళ్ళు తొక్కింది. హృదయం ఉరకలు వేసింది.

"బావా"

"ఏం సీతా"

"రమాదేవి అక్కయ్యను తీసుకురానా. ఇప్పుడు మనింటికి రమాదేవి అక్కయ్య రావచ్చుగా" అన్నాను.

బావ నవ్వారు. అక్కయ్య పోయాక బావ తృప్తిగా నవ్వటం ఇదే ప్రథమ మనుకుంటాను. బావ నవ్వుతుంటే సుభద్ర కూడా వచ్చింది.

"సీతా, అన్నయ్య నవ్వుతున్నా రెందుకు" అన్నది.

"ప్రేమించి పెళ్లి చేసుకున్న దానివి. ఆమాత్రం తెలుసుకోలేకపోతే ఎట్లా సుభద్రా" అన్నాను.

సుభద్ర సిగ్గుపడింది.

"బావా నే నిప్పుడే వెళ్లి రమాదేవిని తీసుకొస్తాను" అన్నాను.

"ఎట్లా వస్తుందో చూస్తాను. తలుపులు మూయిస్తాను తెర్పిందా సీతా" సుభద్ర నవ్వుతూ అని, బావవైపు చూసింది.

"సుభద్రా, తలుపులు మూయించవచ్చు గాని నా హృదయకవాటం తెరిచే ఉన్నది. రమాదేవి నిరభ్యంతరంగా రావచ్చు" అన్నారు బావ.

వెంటనే నేనూ, సుభద్రా కలిసి రమాదేవి ఇంటికి వెళ్ళాము. అపర లక్ష్మీదేవిలా ఉంది రమాదేవి. వాళ్ళ అమ్మా, నాన్నలతో సంతోషంగా మాట్లాడుతున్నది. వాళ్ళ అన్నయ్యా, వదినా కూడా ఉన్నారు,

మా యిద్దర్నీ చూడగానే అంతా ఆప్యాయంగా ఆహ్వానించారు. వచ్చిన విషయం చెప్పాం.

"బాబాయ్ డాక్టరుగార్ని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను" అన్నారు రమాదేవి నాన్నగారు. నా మనస్సు ఉప్పొంగిపోయి సంతోషంతో పొంగిపోయింది.

ఆరో పావుగంటలోనే అంతా కలిసి వాళ్ళ కారులో ఇంటికి వెళ్ళాము. క్షణంలో ఇంటిముందు గుమ్మంలో దిగేసరికి ఆశ్చర్యపడుతూ బావ, అత్తయ్య, మావయ్య అంతా వచ్చారు.

అందర్నీ నేను పరిచయం చేశాను. రమాదేవిని చూసేసరికి బాబు తండ్రి చేతుల్లోంచి జారి రమాదేవి చేతుల్లోకి వెళ్ళాడు. ఆ పసివాడి ముఖం సంతోషంతో నిండిపోయింది. రమాదేవి మెడ వాటేసుకుని అతుక్కుపోయాడు.

"మనందరి హృదయాల్లోనూ సీత ఆనంద జ్యోతులు వెలిగించి, చీకటితో ఆక్రమించిన మన ఇళ్ళను జాజ్వల్యమానంగా ప్రకాశింపచేసింది. మన మంతా సీతకు ఋణపడి ఉన్నాం" అన్నారు రమాదేవి తండ్రి.

అంతా ఒకరి ముఖా లొకరు చూసుకుని నవ్వుకున్నారు. నాకూ అర్థంకాలేదు. అంతా ఒక్కసారిగా అక్కయ్య ఫోటోవైపు చూసి మనస్సులోనే మనస్ఫూర్తిగా తల్చుకున్నాం.

"సీతా" అన్నారు బావ.

"ఏం బావా."

"నీకోరిక తీర్చాము. మరి మా కోరికా ఒకటుంది. నువ్వు లేడీ డాక్టరువయి స్థాపించబోయే నర్సింగ్ హోంకి 'జానకీ నర్సింగ్‌హోం' అనే పేరు పెట్టాలి. ఏం, రమా ఏమంటావ్" అన్నారు బావ. రమాదేవి కళ్ళు ఆనందంతో మిలమిల మెరిశాయి.

"అంతకన్నా మనకు కావలసిందేమిటి. చాలా సంతోషకరమైన సంగతి. డాక్టరుకోర్సు పూర్తి చెయ్యటం ఆర్థికంగ సందర్భపడేది కాదు. కాని, సీత డాక్టరు కావాలి. పి. యు. సి. క్లాసులో పాసవుతుందని మాకు నమ్మకమే. ఈ పాతికవేల రూపాయల చెక్కు సీతకు యిస్తున్నాను. డాక్టరు కోర్సు పూర్తికావటానికీ, స్థాపించబోయే జానకీ నర్సింగ్‌హోంకీ ఇది ప్రథమ కానుక" అంటూ రమాదేవి తండ్రి చెక్కు నా చేతికిచ్చారు. నా ఆశ్చర్యానికి అంతులేదు. అంతా ఆశ్చర్యంగా నావైపు చూశారు. ఆనందంతో నా కళ్ళు చమర్చినయ్యి.

"చాలా ఉత్తమురాలివి రమా, మా అందరికీ కనువిప్పు కలిగించి నీ సహృదయతను చాటుకున్నావు. నిన్నూ, సీతను కూడా నా హృదయ కుసుమాలుగా స్వీకరిస్తున్నాను. నిన్ను హృదయంలో దాచుకుని, హృదయపీఠంలో నిల్పుకున్న జానకికి పూజాపుష్పంగా సమర్పించుకున్నాను. సీతను హృదయకుసుమంగా స్వీకరించి నా శిరస్సున ధరించాను." అన్నారు బావ.

ఆ మనస్సూ, హృదయమూ ఆనందంతో నిండిపోయినయి.

"అంతా నీ చలవా, అదృష్టమురా బాబూ" అని బాబుని తీసుకోబోయాను. వాడు రమాదేవి చేతుల్లోంచి వూడి రాలేదు. నవ్వుతూ రమాదేవి ముఖంలోకి చూస్తూ ఉండిపోయాడు. రమాదేవి బాబుని బావచేతి కిచ్చి అక్కయ్య ఫోటోకు నమస్కరించింది. నేను మనస్సులో శ్రీ వేంకటేశ్వరస్వామిని తల్చుకున్నాను.

ఆరోజునే పెళ్ళిగ్రాం యివ్వగా అమ్మా, నాన్నా వచ్చారు" అంటూ తన జీవితకథను ముగించింది సీత.

* * *

రాధ అంతా విని సీతను అభినందించింది.

"ఈవిధంగా మా జీవితాలు గడుస్తున్నయ్యి రాధా. డాక్టరుకోర్సు ఇట్లా పూర్తిచేశాను. విశాఖపట్నంలో హౌస్ సర్జన్‌గా చేసి ఆరునెలల క్రితమే ఈ జానకీ నర్సింగ్‌హోం స్థాపించాను. తతిమ్మా విషయాలు నీకు తెల్సినవే" అన్నది సీత రాధతో.

"అయితే మీ బావగారూ, రమాదేవి ఎక్కడున్నారు. బాబు కులాసాగా ఉన్నాడా. మరి డాక్టరు హరనాథ్ రాజమండ్రిలో ప్రాక్టీస్ చేస్తున్నారను కుంటాను" అన్నది రాధ.

"అవును డాక్టరు హరనాథ్ రాజమండ్రిలో ఉన్నారు. సుభద్ర అక్కడే ఉన్నది. ఇద్దరు పిల్లలు. ఇంక మా బావ ఇక్కడే గుంటూరులోనే లెక్చరరు. బాబు కులాసా. వాడికి ఏడోఏడు. మూడోక్లాసు చదువుతున్నాడు. రమాదేవికి ఇద్దరు పిల్లలు. మొన్ననే మూడో పురుడు మా జానకీ నర్సింగ్ హోములోనే పోసుకుంది. మొన్నటిరోజున రాత్రి పన్నెండింటివరకూ ఆటెండయిన డెలివరీ కేసు అది. తెల్సిందా. ఇదీ మా కథ. మా ఆత్మకథ." అన్నది సీత నవ్వుతూ.

"చాలా సంతోషం. రమాదేవిని చూస్తాను. ఎంత చిత్రంగా ఉంది మీ జీవితం. రా, వెళ్ళి చూద్దాం మా దేవిని" అన్నది డాక్టరు రాధ.

ఇద్దరూ రమాదేవి ఉన్న స్పెషల్ రూంకి వెళ్ళారు.

రమాదేవి, రామారావూ మాట్లాడుకుంటున్నారు. రమాదేవి కులాసాగానే ఉంది. రాధను చూడంగానే రామారావు లేచి నిల్చున్నాడు.

"ఈ దంపతులే రాధా నా జీవితాన్ని తీర్చిదిద్ది నన్నింతదానిగా చేసింది" అని వాళ్ళను రాధకు పరిచయం చేసింది.

వారిద్దరికీ నమస్కరించి ఆ గదిలోనే గోడకున్న జానకి ఫోటోక్కూడా నమస్కరించింది రాధ.

రమాదేవి, సీత కూడా జానకి ఫోటోకి నమస్కరించారు.

రామారావు కళ్ళు చమర్చినయ్యి.

(అయిపోయింది)

కాక చిలుకలు పందిళ్ళపైన తోరణాల్లా బారులు దీరి కూర్చున్నాయి. సభాంగణం జంతువులతో కిటకిటలాడి పోతున్నది.

వూరేగింపు వేదికవద్దకు వచ్చి ఆగింది. పులిరాజా ముందుకు నడిచాడు. అతని వెనుకే బంగారు నడిచాడు.

''తత్త్వ బ్రహ్మ, జంతుకుల సోమ, ముక్తి ప్రదాతాది బహు బిరుదాంకిత శ్రీ శ్రీ శ్రీ సర్వమంగళం సార్వభౌమ! బహుపరాక్! బహుపరాక్! బహుపరాక్!''

''బహు నీతికోవిద, వేదాంతరత్న, శాంతిప్రదాత శ్రీ శ్రీ శ్రీ బంగారు రాజ! బహుపరాక్! బహుపరాక్ బహుపరాక్!''

....అంటూ ఆకాశవాణి కైవారాలు పలికింది.

పులిరాజు, బంగారు ఇద్దరూ వేదికపై తమ తమ ఆసనాలను అలంకరించారు. టక్కుటమారం తన ఆసనంలోకి వెళ్ళి కూర్చుంటూ, ఆకాశవాణి తనకు కూడ కైవారాలు పలుకుతుందేమోనని ఆశ పడింది. పాపం, దాని ఆశ నిరాశే అయింది.

రెండు ఏనుగు గున్నలు వేదికకు చెరొక వైపున నిలబడి, బంగారు మెడలో పులిరాజు మెడలో తామర పువ్వుల మాలలు వేశాయి. సభ చప్పట్లతో నిండి పోయింది.

ఆకాశవాణి ప్రార్థన చేసింది.

నక్క బంగారును సభికులకు పరిచయం చేసింది. ''సోదరులారా! మన బంగారును గురించి మీ కందరికీ తెలుసు. ఈనాడు సుదినం! ఇతని శాంతాకారాన్ని ఈనాడు వీక్షించగలిగారు మీరు. మీలో చాలామందికి తెలియని విషయం ఒక్కటేవుంది. ఈ బంగారు నాకు స్వయానా అన్న! భగవంతుడు ఇతనికి ఆయురారోగ్య ఐశ్వర్యములిచ్చి బ్రోవవలెగాక!''

తరువాత పులిరాజు ఒక గంటసేపు బంగారును పొగడి సన్మాన వాక్యాలు పలికి, చిట్టచివర ''ఇట్టి సుజనశీలికి శాంతిదూత అన్న మా బిరుదం చంద్రుని కొక నూలు పోగే కాగలదు'' అన్నాడు.

పిదప బంగారు ఉపన్యసించవలసి వచ్చింది. అతడు తన ఉపన్యాసంలో నీతులన్నీ జొప్పించాడు. తనకు జరిగిన ఆ సన్మానానికి కృతజ్ఞత తెలియజేశాడు. అరణ్య వాసుల చూస్తూవుంటే తనకెంతో సంతోషంగా ఉందని, వారి ప్రవర్తన ఆదర్శప్రాయంగా ఉందనీ, పులిరాజు, అతని ప్రజలు శాంతి సాధనలో ప్రపంచానికే మార్గదర్శకులు కావాలని కోరుతున్నాననీ అన్నాడు.

అటుపిదప ఏనుగు, దుప్పి, కుందేలు మొదలైనవన్నీ కూడ ఉపన్యసించాయి. అవి అన్నీ కూడ— బంగారును చూడగలిగినందుకు తమ జన్మలు సార్థకమైపోయిన వన్నాయి. తమ రాజ్యంలో నేకొన్న ఐకమత్యము, సంఘీభావము, పరస్పర సహకారము, సోదరభావము, శాంతి మొదలైనవన్నీ కూడ బంగారు నీతుల ఫలితమే నన్నాయి.

వినోద ప్రదర్శనలు, నాట్యాలు జరిగాయి. చిట్టికోతి నర్తకి వేషం వేసుకుని నాట్యం చేసింది. బంగారు, పులి, సభికులు చాల ఆనందించారు. ''రాజావారు తమ తత్త్వ సంధానం ద్వారా మాకు వీనుల విందు చేయాలని కోరుతున్నాను'' అన్నది చిట్టికోతి.

పులి తంబూరా శ్రుతి సరిచేసుకుంది.

దానికి బంగారును చూచినప్పటినుంచీ నోరూరుతున్నది. బంగారు ఒళ్ళు ఘుమఘుమలాడుతూ పులికి నవు హారిస్తున్నది. పులి వివేకం కోల్పోయింది.

బంగారు నడచిన బాట

18 వ పేజీ తరువాయి

''నరజన్మ మిక దుర్లభమురా
అవకాశమున్నపుడే అవి పొందవలెరా
నరజన్మ మిక దుర్లభమురా!......''

పులితోబాటు టక్కుటమారం కూడ తత్త్వం అందుకొన్నది.

''సత్యాము సద్గురుని మాట—
అది పొందగలిగితే మిగత సున్నంటా
సత్యాము సద్గురుని మాటా.....''

పులి ఆలోచించింది. ఓహో! నక్క తనను వారిస్తున్నది! ఎందుకు?.....ఇప్పుడేమో తాను బంగారును మింగివేయవచ్చు. తరువాత తన బండారం బయట పడిపోతుంది. సులభంగా నోటికి వచ్చే కబళంకోసం చాల శ్రమ పడవలసి వస్తుంది. ..అయితే మాత్రమేం? ఈ నరవాసన ఎంత మజాగా ఉంది!.....మళ్ళీ తత్త్వం కొనసాగింది.

''నరజన్మ కడు ఉత్తమమురా
కోటి జన్మలపెట్టు నరజన్మమేరా
నరజన్మ కడు ఉత్తమమురా....''
''సత్యాము సద్గురుని మాటా
కాకుంటె కుక్కలు ఉంటాయా వెంట

సత్యాము సద్గురుని మాట......'' అంది నక్క.

టీచరు : రంగా! సూర్యు డెన్ని గంటలకు ఉదయించునురా?

రంగడు : నేను నిద్రలేచుటకు ముందుగనే సార్!

పి. సుబ్రహ్మణ్యం (కీళపట్టు)

....ఓహో నక్క తన్ను హెచ్చరిస్తున్నది.

పులి కుక్కలవైపు ఓరకంట చూచింది. అవి తోడేళ్ళలా బలిసి ఉన్నాయి. తాను బంగారు ఒంటిపైన పంజా మోపితే– అవి తన్ను ప్రాణాలతో విడిచి పెడతాయా?......కనుక తొందరపడడం ప్రమాదకరం. ఆ గీతేవుంటే నరజన్మను ఏనాటికైనా పొందవచ్చును.

''నరజన్మ మిక దుర్లభమురా
సౌజన్మ సాకార సద్గురుని గనరా
నరజన్మ మిక దుర్లభమురా!.....'' అంటూ తత్త్వాన్ని ముగించింది పులి. జంతువులన్నీ సెబాసన్నాయి.

టక్కుటమారం వందన సమర్పణ చేసింది. ''మా ఆహ్వానాన్ని ఆదరించి, మా సన్మానాన్ని స్వీకరించి ఎల్లరినీ ఆనందింపజేసిన శాంతిదూత శ్రీ బంగారన్నకు సార్వభౌముల తరపున మా హృదయ పూర్వక ధన్యవాదాలు!'' జంతువులు హర్షంతో చప్పట్లు చరిచాయి.

''ఇచ్చటికి విచ్చేసి, సన్మానాన్ని జయప్రదం చేసిన సభాసదులందరికీ మా నమోవాకములు.''

''ఈ సన్మానానికి కావలసిన ఏర్పాటులన్నీ చక్కగా నిర్వహించి, అన్ని హంగులతో కలుగజేసిన శ్రీ బంగారన్న అనుంగు సోదరుడు, రాజబంధు బిరుదాంకితుడు శ్రీ టక్కుటమారామాత్యులవారికి మా కృతజ్ఞతాంజలులు!''

జంతువులన్నీ పక పకా నవ్వాయి. నక్క ముఖం చిన్నబోయింది.

సభ ముగిసింది. అనంతరం బంగారు అరణ్యంలో కొన్ని ముఖ్య ప్రాంతాలు సందర్శించాడు. అతని కుక్కలు తోడునీడలా అతన్ని వెన్నంటి తిరిగాయి.

నక్క బంగారును చూచి చాల అసూయపడింది. అందరూ బంగారుకు బ్రహ్మరథం పట్టారు. శాంతిదూత అన్నారు. దేవుడన్నారు. తానేమో— బంగారు తమ్ముడనని ఎలుగెత్తి చాటుకున్నా తనకు గౌరవం చూపవు వెధవ జంతువులు! పైగా పరిహసిస్తాయి. తానంటే వీటి కెంత చులకన.... గొప్పరెదాటు! ఆఖరికి ఆకాశవాణికి కూడ తానంటే నలుసులా కన్పిస్తున్నట్టుంది.

....తన కిచ్చిన గౌరవాన్ని గూర్చి బంగారు ఎక్కడ అడుగుతాడో అని భయపడింది నక్క. అయితే బంగారు దాని వూసెత్తలేదు.

పులి బంగారును తన గుహకు తీసుకుపోలేదు. ఆ గుహలో జంతువుల పొట్రుకలు, ఎముకలు రాసులు రాసులుగా ఉన్నాయికదా!.....అందుచేత మళ్ళీ బంగారును అతని విడిదికి తీసుకుపోయింది.

పులిరాజు చూపిన ఆదరాభిమానాలకు బంగారు ముగ్ధుడైపోయాడు. పైగా అతడి సుగుణాలు, నడవడి, వేదాంత పరిజ్ఞానము బంగారును ఆకర్షించాయి. ఈ కొన్ని గంటల్లోనే పులిరాజుతో అతనికి గాఢ స్నేహం ఏర్పడింది.

''మిత్రమా! బంగారూ! మన ఈ గాఢ మైత్రి కలకాలం వర్ధిల్లాలంటే ఏమి మార్గం?'' అని అడిగింది పులి.

బంగారు కొంతసేపు ఆలోచించాడు. పులి కూడా ఆలోచించింది. ''మన స్నేహం అవిచ్ఛిన్నంగా ఉండాలన్నా, మన ఉభయ వర్గాలు క్షేమంగా ఉండాలన్నా—అందుకు మనం కొన్ని సూత్రాలను పాటించవలసి ఉంటుంది'' అన్నాడు బంగారు.

తరువాత ఇరువురూ కలిసి ఈ క్రింది సూత్రాలను తయారు చేశారు.

ఒకరి ఐకమత్యానికి, స్వేచ్ఛకు మరొకరు భంగం కలిగించరాదు.

ఒకరి వస్తువులనుగాని, ఆస్తులనుగాని అపహరించరాదు.

ఒకరి వ్యక్తి విషయాలలో మరొకరు జోక్యం కల్పించుకోకూడదు.

ఏ పరిస్థితులలోను న్యాయం తప్పరాదు.

ఇరువురూ శాంతియుత సహజీవనంకోసం కృషి చేయాలి.

ఈ సూత్రాలకు శాంతి సూత్ర పంచకము అని పేరు పెట్టి, వాటిని ఇద్దరూ సంయుక్తంగా ప్రకటించారు.

ఆకాశవాణి ఈ శాంతి సూత్ర పంచకాన్ని కొనల్లోను, కోనల్లోను చాటింది.

ఆ సాయంకాలమే బంగారు అందరివద్ద వీడ్కోలు పుచ్చుకొని ఏనుగుపై కూర్చుని తన కుక్కలు వెంటరాగా ఇంటికి బయలుదేరాడు. బయలుదేరుతూ—''మా ఆతిథ్యాన్ని కూడ పులి వేస్తూ త్వరలోనే స్వీకరించవలసి ఉంటుంది'' అన్నాడు.

(ఇంకా వుంది.)

"మీకు అభ్యంతరం లేకపోతే ఒక్కసారి మీ ఇంటికి రావాలని ఉంది" అన్నాడు, తను.

"అయ్యో ! అభ్యంతరం ఏముంది ? ఇప్పుడే వెళదాం రండి." అన్నాడాయన.

వెంటనే ఆయన వెంట తను బయలుదేరాడు.

"ఈవిడ నా భార్య ! ఈమె నా ఒక్కగా నొక్క కూతురు సుభద్ర !" అని ఆయన, ఇంట్లో అడుగు పెట్టగానే హాలులో కంగారుగ లేచి నిలబడ్డ వ్యక్తులను పరిచయం చేశాడు— తనకు. ఒక పరాయి యువకుని ఎదుట హఠాత్తుగా నిలవవలసి వచ్చిందన్న లజ్జతో అవనత శిరస్కయై, యౌవన శుభ్ర శోభారమణీయతలు వెలారుస్తూ నిలచి ఉన్న సుభద్రను తనొక్క క్షణం కన్నులు పండువుగా చూసి మేను మరచాడు.

సుభద్రను చూచిన మొదటి క్షణం గుర్తుకు రాగానే సుదర్శనం శరీరం జలదరించింది. అతను ఆలోచనల్లోంచి తేరుకుని కళ్ళు తెరిచాడు.... ఎదురుగా జీర్ణావస్థలో ఉన్న జామచెట్టు. చెట్టు పై నుండి క్రిందికి పాకివచ్చి నేల మీద చెల్లా చెదురుగా అటూ ఇటూ పోతున్న చీమల మీద నిలిచి పోయింది అతని దృష్టి. ఆ చెట్టు ఆకులతో పచ్చ పచ్చగ ఉన్నంత కాలం ఆ గండు చీమలు హాయిగా ఉన్నాయి. ఇక మీదట మరో చోటికి తరలి పోవాలనుకున్నాయి కాబోలు ! అయితే వెనుకటి ఇంటితాలూకు స్మృతులను అవి చెరుపుకో గలవా ?

సుదర్శనానికి ఏడుపు పొంగు కొచ్చింది. కళ్ళు తుడుచుకున్నాడు.

"నాన్నా !" అంటూ లోపల్నుంచి వచ్చాడు జగన్నాథం.

సుదర్శనం తల త్రిప్పి చూశాడు.

"డాక్టరుగారు వచ్చారు." అన్నాడు జగన్నాథం.

సుదర్శనం శరీరం ఆకులా గజగజ వణికింది.

"డాక్టరు వచ్చాడా ! జగ్గూ ! ఆయన పెట్టిన మూడు రోజుల గడువులో ఇది ఆఖరి రోజు కదూ !" అని అతను బావురుమన్నాడు.

"నాన్నా ! ఏమిటిది ?" అని మాత్రం అనగలిగాడు జగన్నాథం. అంత వయస్సొచ్చి, పరిపూర్ణ మానవుడిగా మారిన తండ్రిని ఓదార్చే శక్తి జగన్నాథానికి లేదు. అందుకే క్షణం ఆగి, 'నాన్నా ! ఒకసారి డాక్టరు గారితో.... అని అతను తన వాక్యాన్ని పూర్తి చెయ్యక ముందే సుదర్శనం అడ్డుపడ్డాడు.

"వద్దురా జగ్గూ ! డాక్టరు ఈ వేళ గడిస్తే గాని ఏమీ చెప్పలేనంటాడు. ఆ మాట ఆయన నోటి వెంట వినలేన్రా ! నన్నిక్కడే ఉండనీ !" అన్నాడు, సుదర్శనం.

జగన్నాథం మాటుమాట చెప్పలేక— లోపలికి వెళ్ళాడు.

డాక్టర్ లక్ష్మీపతి సుభద్రమ్మ గదిలో ఉన్నాడు.

"మాడండి ! మీరిలా ఆవిడ మంచం చుట్టూ చేరడం బాగ లేదు. ఆవిడకు విశ్రాంతి అవసరం" అంటున్నాడు, లక్ష్మీపతి. మరుక్షణంలో సుబ్బారావుతో సహా గదిలో ఉన్నవారంతా బైటికి వచ్చేశారు. రాధ వెక్కి వెక్కి ఏడుస్తోంది. జగన్నాథం ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

"వూరుకో అమ్మా !" అన్నాడు.

అఖండజ్యోతి

(21 వ పేజీ తరువాయి)

"పెద్దన్నాయ్ ! అమ్మకు మాట పడిపోయిందిరా !" అందామె.

జగన్నాథం— రధను వదిలి తల్లి గదిలోకి వెళ్ళాడు. సుభద్రమ్మ అప్పుడే కళ్ళు తుడుచుకుంటోంది. డక్టర్ లక్ష్మీపతి ఆవిడకు ఇంజక్షన్ ఇస్తున్నాడు.

"డాక్టర్. ఈ చివరి దశలో అమ్మకు మాట్లాడే శక్తిని ప్రసాదించండి. మూగగా, సజలనేత్రాలతో ఆవిడ సంజ్ఞలు చేస్తుంటే మేము భయంకర వాతావరణంలో జీవించలేము." అన్నాడు జగన్నాథం ఆత్రంగా.

"ఫరవాలేదు జగన్నాథం. ఈ స్థితి కొంత సేపే !" అంటూ లక్ష్మీపతి ఇంజక్షన్ ఇవ్వడం ముగించి సామాను సర్దుకుని బాగ్ తీసుకుని లేచి నిలబడ్డాడు.

"మళ్ళా సాయంత్రం వచ్చి చూస్తాను. ప్రొద్దున ఇచ్చిన మందే వాడండి" అంటూ బైటికి నడిచాడు. కొన్ని క్షణాల్లో బైట ఉన్న ఆయన కారు స్టార్టయిన శబ్దం వినిపించింది. జగన్నాథం తల్లి మొహంలోకి చూశాడు. ఆమె కళ్ళు మూసుకు పడుకుంది. జగన్నాథం మళ్ళీ వీధి అరుగు మీదికి వెళ్ళి— కడసారపు తమ్ముడు ప్రభాకరం కోసం ఎదురు చూస్తూ నిలబడ్డాడు.

గదిలో సుభద్రమ్మ నిద్రపోవడం లేదు. ఆమె అంతరంగం ఆలోచిస్తూనే ఉంది......

ఆ యువకుని ఎదురుగా నిలబడి— సిగ్గుతో కుంచించుకు పోయింది— తన శరీరం. ఛీ ! ఏమిటి మనిషి ? క్రొత్త అన్నా లేకుండా అలా నిలువెల్లా గుచ్చి గుచ్చి చూస్తాడేటుకు ?— అనుకుంది మొదటిసారి అకస్మికంగా ఆయన ఎదట పడ్డ— తను. ఛీ ! అనుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

"మీ ఇంటిని కాంతివంతం చేస్తోంది మీ అమ్మాయి" అన్నాడాయన తను లోపలికి వెడుతుంటే !

ఈ మాట ఆ క్రొత్త వ్యక్తి నోటి వెంట విన్నప్పుడు తండ్రిలో ఎలాంటి సంచలనం కలిగిందో తనకు తెలీదు. కాని తనకు మాత్రం అసహ్యమనిపించింది. రఘుపతి నోటి వెంట ఇలాంటి మాటలే విన్నప్పుడు తనకు కలిగిన పులకరింతలు లేకపోగా ఒంటి మీద తేళ్ళూ జెర్రులూ పాకుతున్నట్లయింది. తరువాత కొన్నాళ్ళపాటు ఆయన రాకపోకలు నిరాటంకంగా సాగిన్నై. ఒక రోజున తండ్రి తల్లితో అంటుంటే విన్నది—

"సుభద్ర మీద సుదర్శనానికి మంచి అభిప్రాయం ఉందే !" అన్నాడు తండ్రి, ఆనందంతో ఉబ్బిపోతూ.

"ఉంటే సరిపోయిందా ? అతని అంతస్తుకు తగిన కట్నాలూ కానుకలూ ఇవ్వద్దూ !" అన్నది తల్లి.

"అవేమీ తనకు వద్దంటున్నాడు. నా అన్న వాళ్ళు లేని తనకు మనమే సర్వస్వమన్న భావం చేస్తున్నాడు."

"మన పరిస్థితులన్నీ చెప్పారా ?"

"చెప్పబోతే వినే స్థితిలో లేడు. అవన్నీ తనకు అనవసరమన్నాడు. కేవలం అతను సుభద్రను కోరుతున్నాడు. దానిపేరెత్తితే చాలు ! ఒక దేవతను గురించి మాట్లాడుతున్నట్టు ఉంటున్నాడు. తన ఇంటికి సుభద్రే వెలుగుట. అటువంటి వాడితో నిజంగా సుభద్ర సుఖపడుతుందే !'' అని మురిసి పోతున్నాడు తండ్రి. ఆయన ఆనందానికి కారణం తనకు బాగా తెలుసు. దేనికీ లోటు లేకుండా బ్రతికిన

అఖండజ్యోతి

స్థితి నుంచి ఒక్కసారి క్రిందికి దిగజారిన తండ్రికి తను గుండెల మీద కుంపటి. కట్నం కానుకలు కోరకుండా తనను పెళ్ళాడేందుకు ముందుకివస్తున్న అల్లుణ్ణి తల్చుకుంటే ఆనందంగాక ఏమిటి ? అయితే తండ్రి ఆలోచించలేనిది కూతురి సుఖ సంతోషాలను గురించి. తనతనితో ఏం సుఖపడుతుంది ? మనస్సు ఎన్నడో ఒకరికి అర్పించి, మాంగల్యం మరొకరిచేత కట్టించుకుని సాధికారంగా అతను తన సర్వస్వాన్నీ స్వాధీన పరుచుకుంటున్నప్పుడు సఖ్యానికి తావేది ? ఈ సమస్యను గూర్చి ఎవరూ ఆలోచించరు. తను లోపల్లోపలే కుళ్ళి— కుళ్ళి ఏడ్చింది. దుఃఖం— బలీయమైన పరిణామాన్ని అడ్డలేక పోయింది. పెళ్ళి ఖాయమైంది.

తండ్రి— తనకిప్పటికీ గుర్తు— తన పెళ్ళి

శుభలేఖతో— అభిమానాన్ని చంపుకుని స్వగ్రామానికి వెళ్ళి మామయ్యను ఆహ్వానించాడు. అదీ తల్లి బలవంతం మీద. కాని ఘోరమైన అవమానం పొంది తిరిగి వచ్చాడు. రఘుపతి ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయాట్ట. అసలే జబ్బు మనిషి.... అత్తయ్య బెంగతో మంచం పట్టి ఈలోకాన్ని విడిచిందట. ఈ విషయాలు చెప్పి మామయ్య నాన్నను నానా మాటలూ అని ఇంట్లోంచి గెంటించబోయాడట. ఈ మాటలు చెబుతూ తండ్రి కళ్ళు తుడుచుకుంటే తన గుండె మండి పోయినట్లయింది. తండ్రి బలహీనతకూ, రఘుపతి పిరికితనానికీ, మామయ్య క్రూర చర్యలకూ ఏడ్పు వూరుకుంది.

ఆఖరుకు పెళ్ళి పీటల మీద ఈయనగారు తన మెడలో మాంగల్యం కట్టేటప్పుడు చివరిసారిగా రఘుపతి తన కళ్ళ ముందు మెదిలాడు. అంతే! ఆ తరువాత ఈ నలభై వసంతాలలో ఎన్నడూ తన స్మృతులు అతనికి కాస్తయినా చోటు ఇవ్వలేదు. కాని. . .

కాని.... ఈ వేళ తనిలా మరణ శయ్యమీద క్షణాలు లెక్కించుకుంటున్న సమయంలో ఎందుకతను గుర్తొస్తున్నాడు? భగవంతుడా! మరణించాడో, జీవించి ఉన్నాడో కూడా తెలియని ఆ పిరికి వాడు నా నైర్మల్యతను ఎందుకిలా కలుషితం చేస్తున్నాడు? ఈ ఆఖరి ఘడియల్లో ఒకసారి అతన్ని చూస్తే బాగుండునన్న ఆకాంక్షకు పర్యవసానం ఏమిటి?

“రఘుపతి!”

— సుభద్రమ్మ పెదవులా పేరును అస్పష్టంగా ఉచ్చరించాయి.

ఎక్కడో నూతిలో నుండి వినవస్తున్నట్లుందా పిలుపు.

అప్పుడే గదిలో అడుగుపెట్టిన సుదర్శనం కర్ణ రంధ్రాల్లో ఆ పిలుపు సూటిగా— గుచ్చుకుంది.

క్షణకాలం రెప్పలు తాటిస్తూ సుదర్శనం సుభద్రమ్మను పరీక్షగా చూశాడు. సుభద్రమ్మ కళ్ళు మూసుకునే ఉంది. ఆమె పెదవులు మాత్రం “రఘుపతి!” అని స్పందిస్తూనే ఉన్నాయి.

సుదర్శనం కంపించి పోయాడు. ఎవరీ రఘుపతి? సుభద్రమ్మకెలా తెలుసు? అతనికీ ఆమెకూ ఏమిటి సంబంధం? ఈ ప్రశ్నలు ఒక్కసారి ఉప్పెనలా అతనిలో ఉప్పొంగాయి.

“సుభద్రా!” అన్నాడు సుదర్శనం కంపించే గొంతుతో.

సుభద్రమ్మ కళ్ళు తెరచింది.

“సుభద్రా! రఘుపతి ఎవరు?” అన్నాడు సుదర్శనం.

సుభద్రమ్మ భర్త గొంతులోని కంపనాన్ని అర్థం చేసుకుంది. పెదవులు విప్పింది. ఏదో చెప్పబోయింది. కాని ఆ చెప్పదలచిన మాటలు పెదవి దాటలేదు. ఆమె మాట్లాడలేక పోతున్నది. కన్నీరు మాత్రం కారుస్తోంది.

“చెప్పు సుభద్రా! ఒక్క మాట చెప్పు. రఘుపతి ఎవరు? ఎందుకతన్ని కలవరిస్తున్నావ్? [illegible] అనుబంధం ఏర్పడిన ఈ నలభై ఏళ్ళ కాలంలో ఎన్నడూ కనీసం మాట వరసకైనా రఘుపతి పేరెత్తలేదు నువ్వు! అతనెవరు? చెప్పాలి సుభద్రా! ఆ వివరం వినకపోతే నాకు పిచ్చెక్కుతుంది. నేనెలా వూహిస్తానో చెప్పలేను.” అంటూ సుదర్శనం ఆవేశంతో మాట్లాడుతున్నాడు. ఏడుస్తున్నాడు. పిచ్చి ఆవేశంతో సుభద్రమ్మ చేతులను కుదుపుతున్నాడు.

అతనెంత ఆవేశంతో ఉన్నాడో— అంతకు వంద రెట్లు ఆదుర్దా పడుతున్నది సుభద్రమ్మ. తన అవివేకం అప్పుడు అర్థమైందామెకు. విచక్షణా రహితంగా ఆ ప్రేమపూరిత హృదయంలో అనుమాన బీజాలు నాటింది. ఆయన మనస్సులో చిచ్చు రగిల్చింది. ఇన్ని సంవత్సరాలుగా తన హృదయంలో ఎక్కడో మారుమూల చీకటి కోణాల్లో అణగి పోయిన రఘుపతి పేరును ఉచ్చరించి— తానాయన దృష్టిలో ఇంతవరకు నిలుపుకున్న స్థానానికి వ్యతిరేకమైన భిన్న రూపాన్ని ధరిస్తోంది. భగవంతుడా! నాకీ క్షణంలో మాట్లాడే శక్తి నివ్వు...అని మూగగా రోదిస్తోంది— సుభద్రమ్మ.

“సుభద్రా! ఎవరా రఘుపతి? నీ హృదయంలో అతనికున్న స్థానం ఎలాంటిది? చెప్పు...” అన్నాడు సుదర్శనం— గంభీరంగా?

నోరు రావడం లేదన్నట్లు సంజ్ఞ చేసింది— సుభద్రమ్మ.

“జగన్నాథం! డాక్టరుకు కబురుపెట్టు” అని అరిచాడు, సుదర్శనం.

అఖండజ్యోతి

సుభద్రమ్మ కన్నీటితో భర్తను చూసింది.

"సుభద్రా! నువ్వెవరో, ఎక్కడిదానవో, నీ గత చరిత్ర ఏమిటో నాకు తెలియు. నేనే విధంగానూ, ఎవరిచేతనూ . . . వంచింప బడలేదు కదా ?" ఈ మాటలు అంటుంటే సుదర్శనం హృదయంలో అగ్ని పర్వతాలు పగులుతున్నాయి.

సుభద్రమ్మ రెండు చేతుల్తోను మొహం కప్పేసుకుంది. ఈ విపత్కర పరిణామం తనకు మాట్లాడే శక్తి ఉన్నంత సేపూ రాలేదు. ఈ మూగ స్థితిలో ఉండగా వచ్చిపడింది. ఎలా దీనిని పరిష్కరించుకోవడం ? భగవాన్ ! ఈ సమస్య పరిష్కారమై, నా నైర్మల్యత రుజువయ్యేదాకా నా ప్రాణాలు నిలుపు. జన్మ జన్మలకూ తీరని ఆవేదన గుండెల్లో ప్రోగుచేసి నన్ను చంపకు. నాకు మాట్లాడే శక్తి నివ్వు.... ఆమె హృదయం తల్లడిల్లి పోతున్నది. సుదర్శనం హృదయం భగ్గున మండుతోంది. రఘుపతి ఎవరు? సుభద్ర మనస్సులో అతని స్థానం ఎలాంటిది ? అతనికీ, ఆమెకూ సంబంధం ఏమిటి ? ఈ ప్రశ్నలే అతని సంక్షోభానికి కారణాలు.

నిజానికి తనకు సుభద్ర గురించి ఏం తెలుసు ? అని ప్రశ్నించుకున్నాడు సుదర్శనం. ముగ్ధ మోహన సౌందర్యంతో ప్రకాశించే సుభద్రను చూసిన మరుక్షణంలోనే తన హృదయపీఠంలో నిలుపుకున్నాడు. నిరామయమూ, నిస్తేజమూ అయిన తన గృహంలో తేజఃపుంజాలు విరజిమ్ముతుందని విశ్వసించాడు. ప్రేమమీర పలుకరించే దిక్కులేక ఎడారిగా మారిన తన హృదయ క్షేత్రాన్ని సస్య శ్యామలం చేస్తుందని నమ్మాడు. ఆ విశ్వాసంతోనే కట్నం కానుకలను కోరకుండా ఆమెను స్వీకరించాడు. కాని ఆమె హృదయ మెలాంటిదో, అందలి స్మృతులేమిటో తనకు తెలీదు. తెలుసుకోవాలని అప్పుడే కాదు. ఆ తరువాతి నలభై ఏళ్ళ కాలంలో ఎన్నడూ ప్రయత్నించలేదు. అలాంటి అవకాశాన్ని సుభద్ర ఎప్పుడూ కలిగించలేదు. ఆమె చిరునవ్వు అలాంటిది. ఆమె కాంతివంతమైన విశాల నేత్రాలు అటువంటివి. ఆమె మాటలంత ప్రభావ పూరితాలు. ఆమె హృదయమంత ప్రేమమయం. మరి ఈ సంఘటన ఏమిటి ? కనీసం ఆమె తల్లి దండ్రులు ఒకరి తరువాత ఒకరు రెణ్ణెల్ల తేడాలో గతించినప్పుడు కూడా ఆమె తనకు బంధువులున్నారనీ, వారికి కబురు చెయ్యాలనీ కోరలేదే ! అక్కడికీ తనే అడిగాడు— "సుభద్రా ! మీ బంధువు లెవరేనా ఉంటే చెప్పు.... పిలిపిస్తాను." అని. కాని ఆమె "లేరు" అని ఖండితంగా చెప్పింది. మరి అజ్ఞాత వ్యక్తి రఘుపతి ఎవరు ? ఎందుకు గద్గదిక స్వరంతో సుభద్ర అతన్ని కలవరిస్తోంది ?

ఎందుకు ? ఎందుకు ? ఎందుకు ?

సుభద్రకు మాట వస్తేగాని జవాబు దొరకదు.

"జగ్గా ! డాక్టరుకు కబురు పెట్టావా ?" అనరిచాడు సుదర్శనం.

"తీసుకువచ్చాను నాన్నా !" అంటూ జగన్నాథం డాక్టరు వెనకే లోపలికి వచ్చాడు.

పది నిముషాలు సుభద్రమ్మను తీవ్రంగా పరీక్ష చేసి ఇంజక్షన్ యిచ్చాడు డాక్టర్ లక్ష్మీపతి.

"డాక్టర్ ! సుభద్రకీ ఆఖరి ఘడియల్లో మాట వచ్చితీరాలి." అన్నాడు సుదర్శనం.

"ఈ ఇంజక్షను అర్ధగంట లోపలే పని చేస్తుంది. పనిచేస్తే..." అని డాక్టరు లక్ష్మీపతి సగంలో ఆగిపోయాడు. సుదర్శనం గొంతు విని.

"చేసితీరాలి డాక్టర్ ! అందుకోసం నా సర్వస్వం ధారపోస్తాను" అన్నాడు సుదర్శనం! ఉద్రేకంతో!

"ఉద్రేకపడకండి. పరిస్థితి ఇందాకటి కంటే కొంత మారింది. చెప్పలేకుండా ఉన్నాను. పైన భగవంతుడున్నాడు. ఈ అర్ధగంటా నేను కూడా ఇక్కడే ఉంటాను. హాల్లో కూర్చుంటాను." అంటూ లక్ష్మీపతి లేచి హాల్లోకి వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు, దిగాలుగా తలో మూలా నిలబడి ఉన్న వ్యక్తులందర్నీ జాలిగా చూస్తూ.

జగన్నాథం మళ్ళీ వెళ్ళి వీధి అరుగుమీద నిలబడ్డాడు. అతనిలో క్షణక్షణానికీ ఆదుర్దా అధికమవుతోంది. తల్లి జీవించిఉండగా ప్రభాకరం వస్తాడా ! వాణ్ణి చూడకపోతే తల్లి ఆత్మకు శాంతి లేదు.

సుభద్రమ్మ భర్త మొహంలోని తీవ్రతను చూడలేక కళ్ళు మూసుకుంది.

ఆమె మనస్సులో ఇప్పుడు రెండు రూపాలు. ఒకవైపు రఘుపతి ! మరో వైపు ప్రభాకరం !

సుదర్శనం భార్యవైపు రెప్పవాల్చకుండా చూస్తున్నాడు. ఆ వదనంలో ఆనాటి అమాయకత్వమే ! అదే తేజస్సు. నిష్కళంకంగా మెరుస్తోంది.


బాధలోనూ, ఆనందంలో కళ తరగని ఆమె చిరునవ్వు గుర్తొచ్చింది అతనికి. ఈ ప్రేమైక మూర్తిపై తనలో ఏమిటీ అనుమానాలు ? తనింత పతనమైపోతున్నాడేం ? నలభై వసంతాలు ఆమె ఆరాధించిన తనేనా ఇలా వింత పంథాలో ఆలోచిస్తున్నాడు ? అసలు రఘుపతికి సుభద్ర హృదయంలో ఉన్న స్థానం ఎలాంటిదో ఇదమిత్థంగా తెలీకుండానే ఈ ఆలోచన లేమిటి తనకు ? తనొట్టి మూర్ఖుడు. జీవితపు ఆఖరి ఘడియల్లో ఏదో కోరికను మనస్సులో ఉంచుకుని బాధపడుతున్న తన జీవిత సర్వస్వమైన సుభద్రపైనా తను అనుమానపడేది? ఈ క్షణంలో ఆమె ఆఖరి కోరికను—అదెలాంటి దైనా సరే - తీర్చి ఆమె ఆత్మకు శాంతి చేకూర్చవలసిన గురుతరమైన బాధ్యతను విస్మరించి దానవత్వంలో ఆలోచించే తనకు నిష్కృతి ఉంటుందా ? ఈ ఆలోచన రాగానే సుదర్శనం హృదయం సుభద్రమీద అపారమైన సానుభూతితో నిండిపోయింది.

"సుభద్రా !" అన్నాడు సుదర్శనం ఆమె మంచానికి సమీపంగా వెళ్ళి నిలబడి.

సుభద్రమ్మ కళ్ళు విప్పి భర్తను చూసింది.

"సుభద్రా ! నేను రాక్షసుణ్ణి ! నీ మనసులోని కోరిక ఏమిటో విని తీర్చవలసిన బాధ్యత నాదే నన్న విషయం విస్మరించాను. నిన్ను కష్టపెడుతున్నాను. నన్ను క్షమించు. చెప్పు సుభద్రా ! రఘుపతి ఎవరు ? నీకోసం, నీ ఆత్మశాంతికోసం అతన్ని వెతికి తెస్తాను ...." అన్నాడు సుదర్శనం.

సుభద్రమ్మ మౌనంగా చూస్తూ ఉ పోయింది.



'ఏమోయ్! మీ ఆవిడ, ఆఫీసునుంచి ఆలస్యంగా వెళ్తేనే ధంపేస్తుందంటావుగా... ఇప్పుడింత ఆలస్యంగావెళ్తే ఊరుకుంటుందా?...'

'ఏంచేస్తుంది? ఎలాచేస్తుంది! అసలు, తలుపే తియ్యదుగా!'

అఖండజ్యోతి

"అమ్మా !" గుమ్మంలోంచి, బాధాపూరితమైన ... వు.

సుభద్రమ్మ తల త్రిప్పింది.

"బాబూ ! ప్రభా !" అని పెద్దగా పిలిచి చేతులు చాచింది.

ప్రభాకరం తల్లి గుండెమీద తలవాల్చి బావురు మన్నాడు.

"నువ్వు రావేమో అని .... తపించాన్రా నాన్నా!" అంటూ సుభద్రమ్మ అతని జుట్టులో వేళ్ళు జొనిపి ప్రేమగా నిమిరి కన్నీరు కార్చింది. ఆ నీరు జారిపోగానే సుభద్రమ్మ దృష్టి గుమ్మంలోనే నిలబడ్డ మరో వ్యక్తిమీదికి వెళ్ళింది. సుదర్శనం కూడా అతనివైపు చూశాడు. వయోవృద్ధుడు సుదర్శనంలాగే ! ఆజానుబాహువు. సుదర్శనం ప్రభాకరాన్ని చూసి "వీరు ...." అన్నాడు.

"బొంబాయిలో నేను పనిచేసే కంపెనీ ప్రొ( )యుటరు నమ్మా ! నెల రోజులు ఆఫీసుకి సెలవు పెట్టాను. పని ఒత్తిడిగా ఉంటే శలవు అంత దేనికో అడిగేందుకు నా రూంకి వచ్చారు. అమ్మ ఫోటో చూసి 'నీవంటి మేధావంతుడైన కొడుకునుగన్న తల్లిని చివరి క్షణాల్లో నేనూ చూస్తానని' నాతో వచ్చారు. వీరు ....!" ప్రభాకరం ఆగిపోయాడు, తల్లి గొంతు విని.

"రఘుపతీ !" అన్నది సుభద్రమ్మ.

సుదర్శనం స్థాణువులా నిలచిపోయాడు.

గుమ్మంలో నిలబడి ఉన్న రఘుపతి గది మధ్యకు వచ్చి, "సుభద్రా ! నలభై ఏళ్ల తరువాత నిన్ని లాంటి స్థితిలో చూడవలసి రావడం నా దుర దృష్టం. పాపాత్ముణ్ణి. నీలో ఏవేవో ఆశలు కలి గించి నిన్ను దక్కించుకోలేక పిరికివాడనై దేశాల పాలయ్యాను. ఇదీ ఒకందుకు మేలే సుభద్రా ! చూడు ! మేధావంతుడైన నీ కొడుకు నా వ్యాపా రాన్ని ఎత్తు కెత్తుగా పెంచుతున్నాడు. ఈ దురదృష్టవంతుడు నీ జీవితంలో భాగం పంచు కోకపోవడమే మంచిదైంది. నువ్వన్నివిధాలా అదృష్ట వంతురాలివి !" అన్నాడు గద్గదికంగా.

సుభద్రమ్మ భర్తవైపు చూసింది. అతనిలో ఏ భావమూ లేదు.

సుదర్శనం ఆమెకు మరింత సమీపంగా వెళ్ళాడు.

"ఇతనే రఘుపతి ! మా మేనమామ కొడుకు. అతని కుటుంబానికీ, మా కుటుంబానికీ మధ్య విరోధం లేకముందు మే మిద్దరం పరస్పరం ఆశలు పెంచుకున్నాము. దైవం మరోలా తల చాడు. మేమా వూరు వదిలాం. అతని స్మృతులు మాసిపోకుండా బాధిస్తున్నా సహించాను. ఇదీ మా ఇరువురి అనుబంధం —" అంది సుభద్రమ్మ అతి కష్టంమీద.

సుదర్శనం చలించిపోయాడు.

"బాధపడుతున్నారా ! చూడండి ! దైవికంగా మీరు నన్ను స్వీకరించారు. పవిత్ర ప్రేమతో నా బాధలను మరిపింపజేశారు. స్వర్గం ఎక్కడో లేదనిపించారు. అయినా మీతో వెనుకటి నా గాథను చెప్పుకోలేని బలహీనురాలి నైనాను. మిమ్మల్ని మభ్యపెట్టినందుకు మన్నించండి. ఒకరకంగా ఇది నాకు కళంకమే ! ఈ కళంకాన్ని మీ క్షమతోనే క్షాళితం చేసుకొని ప్రశాంతిగా కన్ను మూస్తాను క్షమించరూ ! క్షమించానని అనలేరా ?" అని. సుభద్రమ్మ ఆగి ఆగి చెబుతున్న మాటలు సుదర్శ నాన్ని బాధతో దహిస్తున్నాయి.

ఆ క్షణంలో సుదర్శనానికి భార్య హృదయం ఎంత లోతైందో అర్థమైంది. ప్రతి వ్యక్తి జీవితంలోనూ ఇతరులకు చెప్పుకోలేని సంఘటన ఏదో ఉంటుంది. ఇది మానవజన్మ. అంత బాధను సుభద్రమ్మ ఎలా దాచుకుంది ? తనకు ఏలోటూ రానివ్వకుండా, ప్రేమించి, పూజించింది. నిజంగా సుభద్ర మానవాతీతురాలు. ఆమె తన జీవిత భాగస్వామిని కావడం నిజంగా పూర్వజన్మ సుకృతమే !

"సుభద్రా ! నేనో అల్పజీవిని ! నిన్ను క్షమించే అర్హత నాకు లేదు. నీవంటి మహోన్నత స్త్రీకి నన్ను భర్తనుచేసి ఆ ఆధిక్యతను అపాత్రదానంలా చేశాడు. నిన్ను అనుమానించిన నీచుణ్ణి !" అని వాపోయాడు సుదర్శనం.

"కాదు. నేను అల్పజీవిని. ప్రేమ అన్నా, జీవిత మన్నా విరక్తిచెందిన నాకు ప్రేమించడం నేర్పారు" అంటూ సుభద్రమ్మ ఆయాసంతో ఆగిపోయింది.

"సుభద్రా !" అన్నాడు సుదర్శనం.

"మీరు అనుమతి ఇస్తే, రఘుపతిలో ఒక్క ముక్క మాట్లాడతాను." అని జాలిగా ప్రాధేయ పడింది సుభద్రమ్మ.

"సుభద్రా ! ఇలాంటి ప్రశ్నలతో నన్ను బాధించటం న్యాయంకాదు." అన్నాడు సుదర్శనం ఏడుపును ఆపుకుంటూ.

"రఘుపతీ ! వచ్చేటప్పుడు మీ ఆవిడనూ పిల్లలనూ తీసుకొస్తే చూసేదాన్నిగా !" అన్నది సుభద్రమ్మ.

"క్షమించు సుభద్రా ! నలభై ఏళ్ళనాడు ఈ గుండెలో వెలిగించుకున్న జ్యోతి ఈ క్షణం వరకూ అఖండంగా వెలుగుతూనే ఉంది. ఇకముందూ అలాగే శాశ్వతంగా నిలిచిపోతుంది. మిణుగురులేవీ దానిని చేరలేకపోయాయి. ఏం చేసేది !" అన్నాడు రఘుపతి రుద్ధకంఠంతో.

మరుక్షణంలో "రఘుపతీ !" అంటూ అతని రెండు చేతులనూ పట్టుకుని తన మొహానికి చేర్చు కొని బావురుమన్నాడు, సుదర్శనం.

సుభద్రమ్మ పెదవులమీద మెరిసిన చిరు నవ్వులో అంతులేని ఆత్మసంతృప్తి తొణికిస లాడింది.


అంతలో జగన్నాథం గబగబ లోపలికి వచ్చి "అమ్మా ! శకుంతలకు కొడుకు పుట్టాడే ! ఇప్పుడే టెలిగ్రాం వచ్చింది !" అన్నాడు.

సుభద్రమ్మ చిరునవ్వు మరింత కాంతివంత మైంది.

ఆమె రెండు చేతులూ ఎత్తి భర్తకు నమస్క రించింది. — శలవియ్యండన్నట్లు. ఆ ఉత్త క్షణంలో ఆమె ప్రాణవాయువులు పంచభూతా లీనమైపోయాయి.

ఆ ఉత్తమ ఇల్లాలి పెదవులమీది దరహాసం అఖండజ్యోతిలా వెలిగిపోతూనే ఉంది. ★

సరాగమాల



వి.ఎ.కె. రంగారావు

"బభ్రువాహన" విడుదలయింది. అడుగడుగునా శాస్త్రీయ సంగీతం వినిపించగలిగిన పామర్తి ప్రతిభ ప్రజానీకానికి తెలిసింది.

సంగీత దర్శకునిగా '58 లోనే 'సతి తులసి'తో పరిచయమైన వ్యక్తి పామర్తి. ఆ తరువాత ఒక డజను డబ్బింగు చిత్రాలు, "శ్రీ తిరుపతమ్మ కథ" లో కొన్ని పాటలు చేసినా ప్రతిభకు తగ్గ పేరు ఇంతవరకు రాలేదనే చెప్పాలి. నా మట్టుకు నేను "నన్నే పెండ్లాడవలె", "ఆశతో చేరినాను" ఆనాడు స్వతంత్రమైన ప్రజ్ఞకు చిహ్నంగా గుర్తుపెట్టుకున్నా. రానురాను ఆ వ్యక్తిని మరచి పోయామనే చెప్పాలి. ఇంతవరకూ 'బభ్రువాహన' వరకూ.

పామర్తిని కళాజీవితానికి తొలిసారిగా పరిచయం చేసింది. దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు. అయిదారేళ్ల పామర్తిచేత నందనార్ వేషం వేయించి గాంధిజీ, నెహ్రూల సమక్షాన ప్రదర్శింపజేయించి ఆ పసిబాలునిలో నిద్రాణమై యున్న కళాజ్యోతిని వెలిగించారు.

33—39 సంవత్సరాల మధ్య పామర్తి శిష్యరికం దైతా గోపాలం క్రింద చేశారు. అప్పట్లో పెండ్యాల వీరి సహపాఠి. మాన సంరక్షణ, పక్కు బాయి నాటకాలలో వీరిద్దరూ పాత్రధారులూ, గాత్రధారులూ, అంతకుముందు, ఇంకా చిన్న తనంలో పామర్తి హిందుస్థానీ సంగీతం బొప్ప విత్తుల శేషగిరిరావు దగ్గరా, కర్ణాటకం చిట్టా వెంకటప్పయ్య (మేనమామ), చిట్టా సూర్య నారాయణ (బావ) దగ్గరా నేర్చుకున్నారు. ఆ తరువాత కొద్దికాలంపాటు చదువూ, వైద్య స్నేహితుల సావాసంవలన కాంపౌండరీ, బడిపంతులు గిరీ, సంగీతం మాష్టారు పనీ, యివన్నీ పామర్తి చవిచూచినవే. కాని ఉద్యానవనాల్లో తిరుగాడవలసిన శారికశ్రేష్ఠం అడవులలో ఎంతకాలమని ఉండ గలదు ?

47 ప్రాంతాలలో ఎల్వి ప్రసాద్ నటులకోసం ఆంధ్రదేశం పర్యటించటం, పామర్తి కంఠాన్ని గమనించటం, మద్రాసుకు రావయ్యా అని దీవించటం జరిగింది. చిన్నతనపు చెలిమిని గుర్తుకు తెచ్చుకొని పామర్తి అప్పటికే మద్రాసులో అందు కొంటున్న ఘంటసాలను సలహా అడగటం, అతని సహాయంద బయలుదేరటం జరిగింది. వచ్చిన కొద్దికాలంలోనే పామర్తి వెంకటేశ్వరరావు పేరిట ఆంధ్రరాష్ట్రం గురించి కొలంబియా వారికి రెండు పాటలు రికార్డు చేయటం, ఆ తరువాత ఆ కంపెనీవారు యితన్ని, పామర్తి ఆ కంపెనీను ఉపేక్షించటం జరిగింది.

మళ్లీ ఘంటసాల సలహా ప్రకారం ఒక వాద్యాన్ని సాధన చేయాలని పట్టుదలతో నెలలో ఫ్లూట్‌ని వశపరుచుకున్నారు. అప్పటినుంచి ఇటీవలి దాకా ఘంటసాల వాద్యబృందంలో పామర్తి లేని పాటలేదు. అప్పట్లోనే "అదృష్టదీపుడు" చిత్రంలో తోలేటి రచన "ఏ దారిలేదా ఈ భూమి మీద" అనే పాట పామర్తి పాడటం జరిగింది. ఆ తరువాత మళ్లీ సోలో పాడలేదు పామర్తి. ఘంటసాల భరణిలో సహాయ సంగీత దర్శకునిగా పనిచేస్తున్నప్పుడు పామర్తి పాడిన బృందగీతాలు "రక్షరేఖ" లో "రామనామ సంకీర్తనమే", "రత్నమాల" లో దొంగలపాట, "లైలామజ్ను" లో "మనుచుగాత ఖుదాతోడై" ముచ్చటగా మూడే.

57 "బభ్రువాహన" మొదలుపెట్టారు. సాంకేతికవర్గంలో మార్పులను లోనుకాకుండా నెగ్గుకు వచ్చిన వారిలో పామర్తి ఒకరు. ప్రతి నిర్మాతా తనను యిట్టే మార్చివేయు స్తోమత కలిగి ఉన్నా మారకుండా ఉంచినందుకు కారణం సముద్రాల వారి చలవా, యీనాటి నిర్మాత జగన్మోహనరావు దయా అంటారు పామర్తి. ఇదేకాదు. పదేళ్ల పాటు ఘంటసాల నీడన ఉంటూ అతని ఉచ్ఛ్వాస సంగీతంలో, భోజనాదులలో తింటూ ఎన్నో విషయాలు నేర్చుకుంటూ ఉన్న సంగతి ఎప్పటికీ మరువలేనిది అన్నమాట కూడా పామర్తిదే.

"సతి తులసి" చిత్రంలో రీ రికార్డింగ్ పెండ్యాల పొగడ్త నందుకుంది. "తిరుపతమ్మ కథ" లో "కొగిలి కైలాసమూ" శాస్త్రీయ సంగీతప్రియుల మన్నన లందుకున్నది. "బభ్రు వాహన" లో అన్ని పాటలూ ఎందరో మన్ననలకు పాత్రమైనవి.

ఈ చిత్రంలో పాటలు అంత రాణింపుకు రావ టానికి కారణం (అంటే నాకు నచ్చిన వరలక్ష్మి పాటల గురించి ముచ్చటిస్తూ) తొంభైపాళ్లు ఆమె గాత్ర మాధుర్యమూ, తాతగారి కవన సంపదా, మిగిలిన పది వంతులు నా కృషీ—పామర్తి.


పాటలు వచ్చే వారం పరిచయం చేస్తాను. ప్రేక్షకులు ప్రత్యేకంగా గమనించండి. టైటిల్ మ్యూసిక్‌లో శాస్త్రీయంగా తోడిరాగంలో ఆరంభం, నాగస్వరాలాపన, ఆ తరువాత వాద్య సంరంభం. ఈ మూడూ కథలో మూడు ముఖ్యమైన భాగాలను ముందు సూచిస్తవి. అదికాక శృంగార సన్నివేశాలలో అతి మనోహరముగా వీణను పలికించిన విధం. ఒక తోట బేహాగ్ రాగాన్నున్న అతి సుందరమైన జావళి "నిలుపవమాన సామిని నా నిలయమునకు రమ్మనవే" యివన్నీ నా శాస్త్రీయాభిరుచులకు తార్కాణాలు.

* * *

మంగళంపల్లి బాల మురళీకృష్ణ పాడిన "యామిఃహీ" అన్న అష్టపది, హిందోళ రాగంతో స్వంతమైన తిల్లానా ఎన్. 95335 రికార్డుగా త్వరలో విడుదలవనున్నది. మీ కాపీలకై నేడే డీలర్లతో చెప్పండి. ఆలసించిన ఆశాభంగము. ఒకనెల క్రిందట వారు పాడినదే తోడి రాగంలో రాగం, తానం, పల్లవి 7EPE 1617 ఎక్స్‌టెండెడ్ ప్లే రికార్డులో విడుదలయింది.

* * *

ఈమధ్య హైదరాబాదు యెవరికీ తెల్పకుండా



'సుమంగళి'లో పద్మనాభం, వాసంతి.

వచ్చి మిమ్మల్ని కలుసుకోవాలనుకున్న చాలామంది పాఠకులకు నిరుత్సాహం కలిగించరంటూ హైదరాబాదు నుంచి కొంత మంది పాఠకులు వ్రాశారు. ముందే పత్రికలో వేయడానికి వ్యవధిలేదు కనుక అలా తెల్పటానికి వీలులేక పోయినది. కాని హైదరాబాదులో వున్న మూడు తెలుగు దినపత్రికలలో మా నా రాకగురించి, ఫలానా తేదీన ఫలానా హోటల్లో, ఫలానా గంటలకు పాఠకులను ఫలానా రంగారావుగారు కలుసుకుంటారోహో అంటూ వేసి

సరాగమాల

నట్లున్నదే మరి అది గమనించలేదా నాకు వ్రాసిన పాఠకులు, లేపోతే వారపత్రికలు తప్ప దినపత్రికలు చదవరా! కొందరు అనుకున్నట్లు పాఠకులను కలుసుకోవటానికి నేను ఇష్టపడనని భ్రమించటం చాల తప్పు. పాఠకులను ముఖాముఖీ కలుసుకుంటేనే గదా వారి అభిరుచులు స్పష్టంగా తెలుసుకొన గలిగేది! అలా తెలుసుకొంటేనే గదా సరాగమాలను ఇంకొంత ఆకర్షణీయంగా రూపొందించ గలిగేది.

ఈ మారు జనవరిలో అనుకుంటూను. మరల భాగ్యనగరం రాగలను. ఆ విషయం అభిమానుల దృష్టికి తేగలను, చాలమందిని కలుసుకోగల భాగ్యం అప్పుడు పొందగలను అని అనుకోగలను (ఏదో ప్రాస కోసం లెండి. చివరిది డబ్బింగ్ చిత్రంలో పాటలావున్నా!) ★

రంగావలోకనం

పోయిన మధ్య అంజలీదేవి 'రాముడు- భీముడు' శత దినోత్సవపు విందు సందర్భంలో చూశాను. గత పదిహేడేళ్ళుగా ఆమె నట జీవితంలో వచ్చిన మార్పులు సినిమాలో ఫ్లాష్‌బాక్‌లాగా కళ్ళముందు తిరిగాయి. ఆమె నటించిన చిత్రాలలో మొదటిది 'పల్లెటూరిపిల్ల'యినా, ముందు విడుదలయినది 'గొల్లభామ.' ఈ రెండు విడుదలయిన తరువాత వచ్చిన నలుగైదు చిత్రాలలోనూ 'మదాలస', 'బాలరాజు', 'రక్తరేఖ', 'కీలుగుర్రం', ఇత్యాది ఆమె నటించినది అని చెప్పటానికి వీల్లేదు. అందంగా కనపడింది. అప్సరసలాఉంది. పాట పాడింది. ఆటలాడింది అంతే. కేవలం ఆటగత్తె లే అనుకున్నాను. 'కీలుగుర్రం' లో ముఖ్యంగా 'చూచి తీరవలదా నా చదరంగము'' అన్న పాటకు చక్కగా భావకల్పన చేసినా, అది అభినయకౌశలం క్రింద జమకట్టాలేగాని నటననుకోలేదు. ఆ తరువాత ప్రతిభావారి 'శ్రీలక్ష్మమ్మకథ' చూశాను. జి. వరలక్ష్మి, శేషమాంబ మొదలైన అనుభవజ్ఞులతో సమానంగా నటించింది. మనసులోనే భేషను కొని సరే అంత బాగానూ మరో చిత్రంలో నటించనీ చూద్దాం అనుకొన్నాను. ఆ మరో చిత్రం నా దృష్టిలో 'చరణదాసి' వరకు రాలేదు. దీనికిముందు చాలా చిత్రాలు వచ్చినవి. ఎందులో కూడా ఏ పాత్రనూ అంజలీదేవి పాడుచేసింది అనిపించుకోలేదు. కాని అంజలీదేవి నిజమైన కళాకారిణి అని నా మనస్సాక్షి ఘోషించినది 'చరణదాసి' చిత్రంలోనే.

ఆంధ్ర చిత్రసీమలో గత రెండు దశాబ్దాలలో పెరిగిన యాభై నటీమణులలో, ప్రవేశం నుంచి ఇప్పటివరకు శరీరాన్ని అందమైన ప్రమాణాలతో ఉంచుకొన్న ఒకే ఒక తార అంజలీదేవి. మొన్న చూసినపుడు నిర్ఘాంతపోయాను. కాలం ఆమె ముఖాన్ని, దేహాన్ని కూడ మరచిపోయింది 'రక్తరేఖ'లో దశావతార నృత్యం చేస్తున్నపుడు ప్రతి అవయవంలోనూ ఎలా లావణ్యం ఉట్టిపడుతూ ఉన్నదో, ప్రతి వంపులోనూ ఎలా లాలిత్యం తొణికిసలాడుతూ ఉన్నదో, ఈనాడూ అలానే ఉన్నది. ఏనాడో మాధవీలత నా మనసుకు చెప్పిన మాట గుర్తుకు వచ్చింది. 'నాట్యకళను త్రికరణ శుద్ధిగా ప్రేమించిన వారిని వయసు అంటదు, వార్ధక్యం చూడదు' ఇందులో నిజానికి అంజలీదేవి సజీవ తార్కాణ. కేవలం నాట్యమే వచ్చిన నాట్యతారలు ఆమెకన్న పదలాఘవం రంగస్థలంపై చూపగలవేమో! కాని వెండితెరపై నాట్య భంగిమలకు, పదకరణాలకు ఆమె ప్రాణ ప్రతిష్ఠ చేసినట్లు చేయగలవారు చిత్రసీమ మొత్తంమీద మరొక్కరు ఉండవచ్చు. ఈ మాట నిజమని నిరూపించే నృత్యాలు 'రాజశేఖరా', 'తాగి తూగేనని' అనార్కలీ), 'ఘనన ఘనన', మధురమైన' (స్వర్ణమంజరి), శివపూజ, 'సిసిడతోనే నిలచేనురా(సువర్ణ సుందరి). ఈ చిత్రాలన్నిటిలో కూడ ఆమె శరీరం నాట్యకళా మోహితుడైన శిల్పి మలచిన యక్షిణిలా, మధురకవి వర్ణితమైన మాధవీలతలా, అందానికి, అవయవ సౌష్టవానికి మారుపేరులా ఉంటుంది.

అంజలీ సంస్థ నిర్మించిన హిందీ చిత్రం ఆర్థికంగా దెబ్బ తిన్నది. నిర్మాతలైన అంజలీదేవి, ఆది నారాయణరావులంటే మనస్ఫూర్తిగా సానుభూతి చూపనివారు మద్రాసు చిత్ర పరిశ్రమలో లేనేలేరేమో! దీనికి కారణం? కేవలం నృత్యాలుచేసే నాట్యకత్తె స్థితిలో, మూడు భాషలలో విజయవంతమైన చిత్రాన్ని సాధించిన నిర్మాత హోదాలో ఆంధ్ర చిత్ర చరిత్రలో అసమానమైన విజయాన్ని పొందిన 'లవ కుశ' నాయికగ వున్న పరిస్థితిలో అంజలీదేవి మాటలోనూ, మన్ననలోనూ, మర్యాదలోనూ, మంచితనంలోనూ కించిత్తైనా మార్పు లేకపోవటం. ఈ పాటకి ఆమె నటించిన 'నారసత్యం' ప్రేక్షకుల ముందున నిలచే ఉంటుంది. మరొక వేలలో అంజలి రుక్మిణిగా నటించబోతున్నది. 'శ్రీ కృష్ణ తులాభారం' సెట్స్‌మీదకు వెళ్ళబోతున్నది. పెద్ద సంస్థ నిర్మించబోవు మరొక భారీ చిత్రంలో అంజలీదేవికి ప్రముఖస్థానం ఉంటుందని విశ్వసనీయంగా తెలియవస్తున్నది. ఆమె నటించిన హిందీ 'సతీ సావిత్రి' త్వరలో విడుదల కానున్నది. ఇప్పుడు అంజలీదేవికి కావలసినది ఆర్థిక సంపదకన్నా అవసరమైనది ప్రజల మెప్పు, రసికుల జోహార్లు. ఆ తరువాత స్వంత



నటి విజయ ప్రత్యేకచిత్రం (ఫొటో: ప్రభాకర్)

రంగావలోకనం

[illegible] ద్వారా ఎం.కె. సంగీత నృత్య ప్రధాన చిత్రం ఆంధ్ర ప్రజానీకానికి అందించారంటే ఆ సంస్థకు కనకవర్షం, అభినేత్రికి జనహర్షం లభించక మానవు.

అంజలీదేవి అభిమానులకు మరొక శుభవార్త. నాటకంలో ఇంతకుముందు వచ్చిన రాజరాజేశ్వరీ వారి చిత్రంలోవలె రుక్మిణి వేషం ఆరావరక. వేషం లేకుండా సురేష్ ప్రొడక్షన్స్‌వారు తమ చిత్రంలో ఆ పాత్రను సమగ్రంగా చిత్రించారు. అవునుమరి. పిండికొద్దీ రొట్టె. ఇంద్రధనుస్సు చేతనుండగా రంగుల కేమి కొదువ?

స్టంటు చిత్రాలంటే ఏ దేశపు పరిశ్రమలో నైనా కొస్త చిన్న చూపే. అదే మాట తెలుగు సినిమాలకు కూడ వర్తిస్తుంది. వాటికి డబ్బు ఎంత వచ్చినాసరే ఎన్ని కేంద్రాలలో శతదినోత్స వాలు జరుపుకున్నాసరే, ఆ చిత్రాల నిర్మాతలను, ఆ తారలను, సాంకేతిక బలగాన్ని, కొంత చిన్న చూపు చూడటం పరిపాటే. ఇది ఈనాటిది కాదు. 'లక్ష్మమ్మ'లో నాయికవేషం అంజలీ దేవికి ఇస్తే 'ఆ ఆటలాడేది నటన చూపగలదా, నాగేశ్వరరావు ప్రక్కన నాయికగా నిలువగలదా' అన్నారు. అంతకుముందు ఆమె నటించిన చిత్రాలు స్టంటుల క్రిందనే లెక్క. విఠలాచార్య చిత్రా లలో నటిస్తున్న కృష్ణకుమారి గురించి 'భార్యా భర్తల' సమయంలో ఇదే మాటన్నారు. ఇప్పుడు రాజశ్రీ పద్మశ్రీవారి 'ప్రేమించి చూడు'లో నాగే శ్వరరావుతో నటించటం గురించి అదేమాట అంటున్నారు.

నటించగలదా అంటే, గలదు, లేదు అని ఎవరు చెప్పగలరు? భవిష్యత్తే నిర్ణయించాలి ఆ విషయం. ఈ మాట అనుకుంటే కృష్ణకుమారి గుర్తుకు వచ్చింది. అవి జానకి 'షావుకారు'లో బ్రహ్మాండ మైన పేరు తెచ్చుకున్న రోజులు. ఏదో సినిమా పత్రికలో కృష్ణకుమారి చిత్రం చూశాను. జానకి చెల్లెలని, నాట్యం చేస్తుందని వ్రాసి ఉంది. ఏనాటి కైనా ఆ అందంతో ముందుకు రాగలదని అను కున్నాను. తరువాత కృష్ణకుమారి నటించిన ప్రతి చిత్రం చూశాను. ఆ ముఖంలో కేవలం అందం తప్ప నటనకు సంబంధించిన ఎటువంటి వెలుగూ కనపడలేదు. ఏమో యింకా కొత్త గదా, మంచి దర్శకుడు తటస్థపడలేదుగదా, అనువైన తరుణం రావాలిగదా, చక్కని పాత్ర లభించాలి గదా అని నాకు నేనే సమర్థించుకొంటూ వచ్చాను. ఎంతవరకు? బి. ఎన్. రెడ్డి 'బంగారు పాప' వరకు. అందులోనూ అవకాశం ఉండీ, నటించ గల పాత్ర దొరికీ, అనుభవజ్ఞుడైన దర్శకుని సహాయంతో కూడా కృష్ణకుమారి ఏమాత్రం నటించక పోవడమే కాకుండా ఆమె ముఖానికీ, నటనకు కనీసం మాటలు కూడా లేవన్న సంగతి నిరూపించుకున్నదని నిస్పృహ చెందాను. అంతకు ముందు చైనా ముఖమని, కొండపల్లి బొమ్మని ఎవరైనా ఆమెను విమర్శిస్తే వెంటనే పోట్లా టకు వెళ్ళేవాడిని. వాళ్ళ అభిమానతారల మొదటి చిత్రాలు గుర్తుకుతెచ్చి వెక్కిరించేవాడిని. కృష్ణ కుమారిని అన్నివిధాలా వెనకేసుకొచ్చేవాడిని. ఇవన్నీ నే ననటం మొదలుపెట్టకపోయినా 'బంగారుపాప' నుంచి ఆమెను సమర్థించటం మానివేశాను.

ఆ తరువాత ఎన్నో సంవత్సరాలకు 'ఇలవేలుపు' చూశాను. చక్కని హాస్యం సున్నితంగా పోషిం చిన కృష్ణను చూసి పాత ఆశలు చిగిర్చాయి. చెట్టుకు చేవ వస్తే గాని పండుకు రుచి రాదన్న మాట నిజమేనేమో అనిపించింది. ఆ తరువాత మరొక హాస్య పాత్రను 'దేవాంతకుడు'లో అద్వి తీయంగా పోషించింది. వెకిలిచేష్టల హాస్యాన్ని మాత్రమే కాదు విషాదరాగాన్ని కూడ ఈ చిత్ర వీణపై పలికించగలను అని "భార్యాభర్తల"లో బుజువు చేసింది. ఈ చిత్రం చూసిన తరువాత



"ప్రేమించి పెళ్ళి చేసుకో"లో హేమలత

నేను మరి దృష్టాంతాల కోసం వెదక నవసరం లేకుండా పోయింది. విస్తృత పరిధులున్న పాత్రలో, నిష్ణాతులైన నటీనటుల ముందు, కళాత్మకులైన దర్శకుల ప్రతిభా విశేషంతో కృష్ణకుమారి నట నలో తనకు తనే సాటి అనిపించుకున్నది.

అయితే ఒక విశేషం. ఆమె మొదటి యిరవై చిత్రాలూ అంతంతమాత్రమే అయినా ఆమెను నిర్మాతలు యెందుకు మరల మరల నియోగించారు? ఆమె మంచితనం వలన. ఆమెతో కలసి ఒక చిత్రంలో పనిచేసిన తరువాత నటుడుకాని, నటి గాని, దర్శకుడుగాని మళ్ళీ ఆమే ఉండాలనుకొనని వాళ్ళు అరుదు. సెట్ మీదకు వేళకు వస్తుంది. చిరునవ్వుతో పలకరిస్తుంది. అందరినీ సక్రమంగా గౌరవిస్తుంది. షాట్ సరిగా రాలేదని కాని, టిఫిన్ అందలేదని కాని, దుస్తులు సరిగా లేవని కాని చిరాకు చూపించదు. పెత్తనం చలాయించదు. మనిషిలాగ ప్రవర్తిస్తుంది. నాలుగైదుమార్లు ఆమెతో మాట్లాడిన తరువాత ఆమెను ప్రేమిం చనివాళ్ళు, నిజంగా కథల్లో చెప్పుకునేటట్లు, నవలలో చదువుకున్నట్లు పోటీలాగా, స్నేహితు రాలిగా, ప్రేమించనివాళ్ళు నూటికొక్కరో, కోటి కొక్కరో!

ఇటువంటి మంచితనం, పైన పూసుకున్న రంగులా కాక, అంతరంగంలో ఉంటే, అటువంటి వాళ్ళు ఏ రంగంలోనైనా పైకి రాకమానరు. కాని, ఈ మంచితనం ఈనాడు పైకివస్తున్న ఎంతమందిలో ఉంది! రెండు చిత్రాలలో జంగ్లీ డాన్సులు చేయగానే కళ్ళు నెత్తికెక్కుతాయి ఒక అమ్మాయికి. ఖర్మంచాలక ఒక సినిమాలో హీరో వేషం వేయగానే తరతమభేదాలు మరచి పోతాడు ఒక యువక మేధావి. కృష్ణకుమారి కళా జీవితాన్ని, ఆమెకు గల పలుకుబడిని, మంచి పేరును గుర్తుకు తెచ్చుకుంటే పైకి రానున్నవారి భవిష్యత్తు అనుమాత్రం సుకరం కాగలదు. రాజశ్రీ 'తిమ్మరుసు'లో నటిగ కనబడింది నిలదొక్కుకొన టానికి వలసిన తక్కిన మంచి గుణాలూ అల వరచుకొని 'ప్రేమించి చూడు' అవకాశాన్ని సద్విని యోగపరుస్తుందని ఆమె హితుల ఆశయం. ★



'సుమంగళి' చిత్రంలో సావిత్రి, నాగేశ్వరరావు

వి. ఏ. కె. ★

సినిమా వార్తలు

''నేను నాటకముప్పై చిత్రాల్లో వివిధ భూమికలు ధరించగలిగానంటే అది నా గొప్పదనం కాదు. అంతా భగవంతుని కృప'' అన్నారు ప్రముఖ నటులు శ్రీ ఎన్. టి. రామారావు—ఇటీవల వారిని కలుసుకున్నప్పుడు. ఆయన ఎంత నిగర్వి, నిరాడంబరులో ఈ మాటలు తెలియజేస్తవి. అన్నిటికన్న రామారావుగారిలో గమనించదగ్గ అంశం ఏమిటంటే—ఏ విషయాన్నయినా పరిశీలనాత్మక దృష్టితో చూడడం. అందులో ముఖ్యంగా తను తీసుకున్న పాత్రలపైనా—వాటిని పోషించడంలోనూ మరీ నిశితంగా పరిశీలించుతారు.

అలాంటి ప్రత్యేక దృష్టి లేకపోతే 'శ్రీకృష్ణ పాండవీయం' స్క్రిప్ట్‌మీద నాలుగేళ్ళు తర్జన భర్జన చెయ్యరు ఆయన. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిశీలనాత్మక దృష్టి నిగిడ్చి ఆ చిత్రానికి ఓ రూపం తీసుకువచ్చారు ఇవాళ. లాక్షాగృహ దహనం నుండి రాజసూయం వరకూ—అంటే శ్రీకృష్ణుడు పాండవులకు ఏవిధంగా రక్షకుడైనదీ, పాండవ విజయంలో శ్రీకృష్ణునికిగల ప్రాముఖ్యమూ, రుక్మిణీ జరాసంధులకుగల సంబంధమేమిటో—మొదలైన అంశాలు జొప్పించి ''శ్రీకృష్ణ పాండవీయం'' కథను రూపొందించారు. రామారావుగారు ఈ చిత్రం గురించి చెబుతూ ''నాలుగేళ్ల బాలిక మొదలు తొంభై ఏళ్ల వృద్ధురాలివరకూ — ప్రతి స్త్రీ చూసి మెచ్చుకొనే విధంగా తయారు చేయాలనే కాంక్షతో ఉన్నాము. వారి హృదయాలకు హత్తుకుపోయేవిధంగా చిత్రీకరణ జరపాలని యత్నిస్తున్నాము. ఇది డబ్బు కోసమే—డబ్బు రావాలనే తీయటంలేదు. 'ఒక మహోన్నత చిత్రం చూశాం' అనిపించేలా అందర్నీ సంతృప్తిపరచేవిధంగా నిర్మించుతున్నాము'' అన్నారు. అదే తమ లక్ష్యమని కూడా వివరించారు ఎన్. టి. ఆర్. ''కొత్తవాళ్ళకు అవకాశం కల్పించాలని ఎంతగానో కృషి చేశాను—నాలుగేళ్ళు. ఎక్కడా నచ్చిన యువకుడు లభించలేదు. అందుకే భీముని పాత్రను ఉదయకుమార్‌కి ఇవ్వడం జరిగింది'' కొత్తవాళ్లను గురించి మాట్లాడుతూ అన్నారు.

ఈ చిత్రంలో ఎన్. టి. ఆర్. శ్రీకృష్ణునిగా నటిస్తున్నారు. నారదుడుగా కాంతారావు, జరాసంధుడుగా ముక్కామల, శిశుపాలుడుగా రాజనాల, రుక్మిగా సత్యన్నారాయణ, రుక్మిణిగా కె. ఆర్. విజయ, రుక్మిణి అంతరంగిక సఖిగా గీతాంజలి ఎన్నుకోబడినారు. కుంతీదేవి పాత్రకు కూడ ఇందులో ప్రాముఖ్యం ఉన్నది. ఇంకా ఎవర్నీ ఎన్నుకొనలేదు.

''దుర్యోధనునిపాత్ర మీరే వేస్తారా?'' అని అడిగితే నవ్వి వూరుకున్నారు ఎన్. టి. ఆర్. మరొక సంగతి చెప్పారు ఆయన : ''చిత్రంలో దైవభక్తిగలవారిచేతా, సంధ్యావందనం ఆచరించేవారిచేతా మాత్రమే ఈ చిత్రాన్ని వ్రాయించాలని సంకల్పించుకున్నాను. వారిచేతే వ్రాయించింది కూడా'' రుక్మిణి పాత్ర ధారిణి విజయను గురించి మాట్లాడుతూ ''ముగ్ధ, అమాయకత్వం, పవిత్రత ఆ అమ్మాయి మొహంలో కనిపిస్తాయి. అందుకే ఆమెను నియమించాము'' అన్నారు.



'పాండవవనవాసం'లో రాజసులోచన

''శ్రీకృష్ణ పాండవీయం'' తమిళంలో కూడ నిర్మించబడుతున్నది. తమిళంలో కూడా ఎన్. టి. ఆర్., కె. ఆర్. విజయ అవే భూమికలు పోషిస్తారు. తెలుగు చిత్రానికి సంభాషణలు సముద్రాల (సీనియర్) వ్రాశారు. హిడింబి పాట, మయసభలో దుర్యోధనుని రివెన్జ్ పాట—సి. నారాయణరెడ్డి వ్రాశారు. రెండు గీతాలు కొసరాజు, మిగిలిన పాటలు, పద్యాలు పృత్తాలు, సముద్రాల వ్రాశారు. సంగీతం : టి. వి. రాజు, నృత్యాలు: వెంపటి సత్యం, కళ: టి. వి. యస్. శర్మ, కెమెరా: రవికాంత్ నిర్వహిస్తున్నారు. ఈనెల 21 నుంచి సెట్స్ పైకి వెళ్లనున్నది. నిర్మాత : యన్. త్రివిక్రమరావు.

ప్రసాద్ ప్రొడక్షన్సు

ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం షూటింగ్ అవుట్‌డోర్‌తో ఆరంభించారు. రెండు పాటలు నైనిటాల్, అల్మోడాలలో నాయకీ నాయకులపై చిత్రీకరణ జరిపారు. ఇన్‌డోర్‌లో వరుస్గా డిశంబరు రెండవ వారంలో ప్రారంభిస్తారు. గీతాంజలి, వాసంతి, కె. నాగేశ్వరరావు (నూతన నటుడు) ముఖ్యపాత్రధారులు. సంభాషణలు : ముళ్లపూడి వెంకటరమణ, గీతాలు : ఆత్రేయ, సంగీతం : కె. వి. మహదేవన్, కెమెరా : కె. ఎస్. ప్రసాద్, దర్శకులు : శ్రీకాంత్, సంజీవి.

రామదాసు

వి. ఎస్. ఫిలిమ్స్‌వారి ''భక్తరామదాసు'' చిత్రం వైకుంఠ ఏకాదశికి విడుదల కాగలదని తెలుస్తున్నది. ఇటీవల భద్రాచలం ప్రాంతాలలో అవుట్‌డోర్ షూటింగ్ జరిపి వచ్చారు.

* * *

''స్నేహితుల మాటలువింటే ఒక్కోసారి బోల్తా పడతానుండోయ్!'' అన్నది నవ్వుతూ నటి శారద— మాటలమధ్య స్నేహితుల ప్రసంగం వచ్చినపుడు.



'తేనెమనసులు'లో కొత్తనటులు రామ్మోహన్, కృష్ణ.

అదేమిటంటూ ఆశ్చర్యంగా చూడబోతే తన పుట్టినరోజు పండగనాటి అనుభవ మొకటి వివరించింది.

బర్త్‌డే పార్టీకి వచ్చిన ఫ్రెండ్స్ అంతా ఎర్రరంగు చీర కట్టుకోమని తనను బలవంతం చేశారుట! వారి మాట తీసెయ్యలేక 'సరే' నంటూ కట్టుకుంది. ఎంతో బావుందంటూ మెచ్చుకున్నారు అందరూ. ఆ ఉషారులో గుమ్మందాటి మెట్లు దిగబోతున్నది. చీర పొడుగ్గా, కుచ్చెళ్లు అడ్డంపడి జారి పడ్డది. చాలా బలమైన దెబ్బ తగిలింది. సరాగంలో విరాగం—ప్రోత్సహించినా ఇంకెప్పుడూ స్నేహితుల మాట వినకూడదనుకున్నది. అన్ని సమయాల్లోనూ కాదు. ఇలాంటి ఇబ్బందులేవీ తటస్థ పడ్డప్పుడు మాత్రమే...... ఎప్పుడైనా ఆ సంఘటన జ్ఞాపకంవస్తే నవ్వుకుంటుంది శారద.

సినిమా వార్తలు

జయభేరి పిక్చర్స్

కాళికాలయ ప్రాంగణం. లోపల దేవి దివ్య కాంతులతో వెలిగిపోతున్నది. కోయరాజు వినమ్రుడై కులదేవతకు వందన మాచరించి స్తుతించాడు. వెలుపల ప్రజల కోలాహలం వినిపిస్తున్నది. కుతూహలం నిండిన మనసుతో వచ్చాడు. అది పండగ దినం. వారి కట్టుబాటు ప్రకారం—ఆ రోజు మొదటి వేట ఎవరు తెస్తే వారికి ఏడాది పాటు పట్టం కట్టవలసి ఉన్నది. ఆ ఏలిక కోసమే ప్రజ గుమిగూడారు.

"ఈరోజు తొలివేట తెచ్చిన జోదును అమ్మవారిముందు అడుగుపెట్టమంటున్నాను. రా!...... ఏడాది ఏలికా, రా!" ఆహ్వానించాడు రాజు.

"మజ్జారె సింగన్నా!" అన్నారంతా ఉత్సాహంగా.

"ఆగండి! వేట తెచ్చింది నేనేకాని, కొట్టింది వేరొకరు" అన్నాడు సింగన్న—పక్క చూపులు చూస్తూ.



నటి మాలతి

"ఆఁ మోసుకొచ్చిన మొనగాడివా, కొట్టిన దిట్ట ననుకున్నాను" ఎగతాళి పట్టించింది కన్నె—కిన్నెర, సన్నగా నవ్వుతూ.

రాజు తెల్లబోయాడు; చిన్నబోయాడు. "అదేమిరా సింగ! నీవు కొట్టిన దిట్టవుకావా? అయితే ఇది ఎవరు పట్టిన మెకము? ఎవరికి కట్టాలి పట్టము?" అన్నాడు మీసల్లోకి చూస్తూ.

సింగన్నలో ఉత్సాహం ఉరక లేస్తున్నది. ఎవరు కొట్టినదీ చెబితే మామ మురిసిపోతాడు, పొంగిపోతాడు. "ఇంకెవరికి? మెరుపుకన్న చురుకు, పువ్వుకన్న మెత్తదనం, అంచకన్న అందం, మన అమ్మవారంత తెలివున్న చిన్నది—నీ కూతురు కిన్నెరేనయ్యా!" అన్నాడు ఉషారుగా.

"ఆఁ! ఇది కిన్నెర కొట్టిన మెకమా?" ఆశ్చర్యం ప్రకటించి "భళా, దొర కూతురనిపించావు" అంటూ నిండుగా నవ్వాడు రాజు.

ఈ సన్నివేశం జయభేరి పిక్చర్స్‌వారి తొలి చిత్రంలోనిది. ఇందులో రాజసులోచన, కాంతారావు, బాలయ్య, సత్యనారాయణ మొదలైనవారు నటిస్తున్నారు. ఈ దృశ్యం సత్యా స్టూడియోలో చిత్రీకరించారు. మొదటి సెట్‌మీద పని ముగిసింది. మాటలు, పాటలు ఆరుద్ర వ్రాశారు. సంగీతం: పెండ్యాల, కెమెరా: డి. సి. ...త్, దర్శకత్వం: పి. యస్. రావు, నిర్మాతలు: టి. రంగారావు, టి. త్రివిక్రమరావు.



హాలీవుడ్‌లోకూడా మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించిన పశ్చిమ జర్మనీ తార ఎల్కీ సోమర్, ప్రస్తుతం ప్రఖ్యాత రచయిత కారల్ మే కథలో కథానాయిక 'రౌడీ పిల్ల'గా నటిస్తోంది.

మారని మనసులు

విశ్వశాంతివారి "మారని మనసులు" చిత్రం పూర్తి అయింది. ఇందులో దేవిక, కళ్యాణకుమార్, పద్మనీప్రియదర్శిని మొదలైనవారు నటించారు. మాటలు: మద్దిపట్ల సూరి, పాటలు: శ్రీశ్రీ, సంగీతం: హేమంత్, ఎడిటర్: ఆర్. హనుమంతరావు, కెమెరా: పి. విశ్వనాథ్, ట్రిక్స్: ... దర్శకత్వం: శ్రీధర్, నిర్మాత: యు. విశ్వేశ్వరరావు.



'వివాహబంధం'లో భానుమతి

'మధు పిక్చర్సు'

మధు పిక్చర్స్‌వారి రెండవచిత్రం తయారవుతూఉంది. ఇది జానపదం. కృష్ణకుమారి, రాజశ్రీ, సూర్యకళ, కాంతారావు, రాజనాల, బాలకృష్ణ మొదలైనవారు నటించే ఈ చిత్రానికి బి. కె. మూర్తి సంభాషణలు రూపొందించారు. సి. నారాయణరెడ్డి, బి. కె. మూర్తి గీతాలు వ్రాశారు. సంగీతం : కోదండపాణి. రికార్డు చేసిన పాటలుగింటిలోను, మూడు పాటలు చిత్రీకరణ జరిపారు. దర్శకత్వం : సితరాచార్య, నిర్మాత : కె. మల్లికార్జునరావు.

శ్రీనివాస్ సరదా

నేపధ్య గాయకుడు పి. బి. శ్రీనివాస్ పత్రికలు, పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటారు. తెలుగులో వెలువడుతున్న ప్రతి పత్రిక దాదాపు ఆయన కొంటూవుంటారు. కారులో ఎక్కడికైనా బయలుదేరేప్పుడు ఎందరిని ఎక్కించుకున్నా—తన ప్రక్కన ఫ్రంట్‌సీటును మటుకు ఖాళీగానే ఉంచుతారు.—పత్రికల కోసం. తీరికలేని ఓ నేపధ్య గాయకుడు పత్రికల పట్ల ఇలాంటి ఉత్సుకత కనపర్చడం అభినందించదగ్గ విషయం.

'అంతస్థులు'

జగపతివారి ''అంతస్థులు'' చిత్రం హైదరాబాద్ శ్రీ సారధీ స్టూడియోస్‌లో నిర్మించబడుతున్నది. బావర్ సీతారామన్ వ్రాసిన కథ ఆధారంగా నిర్మాణమవుతున్న ఈ చిత్రంలో నాగేశ్వరరావు, జగ్గయ్య, భానుమతి, కృష్ణకుమారి మొదలైనవారు నటిస్తున్నారు. సంభాషణలు : ఆత్రేయ, సంగీతం : కె. వి. మహదేవన్, కెమెరా: పి. నాగేశ్వరరావు, దర్శకత్వం : వి. మధుసూదనరావు, నిర్మాత : రాజేంద్రప్రసాద్.

'తోడూ నీడా'

''జాబిలి చిన్నది [illegible]

నీ చెలిమిలోని గట్టి చిక్కు అదేలే!'' ఆత్రేయ వ్రాసిన ఈ గీతం కె. వి. మహదేవన్ సంగీత దర్శకత్వంలో నవంబరు ఇరవైయ్యవ తేదీన ఏ. వి. యం. స్టూడియోలో రికార్డు చేయబడింది. విజయభట్ మూవీస్‌వారి ''తోడూ నీడా'' చిత్రంలోనిదీ పాట. పి. బి. శ్రీనివాస్, యస్. జానకి పాడారు. గీతాంజలి, రామకృష్ణలపై చిత్రీకరించుతారు.

—మోహన్‌కుమార్ ★

అవీ - ఇవీ - అన్నీ

కొత్త పుస్తకం

శ్రీ కలువకొలను సదానంద పిల్లలకని రాసిన ఇదివరకు పత్రికల్లోపడ్డ ఆరు కథలను విశ్వప్రభ ప్రచురణలు, వెంద్రగుంట, చిత్తూరు జిల్లావారు ఒక సంపుటంగా వేశారు. 'బాపూ' వేసిన చక్కని ముఖ చిత్రంతోవున్న ఇందులోపల సదానంద వేసిన రంగుబొమ్మలు, పెద్ద అచ్చు పిల్లల నాకర్షిస్తాయి. వెల 125 పైసలు.

వి. ఎ. కె. రంగారావు


తిరుపతి, డిసెంబరు 8 వ తేదీ రేణిగుంట, కోడూరు, రాజంపేట, కడప 9, 10 వ తేదీలు. అనంతపురం 11, 12 తేదీలు. కర్నూలు 13, 14 తేదీలు. ప్రొద్దుటూరు, బద్వేలు, నెల్లూరు 16 వ తేదీ. గూడూరు 17 వ తేదీ.

తపాలా బిళ్లలు పంపినందరికీ ఈ విశేషాలు పంపించాను. ఏ యే ఊళ్లలో ఎక్కడెక్కడ ఉంటున్నది ఇంకా నిర్ణయం కాలేదు. రికార్డు డీలర్లున్న ఊళ్లలో వారి నడిగి వివరాలు తెలుసుకోవచ్చు. లేనిచోట్లలో ఆంధ్రపత్రిక వారపత్రిక ఏజెంట్ల నడిగి తెలుసుకొనవచ్చును. ★



రాష్ట్రప్రభుత్వ ఆస్థాన సంగీత విద్వాంసులు, ప్రఖ్యాత వాయులీన విద్వాంసులు పద్మశ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు ఇటీవలనే హైదరాబాదులో పరమపదించారు.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchetty Street Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



నవీన శిల్పుల పనితనంతో విరాజిల్లుతున్న భ్రమరాంబ ఆలయం శ్రీశైలం. [ఫొటో: జి. [illegible]]

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



పద్మిని

అందమైన ముఖ వర్చస్సునకు

ఎక్కువ కాలం నిలిచే పరిమళమునకు

రెమి

టాల్కమ్ పౌడరు

CRITERION RP. 468